నిర్గుణానంద శ్రీ తంగళ్ళపల్లి రాజేంద్రార్య రాజయోగి

స్మరణిక



సహాయ కార్యదర్శి

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య


ఇంటి నెం. 7-1-369, పద్మాక్షి కాలనీ, హన్మకొండ - 2.

నిర్మలానంద ఆశ్రమము - అనుబంధ పీఠము

పెద్దాపురం, మం॥ ఆత్మకూర్, జి॥ వరంగల్.







శ్రీ వనపర్తి బిక్షపతి గారు







సమరసానంద
శ్రీ పోరెడ్డి రమణారెడ్డి గారు

ఓం


శ్రీగురుభ్యోనమః

నిర్గుణానంద శ్రీ తంగళ్ళపల్లి రాజేంద్రార్య రాజయోగి

స్మరణిక

తేది 22-10-2003 బుధవారం రోజున

మండలారాధన సంధర్భముగా



సంకలణము :

యదార్థబోదోపదేశిక డా॥ కూన దయానందస్వామి

M.B.B.S. (M.D.)

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య

నిర్మలానంద ఆశ్రమము - అనుబంధపీఠము

(రి.నెం. A-40309)

పెద్దాపురం, మం॥ ఆత్మకూర్, జి॥ వరంగల్.

ఫోన్ : 0870-2521496

ఓం
శ్రీగురుభ్యోనమః

స్మరణిక గురించి....

శ్లో॥ జన్మాభావే కర్మం నాస్తి । కర్మాభావే ఫలం నహి ।
ఫలాభావే భయం కుత్ర । భయాభావే నసంశయ ॥

మహాత్ములు అన్నిదేశాల్లో, అన్నికాలాల్లో పుడుతూనే ఉంటారు. మన దేశంలో మహాత్ములకు కొదువలేదు. పరమ దయాంతఃకరణులు, పావనజీవులు, నిస్వార్థులు, మానవాళి ఐహికాముష్మిక సుఖశాంతుల కోసం కర్పూరంవలె కరిగిపోయిన పుణ్యపురుషుల జీవితాలు అవశ్యం పఠించవలెను. వారి భావనలు, నడకలే భావితరాలకు మార్గదర్శకము.

'నా జీవితమే నా సందేశమ'ని మహాత్ముడు చెప్పినట్లు వారి జీవితమే వారి సందేశం. వారి జీవితం వేరు, భావన వేరుకాదు. ఆలోచన వేరు, ఆచరణ వేరు కాదు. రెండు ఒకటే వారు నమ్మినదే లోకానికి చాటిచెప్తారు. లోకానికి చెప్పిన దాన్నే వారు జీవితంలో ఆచరిస్తారు. ఆచరించలేక పోయినదాన్ని ఇతరులకు బోధించరు.

అలాంటి మహాత్ముల కోవకు చెందినవారే శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేందర్‌గారు. కన్నుల్లో కారుణ్యం, ముఖంలో ప్రసన్నత, నడకలో నమ్రత, మాటల్లో మర్యాద, గురువుయందు గురువాక్యమునందు అంచంచల విశ్వాసంతో మూర్తీ భవించిన ప్రేమమూర్తి.

తనువు, ధనము, మనస్సు గురునకు అర్పణజేసి గురుకరుణపొంది, గురువాక్యాన్ని ఆరూఢపరుచుకొని, గురుసేవజేస్తూ, గురుధర్మంలో మెలగుతు, గురుసేవలో జీవితాన్ని గడిపిన శ్రీ రాజేందర్ గారు సాంప్రదాయులందరికి ఆదర్శం. మహాత్ములు తమ తోటివారికి మార్గదర్శకులయ్యి, వారికి గురువుగా, నాయకులుగా ఎదుగుతారు. వారు గురువులుగా, నాయకులుగా ఎదిగిన తరువాత వారు ఇతరులను నడిపిస్తూ సమాజములో ఇంకా ఎక్కువ గౌరవాన్ని పొందుతారు.

రాజేంద్రులు తన సేవలతో గురువు కరుణపొంది, గురువుకు అత్యంత ప్రీతిపాత్రుడైన శిష్యులైనారు. సోదరులకు తలమానికమైనారు. అచలబోధ సామ్రాజ్యంలో తన గురువును చక్రవర్తిని చేశాడు. తన సోదరులను రాజులుగా మలిచాడు. వాళ్ళందరిని పల్లకీలో ఊరేగిస్తూ తను మోశాడు. ఎందరో భక్తుల హృదయాలలో మహారాజుగా వెలసినా, తను మాత్రం గురుసేవకే అంకితమయినాడు. బాధ్యత పెరుగతున్నకొలది తను చేయవలసినది పెరిగిందని గుర్తించాడు. సోదర గురువులకు స్ఫూర్తినిచ్చారు.రాజేందర్‌గారిచే ప్రేరేపింపబడి, ప్రోత్సహింపబడి, గురుదర్శనం చేసుకొని, ఉపదేశం పొంది వారి అభిమతంతో గురువులైనారు. సోదరులందరిని గురుపీఠాలపై అలంకరిపంజేసి వారు మాత్రం శిష్య స్థానంలో కూర్చున్నాడు. చేసిన పనులను ఏనాడు మననం చేసుకోలేదు. భక్తులకు బోధనలు చేసి, సంశయాలు తీర్చి, వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు దొరికేవాడు కాదు.

ద్వైతాద్వైత మతముల వారికి మరియు పరిపూర్ణబోధ స్థితిపురుషుల ఆచరణ విభిన్నమైనది. పరిపూర్ణ బోధ సంసార జీవితంలో ఉంటూ, గురువాక్యమున దృఢముచేసుకొని కర్తృత్వరహితకర్మాచరణ విధానంతో చరించే సహజమనస్క రాజయోగము. ఇతర మతముల వారు సన్యాసాశ్రమధరులు. వారి బ్రహ్మచర్య విధానము, వేశమును చూచి సామాన్య జనులు వారిని సులభంగా గుర్తించగలరు. పరిపూర్ణ బోధపరులను అంత సులభంగా గుర్తించలేము. "రాజయోగులజాడ రాజయోగికెరుక" అన్నట్లు ఈ సాంప్రదాయమును చక్కగా అర్థము చేసుకున్నవారు మాత్రమే వీరిని గుర్తించగలరు. అందుకే శివరామదీక్షితులు గురువును అన్నం తింటున్నప్పుడు, నీళ్లు త్రాగుతున్నప్పుడు, పడుకునేటప్పుడు, మాట్లాడేటప్పుడు వెంటఉండి వారి ఉనికి ఎలా ఉన్నది గుర్తించాలి కాని, స్థూల శరీరము కాదని అన్నారు. కృష్ణప్రభు ఎరుకను విడనాడిన పురుషునిస్థితి కార్యములందు వైరాగ్యము మమకారము లేక సహజప్రవృత్తి కలిగి ఇది నాకు సరిపడును, సరిపడదు అనకుండా మెలగుతారన్నారు.

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్యకు సహాయ కార్యదర్శిగా పనిచేసి, ప్రచారమునకు విశేషకృషి చేసిన శ్రీ రాజేందర్ గారిని స్మరిస్తూ 'మండలారాధన సంస్మరణసభ' సందర్భముగా లౌకిక మరియు పారమార్థిక జీవితాన్ని 'స్మరణిక'గా విడుదల చేస్తున్నాము.

అట్టి స్థితి పురుషులైన రాజేందర్ గారి గురించి పెద్దల అభిప్రాయములకు, పిన్నల అనుభవాలను తీసుకున్నాము. శ్రీ రాజేంద్రగారికి సన్నిహితంగా ఉన్నవారు అనేకులున్నారు. సమయాభావము వలన అందరి అభిప్రాయాలను సేకరించలేక పోయాము. వారు పనిచేసిన సెరికల్చర్ డిపార్టుమెంట్‌వారు మరియు పత్తిపాక గ్రామపంచాయితి మండలపరిషత్ శాయంపేట నుండి సమాచారము సేకరించలేకపోయినాము.

వ్యాసాలు పంపమనికోరగానే స్పందించిన నిత్యానంద ఆనందంస్వాములు, సమాఖ్యఅధ్యక్షులు సుబ్బారాయులు, భూమానంద దామోదర్‌రెడ్డి గారు, ఉప్పులంచి కృష్ణమూర్తిగారు మా వెన్నంటి నడిపించిన నాగుల వెంకటేశం గారికి, భీమయార్యులవారికి, నాతో పాటు పనిచేసిన కార్యాచరణ బృందమునకు హార్దికంగా, ఆర్థికంగా సహకరించినవారందరికి ధన్యవాదములు తెలుపుచున్నాము.

తక్కువ సమయములో అందముగా ముద్రించి ఇచ్చిన శ్రీ రాఘవేంద్ర ప్రింటర్స్ వారికి వీడియోద్వారా గ్రామగ్రామాన అభిప్రాయాలు సేకరించిన పిల్లలమర్రి రాము, శివ గారలకు మీనాక్షి సూపర్‌మార్కెట్ నక్కలగుట్ట హన్మకొండ వారకి ధన్యవాదములు.

పాటలలో భావాలు, పద్యాలలో చంధస్సును పరిశీలించలేదు. తొలి ప్రయత్న బాలారిష్టాలను సహృదయులైన పాఠకులు గమనించవలసినదిగా కోరుచున్నాము.

గురుసేవలో

డా॥ కూన దయానందస్వామి

అల్‌ఇండియా ప్రధాన కార్యదర్శి

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య



గురువాశీస్సులు

నీ వంటి గట్టివాడిక
భూవలయమునందు ముందుబుట్టడు వెనకన్
నే వినలేదున్నాడం
చీవేళ్ళకు నిన్నే చూస్తి నిట భళి శిష్యా
- శ్రీ భాగవత కృష్ణ ప్రభు

రాజు నా జ్ఞాన పుత్రులలో ఉత్తమోత్తముడు. ఉత్తమ శిష్యునికి నిర్వచనం. నేను ఏ కార్యక్రమానికి వెళ్ళినా వెంటనే ఉండేవాడు. నేను చెప్పకుండానే అన్ని సేవలు చేసేవాడు. కనుసంజ్ఞలతో మెలిగేవాడు. సేవంటే అది మాటల్లో చెప్పలేను. 12 ఏండ్ల వయస్సు నాడే నా దగ్గరికి వచ్చినాడు. 20 సంవత్సరాల వయస్సు వరకు శిష్యునిలాగే మెలగినాడు. 1973లో ఉపదేశం ఇచ్చినాను. అప్పటికి బుచ్చివీరయ్య, పోషాలు, మునికుమారు, ఫతేమహ్మద్, వెంకట్రాజం మొదలగు శిష్యులు ఉండేవారు. వారి తరువాత ఉపదేశం పొందినా, చిన్నపిల్లవాని నుంచి నా వద్దనే ఉన్నాడు. వారికన్నా ముందుగానే బోధను గ్రహించినాడు. ఏ మాత్రం దేహభ్రాంతి లేనివాడు.

ఎవరు ఉపదేశం కావాలన్నా రాజేందర్ చెప్పేవాడు. కార్యక్రమాలన్ని పత్రికలు వేయించుటము, పంపించుటము, పెద్దల పిలువట, టెంట్లు వేయుట, ఊద్వటం చల్లటం, ముగ్గులు పెట్టడం, దండలు కట్టటం అన్ని పనులు చేసేవాడు. రాజు ఉన్నాడంటే నేను ప్రశాంతంగా ఉండేవాన్ని. శిష్యుల ప్రోత్సహించటం, క్లాసులు పెట్టటం చేసేవాడు.

బోధ విషయమే కాకుండా మేము ఇల్లు కట్టేటప్పుడు, పిల్లల పెండ్లిలలో కూడా ఎంతో శ్రమించినాడు. పెద్దాపురంలో ఆశ్రమ నిర్మాణం చేయించింది కూడా రాజేందరే.

ఎప్పుడైనా నేను కోప్పడ్డా పల్లెత్తి మాట అనలేదు. ఎవరితోటి చెప్పుకోలేదు. శిష్యుల కొరకు గురువు పుడుతాడంటారు. నా కొరకు వాడు పుట్టాడో, వానికొరకు నేను పుట్టానో అర్థం కావటం లేదు. అంటూనా బిడ్డడు నా నుండి భౌతికంగా దూరమైనందుకు విచారిస్తున్నాను.

'జాతస్య ధృవో మృత్యుః' అది సహజమే అది సహజమె. 'చచ్చుట పుట్టుట, మేలుకవచ్చుట గాఢా సుషుప్తి వచ్చుట ఈ నాల్గచ్చము సహజమెరుకకు' కనుక పరిపూర్ణ భావాన్ని గుర్తెరిగి లేనెరుకను లేదని ముమ్మాటికి నమ్మ నడిచి చూపిన ఘనుడు రాజేందరు

మా రాజులేని లోటు మా శిష్యులుకు, తన శిష్యులకు, నాకు తీరనాటు వంటింది. వారి కుటుంబ సభ్యులకు ఆ లోటు భర్తి చేయలేనిది. రాజేందర్ భార్యా పిల్లలకు గురుపరమాత్మ మానోధైర్యాన్ని ప్రసాదించవలెనని ఆశీర్వదిస్తున్నాను.

నిర్మలానంద పిల్లలమఱ్ఱి భీమయార్యులు

నిర్మలానంద ఆశ్రమము, పెద్దాపురం.

ఓం

శ్రీ మదచల గురుపీఠాధిపతులు

శ్రీ నిర్మలానంద పిల్లలమర్రి భీమయార్యుల వారి ప్రియశిష్యులైన

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా । తస్మై శ్రీ గురవేనమః ॥



శ్లో॥ నిర్మలానంద భీమయార్య ప్రభుపాదాబ్జ సేవితం ।
నిర్గుణానంద దీక్షితం । రాజేంద్రార్య సద్గురుం భజే ॥

శ్రీ నిర్గుణానంద తంగళ్ళపెల్లి రాజేంద్రార్యులవారు



రాజేందర్ గారి ఆశయం కొనసాగిద్దాం

-వివేకానంద బి. సుబ్బారాయలు

అధ్యక్షులు శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య యందు ఎంతోకాలంగా తనసేవలు అందించిన శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేంద్రగారు నాకు 12 సం.ల నుండి పరిచయము మొదట కొంచము కొంచముగా పరిచయమై తరువాత ఉత్తరములు వ్రాసేవారు. ఉత్తరం వ్రాయడ మనగా ఎంతో భక్తిగా వినయ విధేయతలతో వ్రాసేవారు. ఆ ఉత్తరం చదవగానే పూజకు తప్పకరావలనే కోరిక పుట్టేది. అంత విశ్వాస పాత్రంగా వ్రాసేవారు. బోధవినేటప్పుడు ఏకాగ్ర చిత్తముతో పెద్దలవైపే చూసి విని విషయమును చక్కగా అర్థము చేసుకొనేవారు. సాంప్రదాయమునకు వ్యతిరేకంగా మాట్లాడిన వారు ఎంత గొప్పవారైన నిర్మోహమాటంగా ఖండించేవారు. ఒకసారి తాడేపల్లి గూడెంలో మండపేట టేకు వెంకటార్యులు ఎరుకే పరిపూర్ణము నీవే పరిపూర్ణమని ఉపన్యసించగానే సభలోనే ఇది సాంప్రదాయమైన మాట కాదని ఖండించినారు. శ్రీ నేమానిరామంగారు అధ్యక్షస్థానములో వుండి రాజేంద్ర మాటకు బలము చేకూరుస్తూ మాట్లాడినారు. సభయందు ఎంతో మంది వుండగానే ధైర్యంగా అసంప్రదాయక మాటను ఖండించినారు. ఆరోజు నేను చాలా సంతోషపడినాను. తరువాత చీరాల నాగభూషణం గారు సాయిబాబ వుంగరము వేలికి ధరించినది చూచి మనము నిజగురు సాంప్రదాయకులం ఇటువంటి భ్రాంతిలో వున్నారని అనగానే ఆ ఉంగరం తీసి పారవేసినారు.

రాజేందర్‌గారు సంసారములో వుండి రాజయోగధర్మము నిర్వహిస్తూ గురుసేవకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ ప్రాంతంలో పూజలు నిర్వహిస్తూ పత్రికలు సాంప్రదాయ పెద్దలకు భక్తులకు వారానికి 3-4 పూజలు నిర్వహిస్తూ వచ్చేవారు. సంసారములో ఆర్థికంగా కష్టాలు వచ్చినా లెక్కచేయకుండా గురుసేవ చేసిన ధన్యుడు. మూఢనమ్మకాలతో, మూర్ఖసాధనలతో జీవితాలను వ్యర్థంగా గడిపేవారికి ఈ నిజమార్గాన్ని తెలిపి వారి కష్టాలు తీర్చాలనే తపన కలిగిన వారు మన రాజేంద్ర. నగర సంకీర్తన చేయు సమయములో లౌకిక ప్రజలకు వైరాగ్య సూక్తులు చెప్పుతూ తన్మయుడై మాట్లాడేవారు.

సాంప్రదాయము అందరికి సరిగా అవగాహన కావాలనేది ఆయన ఆశయము. ఈ ఆశయముతోనే 2002లో దయానంద నాగుల వెంకటేశం, బండి చక్రపాణి, డా॥ దయానంద్‌తో కలిసి వచ్చి తన ఆశయాన్ని తెలియజేసి ఈ సాంప్రదాయము క్రమశిక్షణతో దేశమంతా, విస్తరింపజేయాలని, పరమాత్మ మాయలో పడకుండా అజ్ఞానతంతో అశాంతితో అలమటించకుండా అందరు పరమాత్మాతీతంను ప్రసాదించే పరిపూర్ణ బోధను తెలుసుకొని కృతార్థులై సుఖశాంతులచే శేష జీవితాన్ని గడపాలనేది రాజేంద్రాగారి ఆశయము.

అంతటి ఉన్నతమైన వ్యక్తిని మనము మరువలేము. మనందరిలో రాజేంద్రగారి సేవాభావాలు హృదయఫలకముపై గోచరిస్తూనే ఉండును. పెద్దల ప్రవర్తన కొందరిని బాగుచేస్తుంది. ప్రబోధ కొందరిని బాగుచేస్తుంది. అలాగే రాజేంద్రనడవడి ఎంతోమంది ముముక్షువులను మార్గదర్శకంగా వున్నది. అయన ఆశయానికి తగినట్లు మన పీఠధర్మాలు నడుపుదాం. లోక కళ్యాణము కొరకు మనందరము సమైక్య భావముతో నడిచి రాజేంద్రగారి ఆశయమును కొనసాగిద్దాం. మన ఆరాధ్యదైవమగు గురుదేవులు ఆశయసిద్ధి కలుగులాగున మనందరిని అనుగ్రహించాలని కోరుచున్నాను.

అభిప్రాయము

-సమిష్టి బోధానంద ఉప్పలంచి కృష్ణమూర్తి

అధ్యక్షులు, శ్రీ పీల్ఖాన లక్షణప్రభు మందిరము, సికిద్రాబాద్

శ్రీ నిర్గుణానందాతీత తంగళ్ళపల్లి రాజేందర్‌గారు అచల పరిపూర్ణ సిద్ధాంత సాంప్రదాయ పారంపర్య శ్రీ నిర్మలానంద పిల్లలమఱ్ఱి భీమయార్యులవారి పాదసేవకులు. వీరు చిరుత ప్రాయముననే సుమారు 12 సం. ప్రాయమున గురూపదేశమును పొంది గురుభక్తి, గురునిష్ఠ, గురుమేలుక కలిగి నిరంతరము గురూ పదిష్ఠ మార్గవలంబకులై, గురుగీతలో చెప్పిన ప్రకారము ఆచరణశీలులై జీవితాంతము దానికై పరిశ్రమించిన ధన్యజీవి. భద్రాద్రిరామశతకములో చెప్పిన ప్రకారము తారక సంఖ్య అమనస్క మహా వాక్యనిర్ణయములు నెరిగి వాటి నిర్ణయవాక్యములు గురుముఖతా విచారించి నిరసించి పరమాత్మాతీత ఆచల పరిపూర్ణ బోధ ద్వాదశ, షోడశిమంత్రరీత్యా పంచదశీ దృష్ట ద్రాష్టాంతములచేత ధృఢపరచుకొన్న ధన్య చరితుడు. నిరాఢంబరుడు, నిష్కపటి పెద్దలయందు భక్తి ప్రపత్తులుకలిగిన మహామహులు.

ముఖ్యముగా శ్రీ మద్రాకుడు శివరామ దీక్షిత అచలసిద్ధాంత వాక్యములే తప్ప ఇతర వాక్యముల నొల్లని సద్భక్తుడు తన జీవితములో ఎక్కువ సమయము గురు సాంప్రదాయ పురోభివృద్ధికి శ్రమించిన శ్రామికుడు. వరంగల్ జిల్లాలోన శ్రీ పూర్ణానంద వాడపల్లి ఆగదాసు గారి కుమార రత్నము శిష్యులైన శ్రీ నిత్యానంద వాడపల్లి ఆనందార్యులుచే సంస్థాపన జరిగి శ్రీ మదచలగురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య పేరుతో అఖిలభారత స్థాయిలో రిజిష్టర్ చేయుట జరిగినది. ఆనాటి నుండి తన జీవితాంతము వరకు సంస్థ యొక్క పురోభివృద్ధికై అంకితమైన అచంచల భక్తిపరుడు. ప్రతి గురుపూజా కార్యక్రమములో పాల్గొంటూ తనవంతు సేవలో తక్కువ లేకుండా సమాఖ్య ప్రధాన కార్యదర్శిగారికి సహకారములందించి సమాఖ్య సహాయకార్యదర్శిగా ఎల్లప్పుడు చిరునగవులతో పెద్దలను, భక్తులను పరామర్శించే అటువంటి నిత్యసత్య సేవాధురంధరుల సమాఖ్య ది. 13-9-2003న కోల్పోయినందులకు భక్తులతో పాటు నేను నా ప్రగాఢ సానుభూతిని శ్రీ మదచలగురుపీఠ రాజయోగ సేవాసమాఖ్య సమాజమునకు మరియు వారి కుటుంబమునకు తెలియపరచుకొంటున్నాను.




సీ॥ శ్రీమించు శివరామ సిద్ధాంత బోధ । ప్రకట బరుచునట్టి ప్రభుడవీవే ॥
అవనిలో పరిపూర్ణ సేవా సమాఖ్యకు । సహకార్యదర్శి పదవితో యలరినావు ॥
ధర్మ మర్మంబులన్ తరిచి తరచియు జూచి । నిర్గుణానందుడై నిలిచినావు ॥
పెద్దలందర్ని ప్రేమతో రప్పించి । వారి భావంబు గనుగొని మెలగినావు ॥
తే॥గీ॥ హన్మకొండందు నిలుచున్న ఘనచరిత్ర – మినులసుమస భావనిన్ వినుతిజేయ
జాలరయ మమ్ముబ్రోవవే సచ్చరిత్ర – మమ్ము పాలించిబ్రోవును. మిన్నురహిత.

ఇది చాలా బాధతో ఏమి వ్రాయాలో తెలియక వ్రాసి పంపుతున్నాను. నిర్గణాతీత వారు చేసిన సర్వీసు ఏమని వర్ణించాలి. వర్ణణాతీతము సమాఖ్యకు "ఆణిముత్యం" రాలి పోయినందుకు చాలా బాధతో...

మీ

నిర్మలానంద నిల్లా కృష్ణమూర్తి

అచలగురుపీఠం ముత్తానగర్, కాకినాడ



నేనెరిగిన రాజేంద్రుడు

అచలప్రబోధరత్న
-నిత్యానంద వాడపల్లి ఆనందం గారు

వరంగల్ జిల్లా ములుగు తాలుకాలోని వెంకటాపురం అనే గ్రామములో జన్మించిన రాజేందర్ నాకు 1975 నుండి పరిచయము. అప్పటికే శ్రీ నిర్మలానంద పిల్లలమర్రి భీమయార్యుల వద్ద ఉపదేశము పొందియున్నాడు. చిన్నతము నుండే వేదాంత పరిచిత వ్యక్తులతో సత్సంబంధముతో నున్న వ్యక్తి పరిపూర్ణ బోధయందు కృషి చేయువారికి పరిపూర్ణ బోధ ఎట్టిదో ఎరిగేవారికి ఎంతయో సహాయకారిగా నన్ను వ్యక్తి శ్రీ శివరామదీక్షితాను గురుపీఠప్రయోజనములు అంతగా తెలియని కాలములో తన ప్రతిభా విశేషములచేత చక్కని పాటల ద్వారా అందరికి తనను తానుగా పరిచయమైన వ్యక్తి ఆకాలములోనే అనగా 1980 సం.లోనే శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య కార్యాన్ హైదరాబాద్‌లో స్థాపించబడినది. అప్పటినుండి ఆ సంస్థకు వెన్నెముకగ నిల్చిన వ్యక్తి అతడు నిజముగ సామాన్యవ్యక్తి, నిరాడంమరుడు, నిష్కల్మష హృదయము కులము, జాతి అనే భేదము లేని వాడు నిగర్వి చక్కని వేదాంతపాటలు పాడే సంగీతమయుడు.

ఎరుక, పరిపూర్ణము అను రెండు అంశములు అత్యంతభిన్న ప్రతిపాదనములు. ఈ ప్రతిపాదనకారణముల చేతనే దీనిని శివరామ దీక్షిత సాంప్రదాయమని ప్రచారణ పొందినవి. ఈ సాంప్రదాయము గురువు నుండి శిష్యులకు అచలభోదప్రచారము జర్గుచున్నది. 20 పూర్వకాలమందు అతిరహస్యముగా జర్గుచుండెను. కాలక్రమేణ అది శ్రీ మదచలగురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య భారతదేశదేశములో రిజిష్టరు చేయబడి అందరిముందు నిల్చినది. దీని ముఖ్య ఉద్దేశ్యము "పునరావృత్తి భ్రమ రహిత పరచదగిన అచల బోద వ్యాప్తి. ఇది వేదబాహ్యము కాదు. నాస్తికవాదము కాదు. జనన మరణ భ్రాంతి రహిత రాజమార్గము. అచలబోద సిద్ధాంతములను ప్రచారములోనికి తెచ్చునది.

ఇట్టి చక్కని సంస్థతో రాజేందర్ మంచి అవగాహన పెంచుకొని దాని అభివృద్ధి కృషిచేసిన వ్యక్తి అందరు ఊహించినట్టు పెద్ద ఉన్నతమైన వ్యక్తి కాకున్న నిజ జీవితములో ఉన్నతమైన ఆశయములు కల్గి తాను ఆచరించుటే కాకుండా ఇతరులకు నూరిపోసేవాడు. అచలబోధను బుఱ్ఱకథ రూపముగ ప్రచారము చేసి అందరిదృష్టిచే ఆకర్షింపబడినాడు. బుఱ్ఱకథలోని ముఖ్య సూత్రములన్ని అచలసిద్ధాంతములే. అయినప్పటికి వాటినే మాటలుగ సంభాషణగ, పద్యాలుగ, పాటలల్లి అందించి విశేషమైన ప్రేమను పొందినవాడు.

తన జీవితశైలిని అచలసిద్ధాంతముతో ముడిపెట్టి దానికి సంబంధించిన వ్యక్తులతో సేవాసమాఖ్య పరివాహిక ప్రాంతములోని అన్ని అనుబంధపీఠములతో తగు పరిచయ మొనర్చుకొని అచల సిద్ధాంతమును సామాన్య మానవునికి అందుబాటులో తేవటానికి చాలాశ్రద్ధపడిన వ్యక్తి. రాజేందర్ పూజా కార్యక్రమమునకురానిచో ఏదో లోటువ్నుట్టుగ కనబడేది. ఒక వేళ వస్తే కార్యక్రమమునకు నిండుతనము కనిపించేది. చిన్నపిల్లలతో చిన్న పిల్లవాడులాగ, పెద్దవాండ్లతో పెద్దవాడిలాగ అన్ని తరగతుల వాండ్లతో మిళితమై మెదిలే తత్వము కలవాడు. మృదుభాషిణి సంగీతములో అంతప్రావీణ్యత లేకున్న తనదైన శైలితో పాట పాడి అందరిని ఉవ్విళ్ళూరించి, ఉత్తేజ పరిచేవాడు.

శ్రీ రాజేందర్ పూర్వజన్మపుణ్య విశేషముచే చిన్న తనము నుండి ఆధ్యాత్మిక చింతన, జిజ్ఞాస కలిగి, సాంప్రదాయ పద్ధతి యందు నిర్దేశింపబడిన అనుష్టాన ఆచరణ పద్ధతులెరిగి ద్వాదశి శోడశిని గ్రహించి భుక్తిముక్తి క్రియలందు శాంతి, ఆనందములు పెంపొందించుకొని పరిపూర్ణ భావముతో జన్మ సాఫల్యము పొందినాడనని చెప్పవచ్చును.



నన్ను విడిచిన నా మిత్రుడు

-సమరస బోధానంద నేమాని వెంకట్రాం
శ్రీ వెంకటేశ్వర అవధూత స్వామి ఆశ్రమం, తాడేపల్లి గూడెం.

నా ఆత్మీయ ప్రియతమ సోదరుడు నిర్గుణానంద రాజేందర్ బ్రహ్మైంద్యైక్యము చెందినారన్న వార్త నాకు నమ్మలేని సత్యమై నాగుండెను కలచివైచినది. నాకన్న పిన్నవాడు, గురుసేవా పరాయణుడు సంస్కారము గల పుణ్య పురుషుడు నిత్యసంతోషి. ఇంత హఠాత్తుగా మా మధ్య మాయమై పోతాడని ఎన్నడూ ఊహించలేదు.

అది మాగురువుగారి ఆరాధన తొస్సిపూడి గ్రామంలలో జరుగుతున్న రోజు. శ్రీ రాజేందర్ వారి గురువుగారు శ్రీ నిర్మలానంద భీమయార్యులతో కలిసి నాకు పరిచయం అయిన రోజు, ఈనాడు నాకు జ్ఞాపకం వచ్చినది. ఉపన్యాసం విని నావద్ద బోధతెలుసుకుందామని వారి గురువుగారి అనుమతితో నన్ను కలిసి అడుగగా, నాయింటి వద్ద నాతో కొన్ని రోజులు ఉండి తెలుసుకోమని చెప్పినప్పుడు మిత్రుడు రాజేందర్ పొందిన ఆనందం ఈనాడు గుర్తుకొచ్చి చాలా బాధ కలుగుతుంది. అప్పటికి ఇంకా అతనికి ప్రభుత్వోద్యోగము రాలేదు. అంటే అంత చిన్నవయస్సునుండే బోధయందు మనస్సు పెట్టాడు. ఈ సంస్కారము గత జన్మదని చెప్పక తప్పదు.


గురువు గారి సాన్నిద్యములోనే ఉంటూ పరిపూర్ణ బోధ యొక్క మర్మధర్మములను చక్కగా గుర్తించి తరించిన భాగ్యశాలి. ఎక్కడ గురుపూజ జరిగినా వారి గురువుగారితో కూడవచ్చి నగర సంకీర్తన కార్యక్రమములో వారు నిర్వహించే పాత్ర మరువరానిది. ఎంతసేపు, ఎంత శృతిలో పాడినా జీరవోని చక్కని గాత్రము. అతని గాన మాధుర్యమే, నన్ను మా శ్రీమతిని ఆనందపరచి, అతన యొక్క సహచర్యము వదల లేకుండగ ముగ్ధులుగ జేసినది. తెలంగాణ ప్రాంతములో పలు ఆశ్రమములకు గురుపూజా కార్యక్రమములకు నన్ను ఆహ్వానించి, పరిచయం చేసి, నాఈ మిత్రుడు, నన్ను విడచి వెళ్లిపోయినందుకు నా దురదృష్టమని భావిస్తున్నాను.

సోదరుడు రాజేందర్‌ను నేను సోదరునిగా భావించినా, నన్ను గురుతుల్యునిగా భావించేవాడు అది పెద్దల మీద అతనికి ఉన్న గౌరవ భావము, అనహంకారమునకు ఉదాహరణ.

"నిర్గుణానంద" శ్రీ రాజేందర్‌కు వారి గురుదేవులు అనుగ్రహించిన దీక్షానామము, నూటికి నూరుపాళ్ళు సమర్థనీయము. తను ఈర్ష్య, అసూయ, ద్వేషము మొదలైన గుణ రహితుడు. అట్టి నిర్గుణ నిర్మలుడు గురుస్థానమును అలంకరించ తగిన అర్హత కలవాడు. అతనికి తగిన దీక్షానామమని సంతోషించిన వారిలో నేనొకడను.

ఇట్టి మిత్రుడు, నా ఆత్మీయ సోదరుడు తిరిగిరాని ప్రయాణము చేసినాడు. ఈ మండలారాధన సందర్భముగా నేను అశ్రుతర్పణ నివాళులు చేయుటకన్నా, నేను చేయగలిగినది ఏదీ లేదు.

వారి కుటుంబ సభ్యులను ధైర్యముగా ఉండగలందులకు వారి కుమార్లు తండ్రి అంతటి జ్ఞానులు కాగలందులకే ఆశీర్వదించుచు సద్గురుమూర్తిని ప్రార్థించుచున్నాను.



శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేంద్రుడు

లోకులకు లోకాతీతులకు మార్గదర్శకుడు

-దయానంద నాగుల వెంకటేశం,

సేవా సమాఖ్య ఉపాధ్యక్షులు, గొల్లగూడెం.

ఎన్నో జన్మల సుకృత ఫలవిశేషచేత అచలగురుడు భీమయార్యులజేరి కృతార్థుడై పరిపూర్ణబోధ ప్రచారకుడై శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్యలో సేవ చేస్తూ, అచల సిద్ధాంతమును దేశనలుమూలలా ప్రచారం చేసినారు. అచల సాంప్రదాయకులు ఎక్కడున్నా, ఏ ఊరిలో ఉన్నా, ఏ రాష్ట్రంలో ఉన్నా ఒక కుటుంబం వారేనని సాంప్రదాయ ధర్మమర్మములు ఒకేరీతిగా సమిష్టి భావంతో ఉండేటట్లు ప్రచారం చేయవలెనని అయన ఆశయం లక్ష్యం.

వీరు ఏ ఊరికైన, ఏ గురు పూజలకైన వెల్లితే ఆకార్యము నాదే, యిది నాయిల్లు, నా కూఠము, నా పీఠము, యిక్కడి వారందరు పరమ భక్తాగ్రేసరులు వీరికి అనువైన సేవలందించాలని యింకొకరికి సేవదొరకకుండ గురుపీఠ అలంకారణగాని, పూలమాలలు పఠములకు వేయడముగాని, గురుపూజ చదవడముగాని , గురునామస్మరణ సంకీర్తనగాని, పెద్దలకు నీళ్ళుకాని, పాలుగాని, టీ గాని భోజనపసతులుగాని, విశ్రాంతి ఏర్పాటుగాని, సభాసమయ సూచికగాని, సభ వేదిక తయారు చేయడముగాని, పెద్దల ఆహ్వానించే పద్ధతిగాని సన్మానములుగాని, కార్యముచేయుకార్యకర్తల కష్టసుఖములుగాని, వారికి యున్నటువంటి బాధలుగాని ఎన్ని అనిచెప్పగలము. తనకెట్టి సంకటములు కలిగిన యితరులకు పరొపకారియై ప్రభవించిన త్యాగమూర్తి.

గురు కార్యముదిగ్విజయమొనర్చడమే తన ధ్యేయము రాజేంద్రా నిన్ను మరచియుండలేమయ్య...
అందుకే నీకు *జోహారులు... జోహారులు.... జోహారులు....*

వియోగస్మృతి పద్యరత్నములు

సీ॥ శ్రీమద్బృహ ద్వాశిష్ఠ సిద్ధాంతములను - ఉద్ధరింపభూనిన ఉజ్వలుండ
శ్రీమదచల గురుపీఠరాజయోగాశ్రమ - సేవసమాఖ్యకు సిద్ధిపురుష
అనుబంధపీఠముల్ ఆంధ్రదేశములోన - విస్తరింప భూనిన విమలచరిత
అఖిలాంధ్రవనిలోన అచలభక్తులనెల్ల - ఒకచోటచేర్చిన ఓసుధీరా

గీ॥ యింతలో యిహమునురోసి భీమయార్యుల -పదము జేరితివేమయ్య ప్రాజ్ఞాదుర్య
పిలుచుచున్నారురావయ్య పెద్దాపురం -గురుని మందిరము భక్తవరులుమిమ్ము

సీ॥ పలికిన ప్రతిమాట పరిపూర్ణ బోధాయె - గాంచిన చూపెల్ల కరుణయుతమే
సల్పిన పనియెల్ల శాస్త్రానుగుణ్యమె - వేదాంత బాషంత విధికృతమె
పరమగుహ్యంబెల్ల పరిపాటి గ్రాహ్యమె - గురువులందరునిన్ను గూడువారే
సమయానుకూలమౌ సంభాషణంతయు -వేదాంతగ్రంథాల విషయచయమే

గీ॥ జ్ఞానసంయుక్త పరిభాష గర్భమంత - కరుణరసంపూర్ణ సదృష్టి కనులనిండ
అనజ తంగెళ్ళపల్లి వంశాబ్దిచంద్ర - ధీరసాంద్రా నిన్ను మరతుర భక్తులెన్నడైన

సీ|| దక్కన్ హైదరాబాద్ వనరువిశ్వేశ్వర - నగరమందున సమాఖ్య కేంద్రమందు
శ్రీ భాగవతకృష్ణ ప్రభుమందిరంబున - సేవలందించనుచెలువమీర
వరనిత్యానంద శ్రీ బింగిరాజయ్యార్యు - శ్రీఘ్రమెరమ్మని చెలిమితోడ
పూజారాధనలుజేయ పుణ్యమూర్తిలింగాంబ - రావయ్యారాజేంద్రా రా తనయయంచు

గీ|| ఆత్మసోదరులందరు అకటమిమ్ము - కోరివేడుచునున్నారు కొలువుతీరి
వచ్చికనుపించు కనువారి కాంక్షదీర - విదితాభావ విదూర శ్రీ రాజేంద్రాధీరా

సీ|| నిత్యసన్నిహితుడు నీదయానంద డాక్టర్ - నీకు సలహాలివ్వనిలచినాడు
నిశ్చలానంద బండి చక్రపాణియు - నిన్ను స్మృతులు జేయనిలిచినాడు
నందిగామ నుండి నరయభూమానంద - బాబన్న రామన్న భక్తులొచ్చినారు
పత్తిపాక నుండి ప్రేమనీ శిష్యులు - పాదపూజలు చేయనిలిచినారు

తే||గీ|| కడిపికొండ నర్మెటి బుచ్చిదాసు - కడుప్రేమకల్గిన కరుణాత్ములు
రేగొండ భక్తులు రేయిపగలు - వినుతిజేయగరావయ్య విమల చరితా

ఆ||వె|| యీ సద్గురు సేవసమాఖ్య సంస్థాపకుండు - యిలను నిత్యానంద వాడపల్లి ఆనందగురుడు
యిదొగో రాజేంద్ర గురుపూజ ఆహ్వానంబు - అనుచు పిలుపుజేసేను పితామహుడు

ఆ||వె|| అనువైన బ్రహ్మమందైక్యమగుటకు నేగి - కనులజూడగ నలుబది దినములాయే
మనసులో మరుపాయె మాటలు మరుగయ్యే - తనువు వీడిన తంగెళ్ళవంశధీరా

సందేశము

శ్రీ నిర్గుణానంద తంగెళ్ళపల్లి రాజేందర్ రాజయోగి గారు 1979 సంవత్సరములో శ్రావణ మాసము శ్రీ భక్తానంద తూడిదేవమాంబ గారి పూజ సందర్భములలో తొలిపరిచయము. అది మొదలుకొని మాకు ఉన్న సంబంధము నేటి వరకు సమాఖ్యకు ఏనలేని సేవచేసిన ఘనుడనిపించుకున్న మహాయోధుడు రాజేందర్. 1987 సంవత్సరము హైద్రాబబాద్‌లో వేదాంతమహాసభల సమాఖ్య జరిగినప్పుడు రాజేందర్ గారు మూడు రోజుల ముందువచ్చి నిద్రాహారాలు లేకుండ శ్రమించిన మహానుభావుడు కాకినాడలలో, శ్రీకాకుళం జిలల్లా వెంకటవరదరాజుపురంలో జరిగిన మహాసభలకు విచ్చేసి తన కార్యదీక్ష చూపించిన అతను స్వార్థములేనని స్వార్థపరుడు నిరాడంబరజీవి స్నేహశీలి దయార్థ హృదయము గలవాడు. పరోపకారి బుద్ధిబలశాలి దీక్ష పట్టుదల ఇన్ని లక్షణములు కల్గిన మహామయుడు మన రాజేందర్ శారీరకముగ మనతో లేకపోయిన మానసికముగా మనతో ఎప్పటికి నిలిచిన మహాత్ములు.

సంస్మరణ సభ సందర్భములో పాల్గొని రాజేందర్‌గారి కుటుంబమునకు సంతాపము తెలియజేస్తూ, గురుమూర్తి వారిని సదా రక్షించాలని మనసార కోరుచున్నాను.

నిత్యానంద బింగి రాజయ్య
శ్రీ భాగవత కృష్ణప్రభు మందిరము
కార్వాన్ హైద్రాబాద్ ఆం.ప్ర. - 500 261.



కార్యశీలి, కర్మయోగి మన రాజేంద్రుడు

-భూమానంద గుత్తికొండ దామోదర్‌రెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు
శ్రీమదచగల గురుపీఠరాజయోగాశ్రమ సేవా సమాఖ్య

ఆర్యులారా అ॥ప॥ శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేందర్‌గారు ది. 13-9-2003న బయలులో బయలైనారు. శ్రీ నిర్మలానంద పిల్లలమర్రి భీమయార్యులు వారి ప్రియశిష్యులై పరమార్ధము దెలుసుకొనుటలో మరియు స్వామివారి ప్రియభక్తులలో ప్రధానభక్తులై శ్రీ మదచగల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య నిర్మాణ మహాయోగములో అచల పరిపూర్ణులు అచల ప్రబోదరత్న శ్రీ నిత్యానంద వాడపల్లి ఆనందం గారు చేపట్టిన సేవాసమాఖ్యలో వారికి అనుంగు ప్రియభక్తులై సమాజ్య కార్యక్రమములో ప్రదాన భూమిక పోశించిన కర్మయోగి రాజేందర్.

అ॥ప॥ శ్రీ తంగళ్ళపల్లి రాజేందర్‌గారు గురుపూజ మరియు ఆరాధన కార్యక్రమములలో అన్నింటా తానేయై చక్కని సంగీత సాహిత్య రాగాలాపాలతో భక్తులందరిని తన్మయులజేసి దానిలలో చక్కని బావార్దాన్ని బోదించిన ఘనులు. నగర సంకీర్తలో వారికి వారేసాటి వేదికనలంకరించుటలో అభివన మయ శిల్పి బుర్రకథల ద్వారా సభావేదికల ద్వార బోదను అందించిన అనుభవశాలి రాజేందర్.

తాను బోదాధికారముపొందియు ఎన్నడూ గురుసేవ పెద్దలసేవ మరువని నిరహాంకారుడు. అన్నియు తెలిసి యింకా పెద్దలచే అచల పరిపూర్ణ బోదతెలుసుకొనవలెనని నిత్య బోధభ్యాసి. క॥ పెద్దలనే వరిని జూచిన ముద్దుగామాట్లాడి వారు ముదమున జెప్పే సుద్దుల కద్దముజెప్పక వొద్దికతో వినిపదుగురకు వినిపింపజేసిన సాధకుడు. స్వగురు మూర్తులు గాని పెద్దలు గాని రాజేందర్‌ని చాలా మంచివాడని పొగిడినా మెచ్చుకున్నా, క॥ గురుడు తననెంత మెచ్చిన వరశిష్యుడు లొంగి తిరుగవలయు మదిలోనన్నట్లు లేశ మాత్రము, పొంగిపోని వ్యక్తి శ్రీ రాజేందర్. యీ సాంప్రదాయ బోదకొరకు ఎంతో సమయాన్ని శక్తిని ధారబోసిన వాడు. తను మన ధనములు గురునకు విదయంబున దారబోసిన త్యాగమూర్తి. మనసున వాక్కున తనువున త్రికరణశుద్దిగా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించి పెద్దలచే శభాష్ అనిపించుకున్న కార్యశీలి రాజేందర్.

నీవంటి గట్టివాడిక భూవలయమునందు ముందు బుట్టడు అనునట్లు నీవునడిచి, నడిపించిన బాట భవిష్యత్ తరాలవారికి స్ఫూర్తి.

రాజేందర్ నిజంగా అచలుడు బోధను సదా ఒంట బట్టించుక్నున స్థితిపరుడు. యీ రీతిస్థితిగలిగిన నెరుపు శాలితరజనులనిందా స్తుతులకు మీరిన వ్యక్తి రాజేందర్‌గారు.

తెలంగాణలో ఉద్భవించి - ఆంధ్రదేశమంతటిని అనుసంధానించి
భారతదేశమంతటా పర్యటించి- భవరోగంబుల బాపెటి బోధను భావితరాల
వారికి అందించి బయలులో బయలైన - భవ్యజీవి భవరహితుడు యీరాజు



'వారు సముద్రమునకు సాటి'

-గుణరూపరహిత హనుమంతప్ప
అధ్యక్షులు
సేవాసమాఖ్య, కర్నాటక రాష్ట్రం

శ్రీ అ॥పు॥ తంగళ్ళపల్లి రాజేంద్రగారు సహృదయులు, మితిభాషి, గురుకార్యతత్పరుడు. ఇటువంటి గొప్ప వ్యక్తి బయలైనారని మాయింటి ఫోన్‌లో బండి చక్రపాణి ద్వార విన్న మేము చాల ఆశ్చర్యపోయినాము. అటువంటి కార్యసాధకుడు ఇక లేనందున మనకు మరియు "శ్రీ మదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవాసమాఖ్య"కు తీరని లోటు.

ఈ సృష్టిలో ఎందరో వస్తుంటారు, పోతూవుంటారు, కాని కొందరు మాత్రమే అందరి హృదయాలల్లో వుంటారు. అలాంటి మేటిఘనుడే ఈ రాజేంద్రగారు. వీరి సేవాభావనలో గురుసేవ ఒక్కటే కాదు. గురుకార్యక్రమములో ఎలాపని చేయాలి, అని చెప్పి చేయించేవారు కాదు, తానే చేసి అందరికి చూపించేవారు. కాబట్టి మనలో చాల మంది వారిని చూచి నేర్చుకోవాలి. అటువంటి గురుకార్యమార్గ దర్శకుడు ఈ తంగళ్ళపల్లి రాజేంద్రగారు.

వారు నగరసంకీర్తనలో తత్వాలు పాడే శైలి చాలా ఆనంద దాయకముగా వుండేది. ఎందుకంటే ఆయన సంపూర్ణముగా గొంతెత్తి పాడెవారు. వారు పాడె తత్వంమధ్యలో వారు చెప్పెమాటలు ఎంతో అర్థపూర్వకముగా సామాన్యులకు కూడా అర్థమయ్యే శైలిలో చెప్పేవారు. కాబట్టి గురుకార్యసేవా పద్దతిలో వారు సముద్రమునకు సాటి.

శ్రీ రాజేంద్రగారు నిరహంకారి, నిరాడంబరము గల వ్యక్తి, ఎందుకంటే వారిలో ఏమాత్రము దర్పముగా వుండాలనె భావము లేదు. అతిసామాన్యముగా వుంటు ఎప్పుడు నవ్వు ముఖముతో వుండేవారు. వారు ఎవ్వరితో మాట్లాడినా, వారు చిన్నవారె కావచ్చును లేక పెద్దలైన గురవులే కావచ్చును నవ్వుతూనే మాట్లాడేవారు. ఆవిధంగా మాట్లాడేవారు చాల అరుదు.

అసాంప్రదాయక విషయాలను ఎవరు చెప్పినా ఒప్పుకునేవారు కాదు. భ్రాంతి చేష్టలు ఎక్కడైన, ఎవరిలోనైన కనబడితె అక్కడే అప్పుడే ఖండించే స్వభావముగలవారు. వీరిగురించి ఎంతవ్రాసినా తక్కువ అవుతుంది. కాబట్టి వీరి కుటుంబ సభ్యులకు శాంతిని మనోస్థైర్యమును సద్గురు పరమాత్మప్రసాదించాలని కోరుతూవున్నారు.

నిర్యాణ సందేశము

శ్రీ తంగెళ్ళపల్లి రాజేందర్ గారి అకాల మరణ వార్తవిని ధిగ్భ్రాంతి చెందినాను. అతడు నాకు ఒక కుమారుడుగా, భక్తవత్సలుడుగా, వినయవిధేయతలు కలవాడుగా ఉండేవాడు. నిగర్వి, నిరాడంబరుడు, సాధు సత్పురుషుడు, సజ్జనుడు సంపత్తి కలవాడు, ఒకటేమిటి? అన్ని సుగుణములకు ఆలవాల మయినవాడు. అతడు నాకు కనిపించకుండ పోయినాడని చాల విచారపడుచున్నాను! వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని వ్యక్తపరచుచున్నాను. అతని లేమి మన సిద్దాంతమునకు చాల కొరతగా ఉంటుందని భావించుచున్నాను. !

ఇట్లు
శ్రీ దయానంద నారాయణ యశోదమ్మగారు
గ్రా॥ పొట్లపహాడ్, మం॥ పెనుపహాడ్, జి॥ నల్లగొండ.

'పంచరత్నములు'

-బోధానంద కంబాల గురుమూర్తి రాజయోగి
గరివిడి, విజయనగరం జిల్లా.

సీ॥ శ్రీరామదుగువంశ, సింధు శశాంకుడై - శివరామదీక్షిత శ్రేష్ఠుడిలలో
సత్యసనాతన, శాశ్వతయ చలంబు - సిద్ధాంతపరచిన దివ్యబోధ
అచలర్షివంశము యాచంద్రార్కముగను - వ్యాపింపజేసిన వాడపల్లి
వంశాబ్ధిచంద్రుడు వరగురుచారిత్ర - ఆగదాస్యను పేరు యలచఋషియు
తే॥ వారి శిష్యరత్నము వసుధలోన - నిర్మలానంద భీమయ్య నిర్గుణుండు
రమ్ముపరిపూర్ణబోదిది రాజేంద్రుని - పరము నెరిగించి భ్రాంతిని పారద్రోలి
సీ॥ నిర్మలానందుని నిజబోధ గ్రహించి - ప్రజ్ఞయనెడితెల్వి భారద్రోలి
నిర్గుణానందని దీక్షనామము తోడ - బోధాదికారిగ మేధినందు
సాంప్రదాయకముకు సత్యాచరణమును - ధర్మనీతియు తోడ దనరుచుండి
పరిపూర్ణ పరబాహ్య పరమసిద్ధాంతము - సేవా సమాఖ్యకు సేవ చేసి
తే॥ కార్యదర్శిగ ఎన్నెన్నో కార్యములను - నిర్వహించిన పెద్దలు నిన్ను జూచి
భళిర నీవంటి సత్‌శిష్య పలువురుండ - సాంప్రదాయ అభివృద్ధి శాశ్వతముగ
సీ॥ సాంప్రదాయక గురు సత్సభలయందును - పెద్దలనుచు మమ్ము ప్రియము తోడ
ఆచరణ ధర్మము లాచరించుచునుండ - నిర్గుణానందని నిజముగాను
రాజేంద్రయను పీఠ రాణించు భక్తుండ - ఆశీర్వాదములివ్వ యవనియందు
బోధ మర్మములను బోధింపమనియమ్ము - ప్రియముగ బల్కిన ప్రేమతోడ
తే॥ పూజ్య బాలాజి శింగుని పెద్దలందు - తత్వభౌతిక సారూప్య ధర్మములను
మర్మమాదిగ గ్రహించ నార్యులనుచు - రమ్ము! యే జేయు సభలకు కోరినావు
సీ॥ ఏవేళ జూచిన యింపుగ నీమోము - చిరు చిరునవ్వుల చిలకపలుకు
మరుపురాని విధము మధురముగమాట్లాడి - పిన్న పెద్దలయందు ప్రియము గాను
సంసారమును మహా సాగరంబున యుండి - బురద యాకుమ్మరి పురుగు విధము
పరిపూర్ణ బోధలో పరిపూర్ణతను జెంది - పూర్ణబోధ వ్యాప్తి పొందుటకును
తే॥ సేవా సమాఖ్య సేవలో సుస్థిరముగ - దీక్షితాచార్య శివరామ దివ్యమైన
పీఠములు యేకమైనట్లు దీక్షగలిగి - దేశనలుమూలలందున తిరిగినావు
సీ॥ పూర్వ జన్మలయందు పుణ్యవశంబున - పుట్టితిరి పరిపూర్ణ బోధకొరకు
పరమగోప్యమైన బట్టబయలు గాంచి - యెరుకలేనిదనుచు యెరుక విడచి
వచ్చిన పనిపూర్తి నయ్యెననుచు భువి - తనువును విడేనాడి ధర్మమైన
బట్టబయలుయందు శూన్యమై - స్వప్న విధముగ నాశ్చర్యమొంద
తే॥ పంచదశిగాను నిన్నును పెద్దలెల్ల - బల్కినారుయ నీజన్మ భళియనంగ
భువిని విడనాడ! దివియందు ధృవతారగ - తేజమైయుండ రవి చంద్రులుండువరకు

అభిప్రాయము

నిర్మలానంద కాడిగె నారాయణ


సమరసానంద కోట్ల నల్లయార్యులు కార్వాన్, హైద్రాబాద్.

శ్రీ నిర్గుణానంద తంగెళ్ళపల్లి రాజేందర్‌గారి అకాలమరణవార్త విని మేము దిగ్భ్రాంతి చెందినాము. చిన్నతనములో ఎంతో అభివృద్ధి చెందుచున్న సమయములో విధివిలాసము జరుగుట తీరనిలోటుగా భావించితిని.

గురుభక్తి, గురునిష్ఠ, అనన్యసేవాతత్పరత అకుంఠీత దీక్ష, అలుపెరుగని కార్యనిర్వాహణ, సమరసభావము, గురుకార్యము నిమగ్నత, పెద్దలయందు పూజ్య భావము, స్ఫురద్రూపి, కార్యక్రమములు భాధ్యతతో నిర్వర్తించుటకు కుశాగ్రబుద్ధి, చురుకైన మనస్తత్వము, నిరంతరము పారమార్థిక దృష్టి గలిగిన సుగుణ సాంపత్తి వారి స్వంతము జన్మతః లభించిన అపూర్వ పుణ్యఫలము.

సాంప్రదాయ పెద్దల మన్ననకు పాత్రుడై, సేవాసమాఖ్యకు కార్యదర్శియై, గురుభక్త బృందమునకు మార్గదర్శివై, సద్గురుమూర్తికి ప్రీతిపాత్రుడవై, అందరి హృదయాంతరాళములలో విలసిల్లి లేక యున్నావాడవై, ఉండిలేని వాడవై, శ్రీ గురుదేవుని పాదపద్మములందు తనజీవిత సుగంధ పరిమళ పుష్పమును సమర్పించి, అనుకూలమనే కులముగలవాడవై, ఉపదేశమనే దేశముగల వాడవై, నిదానమనె దానము గలవాడవై, సమ్మతమనె మతము గలవాడవై, మిత్రత్వమనే గోత్రము గలవాడవై, అంటి అంటకయుండే ఇంటిపేరుగల వాడవై, విదేహమనే దేహము గలవాడవై, శాంతమనే సడత గలవాడవై, అకర్తృత్వమనే క్రియగలవాడవై క్షరాక్షర రహితత్వమనే పేరుగలవాడవై, అచలుడనే గురుధీక్షను పొందినవాడవై, అచల అశరీర నిజగురు వాక్యపద్ధతిగా పూర్ణస్థితిని పొంది జీవితమును చరితార్థము గావించు కొనిన ధన్యమూర్తివి. నిరంతర గురుసేవా తత్పరులైన శ్రీ నిర్గుణానంద తంగళ్లపల్లి రాజేందర్ గార్కి మాచిరస్మరణీయ హృదయాభివందనములు.

ఇట్టి పరిస్థితిలో కుటుంబ పరివారమునకు సేవా సమాఖ్యాకు తీరని లోటు తిరిగి పూర్తి చేయలేము. వీరిలోటు వలనకలిగిన హృదయవేదన మనస్తాపమును. శ్రీ సద్గురు పరమాత్మ వారికి మనోధైర్యము గుండె నిబ్బరము మానసిక శాంతి గురుకృపా కటాక్షములు ప్రసాదించి రక్షించుగాకయని ప్రార్థిస్తూన్నాము



సంతాప సందేశము

శ్రీ తంగెళ్ళపల్లి రాజేందర్ గారు మారుమూల పల్లెలో పుట్టిపెరిగి గురు బోధనలు విని వారి మార్గములో పయనించి వారుకూడ రచించిన భక్తిగీతములు పాడుతు మన అందరి హృదయములలో స్థానం సంపాదించుకొన్న గొప్పవ్యక్తి శాంతి స్వరూపము భక్తిమార్గంలో వారికివారే సాటి అని నిరూపించుకొన్నవారు. మన జిల్లాలో గల వివిధ భజనమండలులు వారకి తలలో నాలుకగమెలగుచు అందరి ఆధరాభిమానము చూరగొన్న వ్యక్తి వారియొక్క భోదనలు పాటలు విన్నవారు మళ్ళీ మళ్ళీ వినాలని కోరుతుండేవారు వారు భగవత్ కృపకటాక్షములతో నిర్గుణానందాతీత రాజేంద్రార్యులవారు వారు ఈరోజు మన మధ్యలేకున్నా వారి భక్తిమార్గంలో వారి జ్ఞాపకములతో వారు రచించిపాడిన పాటలు పాడుకొంటూ వారి మార్గంలో అనందముగా ముందుకు నడవాలని కోరుకుంటున్నాము. వారికి ఆత్మకు శాంతి చేకూర్చగలరని కోరుతు ఈ యొక్క పుస్తకము ముద్రనకు సహకరించిన భక్తులకు భజనమండలులు సభ్యులకు నాయొక్క ధన్యవాదములు.

ఇట్లు

గండె కృష్ణ, అధ్యక్షులు

శ్రీ హనుమాన్ భజనమండలి కొత్తబస్టాండ్ రోడ్, హనుమకొండ.

అచలబోధ విశిష్టత

అచలబోధవాచస్పతి, సభాసామ్రాట్
బి. వివేకానంద సుబ్బారాయులు
ఆలిండియా సమాఖ్య అధ్యక్షులు, ధర్మవరం.

శ్రీమద్రామదుగు శ్రీ శివరామ దీక్షితుల వారు ప్రబోధించిన అచల పరిపూర్ణ ప్రబోధకు ప్రపంచములో అనేక మత కర్తలు ప్రభోదించిన ప్రబోదలకు వ్యత్యాసము విచారించిన అచలబోధ విశిష్టత తెలియబడును. భారతీయ సిద్ధాంతములలో అనేక మతాలువున్నవి. మత సిద్ధాంతాలన్ని ఆత్మను గమ్యస్థానంగా చేసుకొని ప్రయానించినవి. అందులో చిన్న చిన్న మతాలు అవతార పురుషులను దైవములుగా నిర్ణయించుకొని, ఆ అవతారమూర్తులను విగ్రహాలుగా ప్రతిష్టించుకొని, ప్రపంచములో కలుగు కష్టాలు తీర్చుతారని ఆరాధించు వారు సామాన్య భక్తులు. ఈ కోవకు చెందినవారే ద్వైతులు, ఆత్మానాత్మ వివేకము లేనివారు.

ఆత్మకు ఇహపరలోకాలను కల్పించి, ఇహలోకము మాయయని, పరలోకము శాశ్విత మనే భ్రాంతిలో వున్నవారు కొన్ని మతాలవారు. వీరందరు ఏక వస్తువులో ద్వంద్వాలు కల్పించుకున్నవారు. వీరుగాక ఆత్మకు పూర్ణత్వాన్ని బ్రహ్మత్వాన్ని కల్పించుకొని ఏలోక భ్రాంతి లేకుండా ఏమోక్షభ్రాంతి లేకుండా ఉన్నచోటనే ఆవరణ విక్షేపశక్తులను మాయగా వదలి చైతన్య వస్తువునే సర్వవ్యాపక బ్రహ్మగా నిర్ణయించుకొని సృష్టికంతా సాక్షిమాత్రులుగా వున్నవారు అద్వైత సిద్ధాంతులు. ఆత్మతత్వానికి ఏకత్వాన్నిచ్చి, ఆబ్రహ్మ తత్వాన్ని నేనేనని నిర్ణయించుకున్నవారు, ద్వైత భ్రాంతి ఏమాత్రము లేనివారు అద్వైత సిద్ధాంతులు. వీరి అందరికి జన్మ రహితము మోక్షం అనుభవించాలనే సుఖాలపైనే ఇష్టముంటుంది. ఈ మోక్ష సుఖాలనే జన్మరహితమైన మోక్షమని వారి నమ్మకము.

అచలబోధ సిద్ధాంతము ఇటువంటి భ్రాంతులు అన్ని అధిగమించి అద్వైత సిద్ధాంత ఆత్మ నిర్ణయమందు జన్మరహితములేదని ఎరుకయందు అనేక భ్రాంతులు జనించి అనేక సిద్ధాంతాలు చేసి అందులోననే భ్రాంతిచేకట్టబడి, అంత మాత్రాన జన్మరహితము కాదని ఆ భ్రాంతులన్నివదిలి అన్నిటికి అధిష్టాన చేతన బ్రహ్మను నేనే నని అద్వైత సిద్ధికలిగినా ఇవి అన్ని అధిష్టానచే తన బ్రహ్మమనే ఆవరణలో వున్నవేకాని వేరుకావని ఈ అధిష్టాన చేతన బ్రహ్మమున్నంత వరకు ఈ జననమరణ తిప్పలు తప్పవని ఈ అధిష్టాన చేతన బ్రహ్మరహితమందే జన్మరహితమైవుండిగాని పై చెప్పిన ఏ పద్ధతులచే జన్మ రహితము కాదని అచల సాంప్రదాయసిద్ధాంతము సృష్టికారణ వస్తువును నిలుపుకొని సృష్టిరహితము కావాలంటే అదిసాధ్యపడదు. క్షరపురుషస్థానము నుండి అక్షర పురుషస్థితి పొందాలనే వారు, అక్షర పురుషస్థానము నుండి పురుషోత్తమ స్థానము పొంది, అదేస్థిరమని నమ్మేవారు కొందరు. వీరందరు పురుషోత్తమప్రాప్తి వుత్తమ పురుష స్థానమనే వున్నవారు. అధిష్టాన చేతన బ్రహ్మయనే ఆవరణ యందే వున్న వారుగనుక వీరికి జనన మరణములు తొలగవని నిర్ణయించి, మన పెద్దలు ఈ ఆవరణ రహిత మందే జన్మరహితము కాని ఇక ఏ మార్గములోను జన్మరహితము కాదని కచ్చితంగా చెప్పినారు.

అచల సాంప్రదాయకులు అధిష్టాన చేతన బ్రహ్మ నిర్ణయము పొంది అది నేనేనని సంపూర్ణ నిర్ణయము పొంది నేను రహిత మందే జన్మరహితము కాని నేను వుండగా జన్మరహితము కాదని నిజనిర్ధారణ చేసినారు. సృష్టి కంతా అధిష్టాన చేతన బ్రహ్మను నేనని నాకంటే భిన్నమైన వస్తువు సృష్టిలో లేదని అంతా నేననే ఏకస్థితిని పొంది నాకంటే అన్యమైనది నేను కానిది నేను అననిది పరిపూర్ణ బ్రహ్మయని అట్టి పరిపూర్ణ పరబయలు నావలే
వికారాలు చెందదని ఆ పరిపూర్ణ పరబ్రహ్మమును గురుకరుణచే ఎరిగి నిశ్చయము చేసుకొని ఎరిగిన ఎరుకనగు నేను అట్టి పరిపూర్ణ పరబయలందు పుట్టనేలేదని పూర్ణ నిర్ణయము పొందుటే అచలబోధ విశిష్టత.

ఇట్లు ఈ నిజబోధ తెలియకుండా అధిష్టాన చేతన బ్రహ్మ అనే ఆవరణయందు ఏపద్ధతులు ఆచరించిన మూలబీజము నిలచియుండును. కనుక బీజమును నిలిపే ఏ సిద్ధాంతము పరిపూర్ణబోధకు సాటిరాదు. అందుకే మన పెద్దలు ఈ ప్రపంచములో ఏ సిద్ధాంతములోను జన్మరహితము కాదని అవియన్ని ఆవరణను నిలుపుకొనే సామాన్య బోధలేకాని, పరిపూర్ణ పరబ్రహ్మమును దర్శింపచేసి అఖండ ఎరుకనే ఆవరణను రహిత పరిచే అచలపరిపూర్ణబోధకు ఏ బోధలు సాటిరావని పెద్దల నిర్ణయము. ఈ కారణము చేతనే అచల ప్రబోధశ్రేష్టమని విశిష్టమైనదని చెప్పినారే కాని నిజనిర్ధారణ చేయకుండా అచలబోధ గొప్పదని పరబోధలు తక్కువని ఆత్మస్తుతి పరనింద చేయలేదు. అందువలన మిగతా బోధల అల్పత్వ మేమిటో అచలబోద విశిష్టత ఏమిటో గ్రహించి నిజబోధను పొంది అహంపదార్థరహితులై తరించగలరని పాటక లోకాన్ని కోరుచున్నాను సెలవు.

ఇట్లు
అచలబోధ విశిష్టతను సేవించు మీ
బి. వివేకానంద సుబ్బరాయులు
ధర్మవరం

దేహకారము కారంనిది, అహంభావం లేనిది....అచలం

"కవిరాజు" **కడెము వెంకటసుబ్బారావు**

పందిళ్ళపల్లి-పోస్టు, వేటపాలెం-మండలం, ప్రకాశం జిల్లా.

శ్రీ నిర్గుణానంద శ్రీ రాజేందర్ గారు అచల రాజయోగీంద్రులు సద్గురువులు, సరస సంభాషణ చతురులు, సహృదయులు, హన్మకొండ పెద్దాపురం నిర్మలానందాశ్రమానికి చెందిన వారైనా తమ ప్రాంతానికే పరిమితం కాక వరంగల్ జిల్లా అంతట అచల బోధ ప్రచారంలలో దిట్టలయ్యారు. సేవా సమాఖ్య సహాయకార్యదర్శిగా దీక్షితీయ సాంప్రదయానికి పట్టుగొమ్మలయ్యారు. వారు బోధలో హిమగిరి శిఖరంవంటి వారు వారి హక్కులు గంగాఝురులు రాష్ట్రంలో అనేక చోట్ల ప్రజాహృదయ క్షేత్రాలలలో అచల సాంప్రదాయ బీజాలు వెదజల్లారు. స్వతః గురువులైనా గురువులతోను, గురుశిష్యులతోను, సామన్య ప్రజలతోను అచల సిద్ధాంతాన్నిస్తుంటారు. వారికి దగ్గరైన వారు తమ భావాలను రాజేందర్‌గారి "ఓరుగుల్లు" చేసుకొంటారు. ఒక నాడు రాజేందర్‌గారు దేహాకారము కానిది....అనేకందార్థాన్ని గూరించి అడుగగా నేను ఇలా ప్రసంగించాను.

అద్వైవతుల దృష్టిలో ప్రపంచం, ఈశ్వరుడు, మాయ, బ్రహ్మం ఒకధార. దేహం, జీవుడు, అవిద్య, బ్రహ్మం ఒకధార. ఈ రెండు ధారలు సంగమించి ఒకే అఖండ బ్రహ్మానంద సాగరం అవుతుందనని సంతృప్తిపడతారు. అంతటితో ఆగిపోతారు. "ఓం పూర్ణమః పూర్ణమిదం-పూర్ణాత్ పూర్ణముదచ్యతే-పూర్ణస్యపూర్ణ మదాయ - పూర్ణమే వావశిష్యతే" అని ముగింపు పలుకుతారు. ఇది సరికాదు. ఇన్ని పూర్ణాలున్నాయా? మూడుచోట్ల ఉంటే పూర్ణత్వానికి అర్థమేమిటి? ఉంటే విభేదాలను కల్గిఉంటాయి. ఒకటి ఇంకొకటి కావటం చలనాన్ని ఋజువు పరుస్తాయి. గంగాళం జలంలో చెంబు పడిందంటే అది తీయటానికి వస్తుంది. ఒకటి ఇంకొక దానితో ఏకమయింది. మరల లేచి అనేకమవుతుంది. బంగారం ఉంటే ఆభరణమౌతుంది. ఆభరణం రూపనామాలు కల్గినది కావచ్చు. దానికి మూలమైన బంగారం ఒక వస్తువుగా ఉన్నదే కదా? బీజం వృక్షంకదా? వృక్షం తన రూపాన్ని సూక్ష్మబీజంగా నిలుపుకోదా? ఈ కార్యకారణ కలాపమంతా ఒకే వస్తువు విశ్వముగా కనపడుతోంది. దీన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే ప్రపంచం కార్యం, బ్రహ్మంకారణమనిపిస్తున్నది. అలాగే దేహం కార్యం, అహం రూప జీవాత్మ కారణమౌతుంది. వెరసినాలుగు ఒకే ఎరుక అని అచల ఋషుల తీర్మానం"పిండ బ్రహ్మాండంబులు రెండును, ఈ రెంటిలోను రెండహములు ఈ ఖండములు నాల్గు గూడి అఖండంబగు ఎరుక రూపుగనరా నాతండ్రి ఇది తెలిసిన ఘనుడే తల్లిదండ్రి" అని కృష్ణదేశికులు ఉవాచ.

దీన్ని బట్టి అద్వైతుల బ్రహ్మం అచలుల ఎరుక ఒక్కటే అని తేలింది. అద్వైతుల బ్రహ్మాన్ని లక్ష్యం చేసుకొని అక్కడే నిలబడి పోయారు. ఆబ్రహ్మమే విశ్వసృష్టిగా పరిణమిస్తుండటంచేత వారి ఏక బ్రహ్మత్వ భావన తాత్కాలికమేకాని శాశ్వతంకానేరదు. అందుకనే లోప నివారణ కోసం అచలులు ఆబ్రహ్మమనే ఎరుకతోనే తత్త్వవిచారణ చేసి శాశ్వత వస్తువుకోసం అన్వేషించి అచల పరిపూర్ణ పరబ్రహ్మాన్ని కనుగొన్నారు.

బయలే దేహాకారము కానిది, బ్రహ్మమైన ఎరుకదే కృతి, అహంభావన జీవాకృతి పొందుతుంది. బయలు పొందదు. బ్రహ్మమైన ఎరుక సోహంభావంతో మోహం చెందుతుంది. బయలు చెందదు. అందువలన బ్రహ్మజిజ్ఞాస చేసినవాడు గురుముఖంగా మొదట బయలును ఎరుగవలెను. ఎరిగిన ఎరుకను తుదకు లేనిదిగా గుర్తించి విడువాలి. ఉన్నదాన్ని ఉన్నట్లు గుర్తించి లేనిదాన్ని లేకుండా చేసుకోవటమే అచలబోధ.

ఈ మాటలు నేను చెప్పగానే శ్రీ రాజేందర్‌గారు సంతోషంతో నన్ను తన వానిగా కౌగిలించుకొన్నారు. వారి గురుపీఠానికి నానమోవాకములు.



పుణ్యపురుషుడు

సేకరణ :
బండ్యాల బసవయ్య మరియు సత్సంగబృందం
నిత్యానంద ఆశ్రమము- జూలై వాడ, హన్మకొండ.

శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేందర్‌గారు జూలైవాడ, హన్మకొండలోని గురువు గారైన శ్రీ నిత్యానంద బండ్యాల రాంరెడ్డి గారి గృహమునకు విచ్చేసి, సత్సంగము ఏర్పాటు చేసుకొనవలెనని చెప్పి తానే స్వయముగా పూలదండలు, కొబ్బరికాయ తీసుకొనివచ్చి పూజజరిపించి తేది. 4-7-2002 గురువారం రోజున సత్సంగమును ప్రారంభించినారు. ప్రతివారము బోధక్రమముగా చెప్పుటకు యదార్థబోధోపదేశిక డా॥ కూన దయానందస్వామి గారిని నియమించి, మా సత్సంగమునకు మూలకారణం అయినాడు. ప్రతివారం ఒక శ్లోకము, ఒక పద్యము నేర్చుకోవాలని చెప్పినారు. చాలా వారాలు సత్సంగమునకు హాజరైనారు. సమాఖ్య అధ్యక్షులు శ్రీ నిర్మలానంద నిల్లా కృష్ణమూర్తి గారిని, సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ దయానంద నాగుల వెంకటేశం స్వామిని, శ్రీ నిర్మలానంద పిల్లల మఱ్ఱి భీమయార్యుల వారిని, శ్రీ నిజానంద కొండ సోమయార్యుల వారిని, అనేక మంది పెద్దలను మా సత్సంగమునకు తీసుకొని వచ్చి వారి దర్శన భాగ్యాన్ని మాకు కలిగించిన మహాత్ముడు. ది. 7-3-2003న సత్సంగం ప్రారంభించి సంవత్సరం పూర్తి కావటం చేత సంవత్సరోత్సము, పూజలు జరిపించి ఉత్సహాన్ని నింపినారు.

ది. 11-7-2003న అనారోగ్యంతో బాధపడుతు డా॥ దయానందస్వామి వారి దవాఖాన గ్లూకోజు ఎక్కించుకుంటూ కూడా రాత్రి 8 గంటల సమయం కాగానే డా॥ దయానందస్వామి గారితో సత్సంగమునకు టైం అగుచున్నదని చెప్పి పంపించినారు. ఆస్థితిలో కూడా మా సత్సంగ అభ్యవిద్ధినే కోరుకున్న మహానుభావులు, ఆ తర్వాత మేము ఆ రాత్రి క్లినిక్ వెళ్ళి వారిని దర్శించుకొని, రాత్రి 12 గంటల ప్రాంతంలో ఇంటికి పంపించి వచ్చినాము. ఆ రోజు తెల్లవారే వారు బ్రహ్మండైక్యమైనారు. వారు చివరిసారిగా మా సత్సంగమునకు వినాయక చవితి నవరాత్రుల సందర్భముగా డాక్టర్ గారితో వచ్చి గణపతి ఉత్సవాలు జరుపుకోవటం కాదు గణపతి తత్వంతెలిసినవాడే నిజమైన ఉత్సవమని చెప్పి " ఆదారచక్రము గణపతి తత్వమును" తెలిపినారు. దానిని మా సత్సంగములో రికార్డు చేసినాము. మా సత్సంగాన్ని ఏర్పాటుచేసి పుణ్యంకట్టుకున్న పుణ్యపురుషుని స్మరిస్తూ, సంస్మరణ సంచికలో వారివలన నేర్చిన విద్యను ప్రకటించుటే మా నిజమైన నివాళిగా భావించి "ఆధారచక్రము-గణపతి తత్వము" అను శీర్షికను ఎత్తివ్రాసినాము.

ఆధార చక్రము - గణపతి తత్వము

మూలాధార చక్రమునకు ఆసనమైన గుదము స్థానము. అధిపతి గణపతి. మొదట చక్రమును ఎరిగి, ఆరుచక్రాలలో మనస్సుతో కూడిన హంస సంచారమును తెలిసే విధానాన్ని తారకమంటారు. ఈ ఆరుచక్రాలలో తిరిగేమనస్సును, ఆయా చక్రాలలో బంధింపబడకుండా మనస్సును శుద్ధి చేయాలి. అందుకే తారకం "మనశుద్ధికారకం" అన్నారు.

సర్వజీవులకు ఆధారము పృధివి. అందుకే పృధ్వీభూత కర్మేంద్రియగుదమును ఆధారస్థానముగా చెప్పినారు. దీనికి మూలము మాత్రము పృధ్వీభూత జ్ఞానేంద్రియమైన ఘ్రాణేంద్రియము. కర్మేంద్రియ వ్యాపారమునకు మూలము జ్ఞానేంద్రియములు. జ్ఞానకర్మేంద్రియములు రెండు ఒకటే.

ఆకాశ భూతజ్ఞానేంద్రియమైన శ్రోత్రము శబ్దాన్నివింటేనే దాని కర్మేంద్రియమైన వాక్కు శబ్దాన్ని పలుకుతుంది. అందుకే పుట్టుచెవిటివారు మూగవారుగా మారుతున్నారు. అగ్నియొక్క జ్ఞానేంద్రియమైన నేత్రము రూపాన్ని ఎరిగినప్పుడే, దానియొక్క కర్మేంద్రియమైన పాదము నడవగలుగుతుంది. అలాగే పృధ్వీభూత జ్ఞానేంద్రియమైన ఘ్రాణము ఉచ్వాసనిచ్వాసలు జరిపి వాసనలు గుర్తెరిగితేనే, దాని కర్మేంద్రియమైన గుదము వాటిని వదులుతుంది. జ్ఞానేంద్రియములు విషయములకు ప్రవేశద్వారమైతే కర్మేంద్రియము బయటి ద్వారములు కావున జ్ఞానకర్మేంద్రియములు ఒకటే. అందుకే ఈ చక్రమునకు మూలాధారచక్రమని పేరు. గురుముఖంగా విచారం చేసినవారికి మాత్రమే ఈ విషయం తెలుస్తుంది. ఘ్రాణం అంటే నాసికం అనేకాదు. ఘ్రాణం అంటే గంథమని, వాసనని అర్థం. పృథ్వీభూతము యొక్క సూక్ష్మ రూపములో గంథమును, ఘ్రాణేంద్రియ వాయుసంచారమునందే

గుర్తించగలము. వాయువు కుంభించినప్పుడు గంధము గుర్తించని విషయం మనకు అనుభవమే.

ఆధారచక్రమునకధిపతి గణపతి గణములకు అధిపతి కనుక గణపతి అనిపేరు. గణమనగా గుంపు, సమూహము, ఇంద్రియ సమూహము, 25 ఇంద్రియములు, విషయేంద్రీయములు మాయకర్మేంద్రియములు సమూహము. తమోగుణ స్థూల రూపము ఇంద్రియములు. రజోగుణము వృత్తియైన ఇంద్రియవ్యాపారము, సత్యగుణ సృష్టియైన ఇంద్రియాదిదేవతలు ఈ మూడింటి సమూహమునకు అధిపతి కావున గణపతియని పేరు.

ఈయనకు నాలుగు విధాలైన శక్తులున్నవి. వాయుభూత సంబందమైన హంస సంచారశక్తి, అగ్నిభూత సంబందమైన వైశ్వానరాగ్ని, జలభూతసంబందమైన ప్రాణశక్తి, పృథ్వీభూత ధారణశక్తి. మనం భుజించిన ఆహారం జీర్ణంకావటానికి జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం అని అంటూంటాము. వాతాపి అనగా వాతం ఆప్నోతి ఇతి వాతాపి ప్రాణవాయువును పొందునది అని అర్థం. అందుకే గీతాకారుడు.

అహం వైశ్వానరో భూత్వాప్రాణినాం దేహమాశ్రితః - ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విదమ్

నేనే వైశ్వానరాగ్నినై ప్రాణులయొక్క దేహమును ఆశ్రయించి, ప్రాణాపానములతోగూడి నాలుగువిధాలైన అన్నమును జీర్ణము చేయుచున్నాను. అందుకే ముద్దుస్వామి దీక్షితుల వారు హంసధ్వని రాగంలో "వాతాపిగణపతింభజే" అంటు గణపతితత్వాన్ని గానంచేసినాడు.

ఘ్రాణేంద్రియము యొక్క వ్యాపారము ఉశ్వాసనిశ్వాస జరుపుతు, పృథ్వీగుణమైన గంధమును గుర్తిరుగుట. కుడిముక్కు రంధ్రమునుండి సంచరించుశ్వాస 'హ'కారము. ఎడమముక్కు రంధ్రమునుండి సంచరించు శ్వాస 'స'కారము. హకారము పూరకము, సకారము రేచకము, బిందువే కుంభకము. హకార శివరూపాయ సకార శక్తిరుచ్యతే అనారు. అందుకే శివపార్వతుల కుమారునిగా గణపతిని పురాణములు కొనియాడుచున్నవి.

ఒసారి ఇంద్రియాదిదేవతలందరూ నేనుగొప్ప, నేను గొప్ప అని కలహించుకొని, వారిలో ఎవరుగొప్పో తెలుసుకోవడానికి వారిని సృష్టించిన బ్రహ్మదేవునని ఆశ్రయించినారు. అప్పుడు బ్రహ్మదేవుడు మీలో ఎవరులేకుంటె మిగిలినవారు ఉండరో లేదా ఎవరి మీద ఆధారపడి మీరందరూ సంచరిస్తున్నారో, మీలో మీరే పరీక్షించుకొని, అతన్నే నాయకునిగా జేసుకొండని యుక్తి జేసి చెప్పినాడు. తిరిగివచ్చిన ఇంద్రియాది దేవతలందరు, ఒక్కొక్కరు కొంత కాలం తన స్థానములను వదిలివెళ్లి, మళ్ళీవారి వారి స్థానాలకు రావాలని నిర్ణయించుకున్నారు. పాదేంద్రియము వెళ్ళినప్పుడు కుంటివాని వలె పాణీంద్రియం వెళ్ళినప్పుడు తొంటవానివలె, శ్రవణేంద్రియం వెళ్ళినప్పుడు చెవిటివాని వలె, వాగింద్రయం వెళ్ళినప్పుడు మూగవాని వలె, నేత్రేంద్రియం వెళ్ళినప్పుడు గ్రుడ్డివానివలె, వివిద అవయవ లోపాలు గల వ్యక్తిలాగా జీవించియె యున్నాడు. చివరికి ఘ్రాణీంద్రియంకూడా వదిలి పోవుట నిశ్చమై బయలు దేరగానే సర్వేంద్రియ దేవతలు చల్లబడిపోయి, తేరుకుని గణపతిని నీవే మా అందరికి విశిష్ఠమైన వాడవు కావున నీవే మా వినాయకుడవని దేవతలందరు నమస్కరించి పూజించినారు.

గణపతికే విధ్యానాదుడనిపేరు కంఠస్థాన మందున్న ఉదానవాయువు బయటకు సాగడం నిశ్వాస, లోపలికి సాగడం ఉచ్ఛ్వాస. ఈ కంఠస్థానమందున్న ఉదాన వాయువు తాలుమూలలద్వారా వెలుపలికి రావడమే శబ్ధం. "బ్రహ్మనిశ్వసితోవేద" బ్రహ్మదేవుని నిశ్వాసమే వేదం. వేదమే జ్ఞానం నాదమేవేదం అందుకే ఆయనకు విద్యానాదుడిపేరు వచ్చింది. విఘ్నేశ్వరుడు అనగా ఆటంకములు, ఆపదలు, బాధలు తొలగించేవాడు. ఏవైన నూతన కార్యక్రమములు ప్రారంభించుచున్నా, శుభకార్యాలు చేయాలన్నా మనం మొదట విఘ్నేశ్వరపూజ చేస్తాం. ఎందుకంటే విఘ్నములు ఆటంకములు రాకుండా ఉండేందుకు.

మన శరీరంలోని ఇంద్రియములు ఏవైనా వ్యాధులబారిన పడి విఘ్నములు జరుగవచ్చును. ఇతర జీవులు మన శరీరానికి హానికలిగించి పనులకు విఘ్నం కలిగించవచ్చును. ఇంకా పంచ భూత ప్రళయముల వలన విఘ్నములు కలుగ వచ్చును. బ్రహ్మాండపరమైన పరాశక్తిని, ఈ పిండాండంలో బంధించి, దానితో తదాత్మంచెందుతూ విడవలేని మిత్రత్వం కలిగిన ఆదిశక్తే వాయువు అందుకే వాయువును "శంన్నోమిత్రః" కీర్తిస్తూ......నమోబ్రాహ్మణే (బ్రహ్మకు నమస్కారము) నమస్తే వాయో వాయువుకు నమస్కారం) త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ (నీవే ప్రత్యక్షముగా బ్రహ్మమవుతావు) త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మనదిస్వామి (నిన్నే ప్రత్యక్ష బ్రహ్మగా చెప్పెదను.) బూతంవదిష్యామి (శాస్త్రానుకూలముగా చేస్తున్నాము. ఈ మూడు విఘ్నాలకు, లేదా తపాలకున్న పెద్ద ఆపద మరణం. వాయు సంచారం జరిగినంతసేపు మృత్యువు దరిదాపులకు రాలేదు. పార్వతీదేవి గృహంలో జలక్రీడలాడుతున్నంతసేపు ఎవరూ ఆటంకపరుచకుండా గణపతిని ద్వారం వద్ద కాపలపెట్టింది. శివున్ని కూడా గణపతిలోనికి

ప్రవేశించనీయలేదు. శివుడు మృత్యుదేవుడు. హంససంచారం జరిగినంతకాలం మృత్యువు శరీరమనే గృహమందు ప్రవేశింపలేడు. ప్రకృతిని బ్రహ్మాండైక్యము చేయలేడు. అందుకే శివుడు గణపతిని చంపిన తరువాతే పార్వతిని కలిశాడు. అప్పుడు పార్వతి తనతనయున్ని బ్రతిగించమని వేడుకొగా ఉత్తరంవైపు ముఖంపెట్టి నిద్రపోతున్న ఏనుగు తలను తెచ్చి అతికించి గణపతిని బ్రతికించినట్లు పురాణప్రశస్తి. వాస్తవమునకు ఏనుగు ఎన్నడు నిద్రించదు. అదినిద్రిస్తే సింహం కలలో వచ్చిచనిపోతుంది. అందుకే సింహస్వప్నం అన్నారు. ఇక్కడ ఈ గణపతి కూడా ఎన్నడు నిద్రపోడు. నిద్రపోతె మృత్యువాతపడుతాడు. సుషుప్తిలో ఇంద్రియములన్నిలయమైననా తాను, జీవుడు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళకుండా, నిరంతరం మేల్కొని ప్రాణాపానచే తిన్నటువంటి ఆహారాన్ని పచనంచేసి, శోషనంచేసి, రక్తము ద్వారా శరీరానికంతటికి పంపించి అలసిపోయిన అవయవాలకు పరిపుష్ఠి కలిగించి తెల్లవారే సరికి నూతనోత్తేజాన్ని కలుగజేస్తాడు. అందుకే అన్నపుసూక్ష్మాంశము, మనసు ఎన్నగ నీరంబు ప్రాణం అన్నారు. నీటి యొక్క స్థూలాంగం మూత్రము, మధ్యాంశము రక్తము, సూక్ష్మాంశము ప్రాణముగా ఏర్పడుతుంది. ఈ ప్రాణశక్తినాదారం చేసుకొనే మనస్సు జ్ఞానేంద్రియముల ద్వారా విషయములనెరిగి కర్మేంద్రియముల వ్యాపారాన్ని నడిపిస్తుంది. కావున నీరే ప్రాణం. అందుచేతనే ప్రాణాధిపతియైన గణపతిని 'భద్రపద' మాసంనందు "శుద్ధచవితి" రోజున ఆవాహనంచే పూజించి ఉద్వాసన పలికి దానిమూలస్థానమైన జలమునందు నిమజ్జనం చేయుచున్నాము.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్। - ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

అంటూ కీర్తిస్తున్నాం. అనగా తెల్లని వస్త్రములు ధరించినవాడూ (శూక్లాంబరధరమ్) తెల్లని శరీరచ్ఛాయ గలవాడూ (శశివర్ణమ్) నాలుగు చేతులుకలవాడు (చతుర్భుజమ్) సంతోషంకలిగించే ముఖము గలవాడూ (ప్రసన్నవదనమ్) అయిన విష్ణువునని (విష్ణుమ్) సర్వబాధలనుండి శాంతి పొందుటకై (సర్వవిఘ్నోపశాంతయేత్) ద్యానిస్తున్నాము. (ధ్యాయేత్)

ఈ శ్లోకంలోని లక్షణాలు గణపతికి సరిపోవుటలేదు. ఎట్లనగా గణపతి రక్తాంబరధరుడు, కపిలవర్ణుడు, రెంతుచేతులుకలవాడు, గజముఖుడూ, కనుక పై లక్షణాలేవి గణపతిలో లేవు. పోనీ విష్ణుం అనే పదం ప్రకారం విష్ణువుకు సంబందినదా అని విచారిస్తే ఆయన పితాంబరధరుడూ, నీలమేఘశ్యాముడూ, ఇవిరెండు సరిపోవుట లేదు. ఇక చతుర్భుజం ప్రసన్నవదనం మాత్రం విష్ణువునకు సరిపోవుచున్నవి. 'సర్వవిఘ్నోపశాంతయే అనుపదానికి విష్ణువు కష్టాలను రాకుండా చేయగలడేమో కాని విఘ్నాలను రాకుండా చేయలేడు. దీనివలన ఈ శ్లోకం వినాయకునికి గాని విష్ణువునకు గాని చెందినది కాదు. దీనియొక్క నిజమైన అర్థమును గురుముఖంగా తెలుసుకోవలసిందే. అందుకే పెద్దలు "గురున్ముకేన జ్ఞాతవ్యం అన్యాదాగ్రంధకొటిభిః" అన్నారు. ఇట్లా గ్రంథాలు చదవటం వలన లభించేది కాదు.

శుక్ల+అంబర+ధరమ్ : శుక్ల అనే పదానికి తెల్లనిది, స్పష్టమైనది అనే అర్థాలే కాక పారదర్శకమైనది అనే అర్థంకూడా ఉన్నది. కంటిలోని లెన్సను మనం శుక్లం అంటాం. అది పారదర్శకంగా ఉంటుంది. అట్లాగే వాయువు శుక్లమైనది కాబట్టి మనమధ్య అది వ్యాపించియున్న మనందరం ఒకరికొకరు స్పష్టంగా గోచరిస్తున్నాం. అంబధరం అంబరమనగా ఆకాశం ఆకాశాద్వాయుః ఆకాశంనుండి వాయువు పుట్టి ఆకాశ మంతటా వ్యాపించినది లేదా ధరించినది. కావున అంబరధరం అన్నారు. ***శశివర్ణం :*** శశి అనగా చంద్రుడు, కుందేలు అనే అర్థాలున్నాయి. ఏదైన్న ఒకేరంగు శుక్లమైన వాయువును దూమ్రవర్ణంలో బ్రహ్మాండ విచారణలో నేర్చుకున్నాం. కాబట్టి దూమ్రమన్నా చంద్రుని వంటి వర్ణమన్నా ఒక్కటే.

చతుర్భుజం : నాలుగు భజములు కలవాడు అనగా వాయువు, అగ్ని, జలము, పృధ్వి అను నాలుగు భజములు కల వానిగా మనం విచారించినాము. ***ప్రసన్నవదనం :*** అనగా సంతుష్ఠి కలిగించేముఖము. హంససంచారము చేసినంతవరకే ముఖమునకు ప్రసన్నత. ***విష్ణుం :*** సర్వవ్యాపకోవిష్ణుః వ్యాపించే గుణం గలది వాయువు. ***సర్వవిఘ్నోపశాంతయేత్ :*** సర్వవిఘ్నములను తొలగించేవాడనని మనం ఎరిగినవిషయమేకదా. శరీరంలో ఏచక్రం తిరుగలన్నా ఈఆధారచక్రం తిరగాల్సిందే. ఈ ఒక్క చక్రం తిరుగడానికి రోజు 600 హంసలు ఖర్చు అవుతాయి. ఈ విధంగా ఆధారచక్రానికి అధిపతియైన గణపతి ఎవరో కాదు నీవే "నీవే గణపతి రూపమై నిలిచినావు" నీవు ఉన్నంత వరకే గణపతి నిలుస్తాడు, నీవు ఉన్నంతవరకే ఇంద్రియాదిదేవతలు, నీవు పోయిన తరువాత ఎవరూ పని చేయలేరు. కావున ఈ వినాయకాది నాయకులకందరికి అధినాయకుడవు నీవే. నీ వల్లనే వారు సంచరిస్తున్నారు. నీసత్తాచేతనే వారు వ్యవహరిస్తున్నారు. ఈ విధము గురుముఖము విచారిస్తే ఆయాచక్రములలో నీశక్తి నీకుతెలుస్తుంది. చక్రమును గుర్తెరిగిన తరువాత చక్రముయందు మనస్సు సంచారమును తారకయోగం వలన తెలుసుకొని "తారకం మన శుద్ధి కారకం" మనస్సును శుద్ధిచేసుకోవాలి.




నిర్మలానందాశ్రమ నిర్మాత రాజేంద్రుడు

-నిరసనానంద నరిమేటి బుచ్చివీరయ్య
కార్యదర్శి, నిర్మలానంద ఆశ్రమమము, పెద్దాపురం

శ్రీ శివరామదీక్షిత సాంప్రదాయ శ్రీ నిర్మలానంద పిల్లలమఱ్ఱి భీమయార్యుల వారి ప్రియశిష్యరత్నం మత్‌సహోదరులు శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేంద్రార్య రాజయోగి గారు. ఈ సందర్భములో జరిగే సంస్మరణసంచికకు శ్రీ రాజేంద్రార్యులు కృషిని మాటల్లో, వ్రాతల్లో చెప్పగలిగినవికాదు. అయినా ఆశ్రమ కార్యదర్శిగా స్థాలీపులీక న్యాయంగా సంక్షిప్తంగా వ్రాస్తున్నాను.

శ్రీ రాజేంద్రన్నయ్య నాకన్న పిన్నవయస్కుడు. సద్గురువర్యులు శ్రీ నిర్మలానంద భీమయార్యులవద్ద మాతరువాతనే ఉపదేశం పొందినా, క్రమక్రమంగా వారు మాకే మార్గ దర్శకులుగా మారినారు. మా సోదరకూటమిని అభివృద్ధి పరిచి నిరంతరం బోధయందే మమేకమయ్యేవారు. శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య ద్వారా అచల ప్రభోధను పల్లెపల్లెకు విస్తరింపజేసినారు. ఉద్యోగరిత్యా ఏగ్రామానికి వెళ్ళినా, అక్కడి వారితో కలిసి భక్తిభావ బీజాలు గల వారినందరిని జమజేసి భజనసంఘాలపేరుతో ప్రబోదనుప్రవేశపెట్టినారు. ఆస్తిక, నాస్తిక భావాలకు అతీతమైన అచలబోధను విశేష ఆదరణ కల్పించినారు. అదేరీతిలో పెద్దాపురం వచ్చి ఆశ్రమానికి 1983 బీజం వేసినారు.

ప్రభుత్వ పట్టుపరిశ్రమ శాఖలో వృత్తిరీత్యా ఆత్మకూరు మండలములో 1986 పనిచేయడానికి. పెద్దాపురం, చౌళ్ళపల్లి ప్రాంతాలకు రైతులను కూడా సందర్శించేవారు. లింగమదుగుపల్లెలో సోదరీమణి కుమారి నాంపల్లి మల్లీశ్వరి ఉండేది. ఆమెకు భీమయార్యులవారి శిష్యురాలుగా ఆ ప్రాంతంలో మంచి పేరుండేది. అచల బోధవ్యాప్తిచేయుటకు ఈ ప్రాంతములో ఒక ఆశ్రమము అవసరమని అచలబోధ రాజయోగ ధర్మమైన, ప్రజలకు వివిధ సేవలు చేయుటకు, బోధప్రచారమునకు మా గురువు గారికి ఆశ్రమము అవసరమని గుర్తించి 1989 నుండి స్థల అన్వేషణకై నడుముకట్టినారు. మంచి సకల్పంతో కార్యం చేస్తే దాతలు ఎప్పుడు ఆదుకుంటునే ఉంటారు. సుధాముని అభిష్టాన్ని గ్రహించిన మాదవునివలె, ***శ్రీ పోలం మాధవరెడ్డి గారు,*** అన్నయ్య అభిష్టాన్ని నెరవేర్చినారు. పురప్రముఖులు మరియు అచల సిద్దాంతంపై అచెంచల విశ్వాసం కలిగినవారు శ్రీ జిల్లెల వీరమల్లయ్య గారు, మోహన్ గారు, స్థానిక భక్తులు శ్రీ నిర్మలానంద స్వాములవారు, శ్రీ నిత్యానంద వాడపల్లి ఆనందార్యుల అధ్వర్యములో శ్రీ మాదవరెడ్డిగారిని కలిసి, అచల సాంప్రదాయం గురించి తెలియజేయగా వారు సమ్మతించి ఆశ్రమ నిర్మాణము, నిర్వహణకై రెండు ఎకరముల స్థలమును దానముగా ఇచ్చి రిజిష్టర్ చేయించి ఇచ్చినారు.



శ్రీ పోలం మాధవరెడ్డి గారు.

నిర్మలానంద ఆశ్రమము, సేవాసమాఖ్యకు అనుబంధపీఠముగా ప్రకటించి, ఆశ్రమ నిర్మాణ కమిటిని ది. 23-12-1990 ఏర్పాటుచేసినారు. గౌరవాధ్యక్షులుగా శ్రీ నిర్మలానంద భీమయార్య రాజయోగి గారు, సలహాదారుగా శ్రీ జిల్లపెల్లి వీరమల్లు గారితో అధ్యక్షులుగా శ్రీ భూతాల తమాషరావు గారు, ఉపాధ్యక్షులు శ్రీకక్కెర్ల చంద్రమౌళిగారు కార్యదర్శి శ్రీ జిల్లపెల్లి మోహన్‌గారు, సహాయకార్యదర్శి శ్రీ అన్నంకుమారస్వామి గారు, కోశాధికారిగా అన్నయ్య శ్రీ తంగళ్ళపల్లి రాజేందర్‌గారు, కార్యవర్గ సభ్యులుగా నాతోపాటు శ్రీ గౌడగాని రాజేశ్వర్‌రావు గారు, డా॥ వరదరాజులు గారు, శ్రీ దేవేంద్రాచారి గారు, శ్రీ గుర్వాటి సాంబయ్య గారు, శ్రీ కూనమల్ల సదానందం గారు, శ్రీ దొమ్మెటి నరసింగారావు గారు, శ్రీ సిద్దోజు రామనాధాచారి గారిని నియమించినారు. ఇందులో ఒకరిద్దరు తప్ప మిగతా అందరు ఆశ్రమాభివృద్ధికి పనిచేయుచునే ఈనాటి వరకు యున్నారు.


దివి. 03-02-1991 రోజున "నిర్మలానందాశ్రమము" శంఖుస్థాపన పూజాకార్యక్రమాన్ని వైభవోపేతముగా జరిపించినారు. మామిడాకు గుచ్ఛాలతోరణాలు, కొబ్బరి ఆకుల మండపాలు, అరటిచెట్ల అరుగులు, బ్రహ్మోత్సవాన్ని తలపించేవిధంగా ఆలయ ప్రాంగణం, విద్యుత్ బల్బులతో అలంకరించినాడు. దారిపొడవునా వెలసిన స్వాగతతోరణాలు, బ్యానర్లు, జనక, సభను తలపించే వైజ్ఞానిక వేదాంత సభ చూసేవారికి చూడముచ్చటై అద్భుతంగా జరిపించినారు.

స్థానికులకు కొందరికి ఉపదేశ కార్యక్రమాన్ని జరిపించినారు.

అప్పటి సమాఖ్య అధ్యక్షుల వారిచేత పెద్దాపురంలో 16-8-91 నుండి 20-8-91 ఐదురోజులపాటు అచలబోధ అధ్యయన తరగతులు నిర్వహింపజేసినారు. అదే సమయంలో మల్లీశ్వరిని సంప్రదాయం నుండి తొలగించడము, సమాఖ్య అధ్యక్షుని రాజీనామ సంక్షోభం, ప్రేమ్‌నగర్, పాలంపేట గ్రామాల భక్తులు ఆయా గ్రామాలలో ఆశ్రమాలు నిర్మించిఇస్తామని చెప్పడం, నిధులకు సంబంధించి మొదలగు అనేక కారణాలపై ఆశ్రమ నిర్మాణంలో ఆలస్యమయింది.

వివిధ కారణాల వలన ఆశ్రమ నిర్మాణంలో జాప్యంకావడాన్ని గమనించి పరమగురు స్థానమైన శ్రీ భక్తానంద తూడిదేవమాంబ గారి శివనగర్ ఆశ్రమము అభివృద్ధికి పూనుకొని శ్రీ యాదార్థ బోధోపదేశిక డా. కూన దయానందస్వామి గారి మరియు అ.ప. శ్రీమతి పట్టెం లింగమాంబ గారితో కలిసి అనేక గ్రామాలు తిరిగి నిధులు పోగుచేసి ఆశ్రమ ఆవరణలో మూడుపోర్షన్ల డాబా నిర్మించి అచలప్రబోధకు నిలయంగా వరంగల్ భక్తానంద ఆశ్రమానికి వన్నె తెచ్చినారు.

ది. 12-02-1993 రోజున శ్రీ రాజేంద్రన్నయ్య అభిప్రాయం ప్రకారం మూడుగదులు ముగ్గుపోసినాము. ముందుముందు ఆశ్రమము చాలా అభివృద్ధి చెందునని చెప్పినారు.




ది. 25-4-1999 ఆదివారం రోజున శ్రీ జిల్లపెల్లి వీరమల్లు గారి ఆధ్వర్యంలో శ్రీ అనుభవానంద స్వాముల వారిచే నూతనాశ్రమ ప్రారంభోత్సవం వైభవోపేతంగా జరిగినది. అనేక ప్రాంతాలనుండి వచ్చిన పెద్దలచే వేదాంత సభజరిగినది.

పెద్దల అజ్ఞానుసారం శ్రీ మదచలగురుపీఠ రాజ యోగాశ్రమసేవా సమాఖ్యసప్తమ మహాసభలను రెండురోజులపాటు ది.3-6-2000 నుండి 4-6-2000ల వరకు దిగ్విజయముగా నిర్వహించి నాము.ప్రతి సంవత్సరము వార్షిక పూజలు జరుగు చున్నవి.

ది. 8-10-1999నుండి 10-10-1999వరకు మూడు రోజులు అచల ప్రభోదరత్న శ్రీ నిత్యానంద వాడపల్లి ఆనందం మహారాజు, యదార్థబోధో పదేశిక డా॥ దయానంద స్వామి గారితో అధ్యయన తరగతులు నిర్వహించినాము. తదుపరి సమాఖ్య అధ్యక్షులు అచలబోధ వాచస్పతి శ్రీ వివేకానంద సుబ్బారాయుడు గారిచే భద్రాదిరామ శతకంపై అధ్యయన తరగతులు నిర్వహించినాము.

శ్రీ రాజేంద్రన్నయ్య అభిష్టంమేరకు ఆశ్రమాన్ని అభివృద్ధి పరచి, బ్రహ్మవిద్యతోపాటు ఆధ్యాత్మకవిలువలుకలిగిన లౌకిక విధ్యలు బోధించుటకు ఏర్పాట్లు చేయవలసియున్నది. నిరంతరం అచలబోధ అధ్యయన తరగతులు నిర్వహించవలెనని అన్నయ్య ఆశయం. ఆయన ఆశయాన్ని మా మీద పెట్టి మానుంచి భౌతికంగా దూరమైన వారి ఆశయాన్ని కొనసాగించుటే మాకర్తవ్యమని కార్యవర్గమంతా త్రికరణశుద్ధిగా ప్రతిభబూని కార్యోన్ముఖులమై సంస్మరణ సభను నిర్వహిస్తున్నాము.

తరువాత అన్నయ్య ఆశ్రమ నిర్మాణకమిటిని అయ్యగారి ఆశీస్సులతో అన్నగారు అలుపెరుగని ప్రయత్నాల వలన నందిగామ, రంగయ్యపల్లె, రేగొండ, పెద్దాపురం, తొర్రూరు, అమ్మాపురం, భూపాలపల్లి, వరంగల్, కడిపికొండ తదితర గ్రామాల భక్తులు, పురప్రముఖుల రాజకీయ నాయకుల సహకారముతో ఆశ్రమాన్ని నిర్మించినాము. పేరుకే మేము కార్యవర్గసభ్యులం అన్నింటికి మూలం మాత్రం అన్నయ్యే.



అధ్యయన తరగతులకు ఆధ్యుడు రాజేంద్రార్యులు


-సమరసానంద పోరెడ్డి రమణారెడ్డి
సేవా సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు.

సృష్టిలో అచలబోధ చాలా గొప్పది. గురుశిష్య న్యాయముగా నేర్చుకునె విద్య. పూర్వజన్మ సంస్కారము వలన రాజేంద్రార్యులకు బ్రహ్మవిద్య లభించినది. తన పుణ్యోదయమున సదమల గురువును చేరుకున్నాడు. గురూప దేశం పొంది తనువు మనసు అర్పించినటువంటి ఘనులు శ్రీ నిర్గునానందులు.

వారు పూర్తిగా నిస్వార్థపరుడు. వారు నేర్చుకున్న విద్య సకల జనులకు అందజేయాలనే తపనతో ఉప్పొంగుతో చెప్పేవారు అచల గరువు దగ్గర ఉపదేశం పొందిన శిష్యులకు శిక్షణా తరగతులు పెట్టించిన ఘనత వారికే దక్కినది. మొదట పాలంపేటలలో 1979లో వేదాంత క్లాసులు ప్రారంభించినారు. మరియు 1985లో శ్రీ నిర్మలానంద భీమయార్యులచే ప్రతి నెలకు ఒక రోజు చొప్పున సబ్జక్టు వైజుగా అద్యాయన పాఠములు చెప్పించినారు. అప్పుడు సాంఖ్యతారకం, సాధనసంపత్తి శిష్యలక్షణములు ముఖ్యమైన కందార్థములకు బావం నేర్పారు. ఆ తర్వాత 15-8-1991 పెద్దాపురంలో 6 రోజులు సమాఖ్య అధ్యక్షులచే చెప్పించినారు. తర్వాత 1996లలో ప్రతి నెలకు ఒక రోజు చొప్పున సవత్సరం పాటు డా॥ కె. దయానంద స్వామి, రాజేంద్రార్యులు క్లాసుల రూపేన ఇరువురు కలిసి అధికారం తీసుకున్న సోదరులకు భోద చేసినారు. తర్వాత 1995 శివనగర్‌లో 4 రోజులు శిక్షణా తరగతులు పెట్టినారు. తర్వాత పెద్దాపురంలలో ది. 8-10-1999 శ్రీ నిత్యానంద ఆనందార్యులు డా. కె. దయానందస్వామి వారిచే 3 రోజులపాటు శిక్షణా తరగతులు చెప్పించినారు. తర్వాత రంగయ్యపల్లిలో ది. 4-8-97 ఆరు రోజులు దయానంద స్వామి వారిచే జరిపించినారు. తర్వాత ది. 9-6-2001లో పెద్దాపురం శ్రీ వివేకానంద సుబ్బరాయస్వాములచే 4 రోజులు చెప్పించినారు. అప్పుడు భద్రాదిరామశతకం, సిద్దాంత శిరోమణి, తారకం గురు వాక్యోపనిషత్ బావమును విపులముగా చెప్పనారు. ఆ తర్వాత కడిపికొండలో ఒక రోజు పత్తిపాకలో ఒక రోజు దయానంద స్వామిచే చెప్పించినారు. ఇన్ని క్లాసులు పెట్టించి భోద చెప్పించినటువ,టి మహపురుషుడు శ్రీ నిర్గునానందులవారి గురించి చెప్పాలంటె నా తరము కాదు. వారు మహనీయులు కోటి పూజలు జరిపించి అచల బోధను వూరువూరు వాడవాడ వెలుగెత్తి చాటినాడు. ఈ బోధ కల్మషము కాకూడదని పెద్దలు సేవా సమాఖ్యను స్థాపించినారు. నిర్గునానంద స్వామి మాత్రం పట్టువదలకుండ అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని ముందుకు నడిపించాడు. తుదివరకు సమాఖ్య సేవ చేసినాడు ఎందుకంటే సమాఖ్య ఆల్‌ఇండియాలో వెలగాలని ఇండియా అధ్యక్షున్ని రాష్ట్రాలలో రాష్ట్రకమిటిని జిల్లాలలో జిల్లా కమిటిని ఏర్పాటు చేసినటువంటి మహపురుషుడు శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేంద్రార్యులు.

అధ్యయన తరగతులు మాములూగా మొదలైన తరువాత ఒకేవిషయాన్ని అనేక కోణాలనుంచి వైజ్ఞానిక, వేదాంత సభలయందు కూడా ఒకే విషయాము పెట్టమని అధ్యక్షులను కోరేవారు. అధ్యయన తరగతులను ప్రముఖులైనవారు బోధను సాకల్యముగా అర్థము చేసుకొని ఆరూఢ పరుచుకున్నవారిచే చెప్పించేవారు. నేడు వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాలలో వారవారము సత్సంగాలు జరుపుకొంటూ పద్యాలు కందార్థాలు శ్లోకాలు నేర్చుకొంటూ అర్థవిచారముతో అధ్యయనం చేయగలుగుతున్నారు.

గురుపూజలకు వెళ్ళాలన్నా, గురుకార్యక్రమాలలో ఏవిధమైనా సేవ చేయాలన్నా సభలో ఏ విషయము మాట్లాడలన్నా వారి అనుమతి సలహా మేరకే నడచుకొనేవారము. గురువువద్ద ప్రధమంగా ఉపదేశము అయినవారికే గురువుగారితో బోధ వినేభాగ్యము ఉంటుంది. కొంతమంది సమర్థులైన శిష్యులు తయారైన తరువాత ఉపదేశాలు ఇవ్వటం, సూచన చేయటం వరకే. తరువాత కొత్తగా అయ్యే శిష్యులు ఎక్కువగా ఉత్తీర్ణులైన సోదరులవద్దే నేర్చుకొనవలసియుంటుంది. అదే నాకు జరిగింది. మా గురువుగారి తర్వాత వారే మాకు గురుతుల్యులు.



జ్ఞానోదయం

-ఓరుగంటి బుచ్చిరాములు
వెంకటేశ్వర ఎలక్ట్రికల్స్, తొర్రూర్.


శ్రీ రాజేంద్రార్యులు వారిగ్రామం వెంకటాపురంలోనే నాకు మొదట పరిచయమైనారు. 1977 సంవత్సరంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి చరిత్ర బుర్రకథా రూపములో ఊరు ఊరు చెప్పుకుంటూ వెంకటాపురం చేరుకొంటిమి. ఆ గ్రామ విశ్వబ్రాహ్మణులు కథ చెప్పించగా, మా కథ విని, మావద్దకు వచ్చి, మమ్ములను ఆలింగనం చేసుకొని 'అన్నయ్య మీ గ్రామం ఎక్కడా మీరు కథచెప్తున్నారని విని వచ్చినాను. ఇంత మంచిగా చెప్తున్నారు. మీకు మేమురుణపడి ఉన్నాము.' అని మమ్ములను ఎంతో సంతోషపరిచినారు. ఉదయం వారి ఇంటికి తీసుకపోయి మాకు వారు వ్రాసుకున్న తత్వములు మా పుస్తకములో వ్రాసి వాటిని ఎట్ల పాడవలయునో చెప్పి ఆపాటలో ఉన్న అర్థం చెప్పినారు. 'ఈ జీవితం ఒక నీటి బుడగ వంటిది, పండుటాకు వంటిది, పచ్చి కుండ వంటిది. ఇది ఎప్పుడు పోతుందో ఎవరికి తెలియదు,' కావున మీరు చెప్పే బుర్రకథలో ఈ పాటలు పాడండి. కొంత మంది కండ్లు తెలిపించిన వారవుతారు, అని మాకు మంచి **జ్ఞానోదయం** చేసినారు. ఆరోజు నుండి మేము చెప్పేకథలో ఆ తత్వములు చదువుచుండగ మందాపురం గ్రామములో బలభక్తుల శంకరయ్య గారు విని మీరు మంచి సాంప్రదాయక పాటలు పాడుచున్నారు. ఇవి ఎవరు వ్రాసి ఇచ్చినారు. అని అడగగా వెంకటాపురం రాజేందర్ గారు యిచ్చినారని చెప్పినాము. అయితే మీరిప్పుడే ఉపదేశం, తీసుకొనవలయును. అని పాలంపేటకు పోయి, నిర్మలానంద శ్రీ భీమయార్యులను తీసుకవచ్చి, దివ్యానుగ్రహమువలన ఉపదేశం ఇప్పించినారు. ఈ రోజున గురువు గారి పాదపద్మముల వద్దచేరినామంటే ఆ మహానీయుడు రాజేంద్రార్యులే కారణము. వారికి మనసార ఒకసారి నా నమస్సుమాంజలి.

"కోటికొక్కరు"

-పూర్ణనంద పోట్లబత్తిని సారంగము
గ్రా॥మడికొండ

శ్రీ నిర్గుణానంద తంగెళ్ళపల్లి రాజేంద్రార్యులు చిరు ప్రాయము తోడనే భక్తి ప్రవృత్తులు కలిగి గురు కృపకు పాత్రడై బోధ వడచి, తన ఆచరణ, విచారణ, ప్రచార ప్రభావములచే యావత్ భక్తిలోకమును పూనీతులుగా చేస్తు, విశ్వ శ్రేయోభిలాషియై వసంతమెట్లు సర్వజీవోపాదులకు ఆహ్లాదకరము చేకుర్చునట్లు వారు తనయందు సర్వము సర్వమునందు తాను అను ఆత్మదృష్టిబూని సమఖ్యసేవకై కంకణం కట్టుకొని ఆహార నిద్ర , రాత్రి పవలు నెరుగక ఎట్టి ప్రతిఫల ఆశించక, వ్యయప్రయాసలను లెక్క చేయక సంగా సంగముల వదిలి, తాను నడిచి, ఆచారించి లోకులను నడిపించుచూ ఏట్లు క్రొవ్వత్తి తాను లోకమునకు ప్రకాశమిస్తూ తాను క్షణ క్షణ కరిగి పోయినట్లు తాను సమాఖ్య సేవకై సహాయ కార్యదర్శులుగా కైంకర్యమైనారు.

ఇలాంటి మహా పురుషులు మనకు అసాదారణమున దృగ్ గోచరమగుదురు. ఇట్టి మహానీయులు వర్ణింప నావశము గాదు. వారు అతీతభావంగల అశరీరులు. వారికి మరణ జనన మన్నది లేక లోక కళ్యాణమునకై **"శ్రీ మదచల గురు పీఠ యోగాశ్రమ సేవా సమాఖ్య"** దేశమంతటను జెండానేగురవేయు మహాత్ములకు స్పూర్తినిచ్చుచు సమాఖ్యను వర్ధిల్లజేసి మానవాళికి జనన మరన జూడ్పు దిర్చు, ఇట్టి మహానీయులు నూటికి కోటికొక్కరుందురు. వారి నిత్యజీవిత ఆచార, విచార, సేవాభావమే మాకు ఆదర్శం.



"అరుదైన అచల ఋషి"

-పి. మనోహర్‌స్వామి (టీచర్) యం.ఎ.,బి.ఇ.డి.
శివనగర్, వరంగల్.

అచలఋషి నిర్గుణానంద శ్రీ తంగళ్ళపల్లి రాజేందర్‌గారు వీరి యొక్క గొప్పతనాన్ని వ్యక్తిత్వాన్ని చెబుటకు మాటలు సరిపోవు. వీరితో పరిచయం ఉన్న ప్రతివ్యక్తి వీరిలోని గొప్పతనం ఏమిటో తెలుస్తుంది. సర్వాన్ని గురుస్వరూపంగా చూచిన వ్యక్తి అందరి హృదయాలలో నిండిపోయిన వ్యక్తి. ఇలాంటి వ్యక్తులు చాల అరుదుగా జన్మిస్తారు. వీరి జీవితమే సమాజానికి మార్గదర్శకత్వం వహిస్తుంది. వీరియొక్క వ్యక్తిత్వాన్ని వీరితోనాకు గల పరిచయాన్ని మీ ముందుంచుచున్నారు.

ది. 28-8-1987లో వినాయక చవితి సంధర్భంగా వీరితో పరిచయం ఏర్పడి నాయొక్క మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఎనలేని కృషిచేశారు. నన్ను ప్రగతి పథంవైపు నడిపించారు. వీరితో కలిసి మొదటిసారిగా నేను పోతుగల్లు గ్రామంలో జరిగిన "గురుపూజ"కు హాజరైనాను. చాలామందిపెద్దలు ప్రసంగించేవారు. నేను ఆసక్తితో శ్రద్ధగా విన్నాను. అర్థంకాక అయోమయంలో పడ్డాను. రాజేందర్‌గారు భీమయార్యులకు నన్ను పరిచయం చేసినారు. నేను వారి యొక్క పాదదర్శనం చేసుకొన్నాను. తిరుగుప్రయాణంలో నాసంశయాలు తీర్చారు. నా శరీరంలో మార్పు వచ్చింది. వాంతులతో, శరీరం చల్లబడినది. రాజేందర్‌గారు నన్ను వారి గృహమునకు తీసుకొని వెళ్ళి సేవలు చేశాడు. వాంతి చేస్తుంటే దొసిలి పట్టాడు రాత్రంతా వాంతులే. తెల్లవారి తగ్గినవి. ఇలా ఎందకు జరిగింది అని అడిగితే భగవంతున్ని చేరుకొనుటకు దారి ఏర్పడిందన్నారు. ఉదయాన్నే స్నానం చేసిన తరువాత ఒక వ్యక్తిని తోడిచ్చి మా ఇంటికి పంపించినాడు. నాలో మార్పు వచ్చింది. జీవితంపై విరక్తి కల్గింది. చనిపోవాలనిపిస్తుంది. మా అమ్మానాన్నతో నేను చనిపోతాను నన్ను రాజేందర్ అన్నయ్యవద్దకు తీసుకొని వెళ్ళండి అని చెప్పాను. వారు కంగారులో రాత్రి 11-00 గంటల సమయంలో రాజేందర్ అన్నయ్య ఇంటికి తీసుకొనిపోయారు. మా అమ్మానాన్నలను ఓదార్చి ధైర్యం చెప్పి యం.జి.యం. హాస్పటల్‌లో చేర్పించినారు. ఉదయం స్పృహ వచ్చింది. నాకెదురుగా రాజేందర్ అన్నయ్య డా. దయానందస్వామి ఉన్నారు. దయానంద్‌గారిని అప్పుడే పరిచయం చేసినారు. నేను పునర్జీవినయ్యాను. వీరియొక్క అనుగ్రహం వల్లనే నేను జీవించాను. నా జీవితంలో మరువలేని మరుపురాని సంఘునట ఇది. అప్పటి నుండి వీరి స్నేహం విడువకుండ వీరు చూపిన మార్గంలోనే నడుస్తున్నాను. వీరు నన్నే కాకుండా మా చొళ్ళపల్లి గ్రామాన్ని, మాచుట్టు గ్రామాల ప్రజలను తమ పాటలు, తత్వాల ద్వారా ఆధ్యాత్మిక మార్గంలో పయనింపజేసి ఆత్మ వికాసాన్ని కల్గించినారు. వీరిని అందరు "అన్నయ్య" అని గౌరవిస్తారు.

వీరు నాయొక్క జీవితాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, ఆద్యాత్మిక మార్గంలో పయనింపజేశారు. మా ఇంటిల్లిపాది వారికి ఋణపడియున్నాము. ప్రియమైన అన్నయ్యగా మా అందరి హృదయాలలో నిండియున్న కర్పూర జ్యోతి, అశరీరునికి అనంతమైన జోహార్లు అర్పిస్తున్నాము. భౌతికంగా మా నుండి దూరమైనందుకు బాధపడుతున్నాము.

భజనలో రాజేందర్ గారి పాత్ర

-నిష్కలానంద బండి చక్రపాణి

భక్తి అనగా తను ఆరాధిస్తున్న దైవమునకు తనకు తైలదారవలె అనుసంధానమైనది. భజన అనగా స్మరించడం అని అర్థం. ఇలాంటి పరిపూర్ణమైన భావనతో తనను తాను మయిమరుచుచూ గురుసాక్షాత్ పరబ్రహ్మః అనే శృతిని అనుసరించుచు తాను పాడుచు గురుభక్తులతో పాడించేవారు. శ్రీ నిర్మలానంద భీమయార్యులు కలయిక జరిగిన నాటి నుండి గురువే నా సర్వం అని నమ్మి గురునామ సంకీర్తనలు గుడార్థంతో కూడిన తత్వాలు, గేయాలు ఎన్నో పాడినారు. దైవము జడమైన రాతి బొమ్మలలో లేదని, చైతన్య రూపమైన గురువే దైవంగా ప్రభోదించారు. సకల సృష్టికి మూలమైన బ్రహ్మమే గురు రూపమని, తలంచి గురుభక్తికై పాటలు రచించారు. 'భజరే గురుదేవ్‌మాల సద్గురు దేవ్‌మాల'యని గురు పరంపరను ఆనందిస్తూ పాడేవారు. గురు పూజ సమయంలో 'పూజ చేయుదమా శ్రీ గురుని పూజ చేయుదమా' అనే పాటనురాసి ఎంతో మంది భక్తులను ఆకట్టుకున్నారు. సేవాసమాఖ్య అవతరించిన సమయంలలో తన హృదయం ఉప్పొంగి 'అచల సమాఖ్య పీఠాధిపతులకు వందన మనరమ్మా' అంటు పాట రాసి పాడి పీఠాధిపతుల ఆశీస్సులను పొందినారు. ఈ అచల జెండాను ఎగరవేయునపుడు 'శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య జెండా ఎగర వేతమా' అంటూ పరంపర గురువులను స్మరిస్తూ ఈ జెండాను నలుమూలల వారు ఎగురవేసినట్లు చదివేవారు. 'రండి గురుపుత్రులారా సద్గురుని సేవకు రండి సద్భక్తులారా' అంటు భక్తులందరి నోటి నుంచి గురుసేవా భావంతో ఏక కంఠంగా పలికించేటట్లు చేస్తాడు.

ఈ మాదిరిగా అనేక కార్యక్రమములో పాల్గొని అందరి హృదయములను ఆకట్టుకుని ఎన్నో గ్రామములకు వెళ్ళి ఎన్నో భజనమండలీలు ఏర్పరచిన వ్యక్తి ప్రథమంగా దైవభక్తిని ఆ గ్రామ ప్రజలకు మొదలు గ్రహింప చేయుటకు భజన మందిరాలు ఏర్పరిచి దైవభక్తిని ప్రవేశపెట్టి తరువాత వారి నుండి నిజదైవమేదా విచారించుటను తెలుపుతూ గురుపూజ కార్యక్రములకు వారిని రప్పించుటకు గురుపూజ పత్రికలు పంపించి కార్యక్రములలో పాల్గొనేటట్లు చేసి గురుతత్వాన్ని బోదించి ఎంతో మందిని గురు పుత్రులుగా కూటమి చేసిన మహాత్ములు రాజేందర్ గారు తను స్వయంగానే వెళ్ళి భక్తి భావనలు, భజన పండితులు తయారు చేసిన దానిలో కొన్ని గ్రామాలను సూచించడం జరిగింది. చిట్యాల మండలం నైయిన్‌పాక గ్రామంలో భజన మండలి స్థాపించి ఆ గ్రామంలో భజన పోటీలు పెట్టించి గురుభక్తిని అభివృద్ధి చేయుట కొరకై ఎంతో కృషి చేసి అందరి ఆదరాభిమానాలు పొందెన సత్పురుషుడు. అలాగే బౌసింగ్ పలల్లెలో భజన పోటీలు వారి ఆధ్వర్యములలో చాలా పెద్ద ఎత్తున నిర్వహించాడు. మరియు వెంకటాపూరం మండలంలో కూడా భజన పోటీలలో పాల్గొని విజయవంతం చేసినాడు. ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో వారి ఆధ్వర్యంలో భజన పోటీలు జరిపించి పలుగ్రామాల భక్తులను ఆకట్టుకున్నాడు. ఆత్మకూరు మండలంలో భజన పోటీల సందర్భంగా న్యాయనిర్ణేతగా ఉండి భజన చేసే పద్ధతిని మరియు భక్తి భావనలో ఉన్నో ధర్మాలు భక్తులకు బోదించినాడు. భజన అంటే ఏమో తెలియని శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో భక్తులను జమచేసి వారికి భజన మండలి స్థాపించాలని తెలిపి వారు సమ్మతించగా శ్రీ రామాంజనేజనేయ భజన మండలి అను నామకరణం స్థాపించి వారికి ఎన్నో ధర్మాలు, భజన చేసేటువంటి తీరు, భావంతో కూడిన భజన ఇలా ఎన్నో భజనలో ఉండే మర్మధర్మాలు తెల్పిభారీ ఎత్తున భజన పోటీలు పెట్టించి కార్యక్రమాన్ని విజయవంతం చేయించిన ఉత్తమోత్తముడు.

ఇలా ఎన్నో గ్రామాలలో కార్యక్రమాలకు హాజరై అందరి ఆదరాభిమానాలు పొందిన ఉత్తముడు, త్యాగశీలి

సహృదయములు, లేగానాతీతుడు ఎదుటి వారి హృదయం తను ఆకర్షించుకుని తన హృదయంను ఇతరులు ఆకర్షించే విధంగా ముద్రవేసుకున్న ఆకర్షణ శ్రీ నిర్గుణానందాతీత రాజేందర్ గారు భీమయార్యులు. ఇలాంటి మహాత్ములు నాకు మొదట పరిచయం 1984లో శివరాత్రి ఉత్సవం రామప్ప దేవాలయంలలో జరుగుతున్నపుడు నేను ఆ దేవాలయంలో భజనలు జరుగుతుండగా రాజేందర్‌గారి నోట మొదట నేను విన్నపాట. చింత మానుకోటలోన చిన్ని రామ చిలుక అయిన అనే తత్వ కీర్తన మధురమైన కంఠంతో పాడుచుండగా ఆతత్వ భావం నా హృదయంలలో పీఠం ఏర్పరుచుకుంది. మరియు వాకెనుకున్న వేమిరా నేనెంత తెల్పినా అనే పాటలో నిజమైన దైవమేదో గురువును ఆశ్రయించిన దొరుకుతుందని తొలిపరిచయంలో రాజేందర్ గారు తొలిగురువుగా భావించి కొన్ని రోజులు ఆ కీర్తనలనే ఆలాపించేవాన్ని దైవ భక్తితో కీర్తలు పాడుకునే నేను దైవము ప్రత్యక్ష ప్రమాణంగా చూడలేక బాదపడుతు సద్గురుమూర్తిని ఎన్నడూనాకు దర్శన మిస్తాడనే భావతో ఎదురు చూసినపుడు మా గ్రామమునకే శ్రీ నిర్మలానంద పిల్లలమర్రి భీమయార్యులు మరియు రాజేందర్ గారు దర్శించుకునే భాగ్యం జరిగినది.

అప్పటి నుండి రాజేందర్ గారు పూర్తి పరిచయం జరిగింది. అందర కలిసి తెల్లవారు గురు నామ సంకీర్తనలు పాడుకొనుచు ఆనందంతో పొంగిపోయాము. ఆ రోజు పరిచయమె మా ఇద్దరి మధ్య ఒక తీరని బందమొనరించింది. ఆ తరువాత 1984 మే నెలలో శ్రీ నిర్మలానంనద భీమయార్యుల వద్ద ఉపదేశమైన నాటినుంచి ఏ కార్యక్రమమైనా అన్నతో సహకరించి చేదోడువాదోడుగా యుండె వారము. అలాంటి అన్నయ్య మూలంలేని ఈగుర్తెరిగే శరీరము ఏమిలేదు అనే గురువాఖ్యము దూరముచేసుకొని తక్కువ వయస్సులో ఎనలేని కృషిజేసి రాజమోగ ధర్మాన్ని పాటిస్తు కన్న సంతానాన్ని కాపాడుకొంటు ఉద్యోగధర్మములో పెట్టింది పేరుగా గుర్తింపుదెస్తు మరియు గురుసేవలో ఎనలేనికృషి జేసినారు. వారి మాటలు చూపులు నడకలు మా అందరికి నెర్పుతూ తన అంగవైకల్యము రాకమునుపే లేని రాజేంద్రదు లేనివాడైనందుకు మేము బాదపడుచు ఆనందించుతున్నాము.

సీ॥ పుట్టిన గడియెట్టిదో – పుడమితల్లి ఒడిలోన। పుష్పమై వికసించు పుణ్యపురుష
కదిలి కదలనట్లు – నడచిన మీ నడక। హంస అడుగుల తీరు – ఆర్య వినుత
పరిశుద్ధ మైనట్టి – పలికిన మీ పలుకు। పాలకోవల తీపి – పరమ పురుశ
శాంతి మల్లెల బోలు – చూచిన మీచూపు। బంధమై నిలిచెనో – భవ్య చరిత॥

తే॥గీ॥ ఏమిచెప్పుదు మీ మేను – యింద్రియములు। అచలఋషులకు – దాసదాసుండననియె
అచలబోధకు – ఆరాధ్య దైమయ్యి। మమ్ము విడిపోతివా – అన్న రాజేంద్రవర్యా॥

సీ॥ నే మొదట శివరాత్రి – రామప్ప గుడిలోన। భజనచేయగ నీదు – భక్తి చూచి
నా హృదయగ్రంథిలో – వీణ మ్రోగినయట్లు। మీ పాటపదములే – పలుకుచుండె
మీ పలుకులోయున్న – దైవబలమెట్టిదో। మీ దర్శనంబునే – కోరుచుండ
నా పుణ్యఫలమేమో – నా జన్మకడతేర। నాకు దర్శనమివ్వ – నాదు ఊరు॥

తే॥గీ॥ రంగయ్యపల్లి – గ్రామంబు విశ్వకర్మ। నర్సింహరామయ్య – ఇంటి వద్దనేను
భజనచేయుచుండ – మీ భాగ్యమబ్బె। నయ్య రాజేంద్ర – మీకె జోహారులయ్య॥



స్మృతి గీతం

-నిష్కలానంద బండి చక్రపాణి

1. అచల బోధకు నీవు ఆరాధ్యుడవు అన్నా - పూర్ణబోధకు నీవు పూజ్యుడవే ఓయన్నా!
మీనడక మీ మాట మాలోన నిలిపావు అన్నయా - నీమాట మేమెపుడు బాటగా నడిచేము అన్నయా
॥అచల॥

2. దేవాది దేవతలు గురువునే పూజించి । దేహములు విడిచి విదేహులైరంటావు
నరులయ్యి పుట్టినా, రాముడు కృష్ణుడు । గురువునే పూజించి గుర్తు విడిచిరంచు
శివాజి, జనకుండు చక్రవర్తులే అన్నయా......గురుజేరి తరయించేనన్నావు మాతోటి అన్నయా
॥అచల॥

3. మనగురుడు నిర్మలానంద భీమయార్యులు । మన కర్మలను బాపవచ్చినా ధీరులు
శుశ్రూష ధర్మములు గురుభక్తి గురుసేవ చేసినా వారికి బోధ తెలుసంటావు
గురుసేవధర్మములు మాతోని చేయించ అన్నయా...-మాజన్మబాపుటకు మాన్యులైనిలిచారు అన్నయా
॥అచల॥

4. గురుపూజలను బెట్టి గురువులను పిలిపించి గురుతత్వమును దెలిసి గురువునే పూజించి
భక్తులందరి పిలిచి భజనలెన్నో చేసి భవసాగరముదాటు భావంబు జూపుటకు
వైజ్ఞాన వేదాంత సభలెన్నో పెట్టుటకు అన్నయా... గురుపూజలను మీరు చేయాలి అంటావు అన్నయా..
॥అచల॥

5. పత్రికలు వేయించే పనిలోన మీతీరు పెద్దలు చూసిమరి ప్రేమించుతుంటారు
రాత్రనక పగలనక ప్రింటింగు ప్రెస్సులో ఆకలి దప్పికలు ఆదిమరచుంటారు
అలసంటు లేకను ఇంటిలో కూర్చొని అన్నయా తెల్లవార్లు పోస్టుచేస్తూనే ఉంటారు అన్నయా...
॥అచల॥

6. ఉద్యోగ ధర్మములో గుర్తింపు తెస్తావు గురుపూజలకు ముందు సేవకై నిలుస్తావు
గురుస్థానమును పుణ్యక్షేత్రంబు అంటావు పరిశుభ్రతను మనము పాటిస్తమంటావు
నడికట్టు కట్టి మరి నడువునే బిగియించి అన్నయా...-శుద్దికట్టనేచేబూని యింటిముందుంటావు
॥అచల॥

7. పూజ వస్తువులేమో పుట్టిన విధమున మరకలే లేకుండ మరి తోముమంటావు
గంధంబుచేబూని గదిలోని పీఠంబు పై నున్న గురువులకు అంటించుతుంటావు
కుంకుమను పెద్దలకునుదుటందు పెడతావు అన్నయా.. భక్తులందరికి కుంకుమను అందించుతుంటావు
అన్నయా... ॥అచల॥

8. గురుభక్తులందరిని కూర్చుండబెడతావు త్రికరణ శుద్ధిని పాటించమంటావు
మేళతాళములను సవరించుమంటావు గురుపూజ పాటలను పాడుమని అంటావు
గురుపూజ శ్లోకాలు చదువుచు చదివించి అన్నయా..గురుమంగళారతుల పాటలే పాడావు అన్నయా..
॥అచల॥

9. గురుపుత్రులను జూచి నిశ్శబ్దమంటావు సభకు అధ్యక్షులను కూర్చుండజేస్తావు
సోదరుల అందరిని సిద్ధమని అంటావు - పెద్దలకు సన్మానములు చేయుమంటావు
సభకు ముగింపేమో వందనము అంటావు అన్నయా..-మంగళంబని మరియు హారతియిస్తావు
అన్నయా.. ॥అచల॥

నిర్యాణ యాత్ర (కుబుసం)

ఊరు కన్నీరు పెడుతుందో ఊహించని తీరున। పల్లే పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని తీరును।

1. సద్గురు దేవుడు నిర్గునానందుడు తంగళ్ళపల్లి రాజేంద్రార్యులు। తనువుకు మూలము లేదు లేదు అని గురువాక్యము మన సందు నిలుపుకొని। బాధ్రపద మాసము బహుళ తదియ రోజూ శనివార ఉదయము। బ్రహ్మీముహూర్థము సమయ కాలమందు శ్రీ సద్గురుదేవా ॥ఊ॥

2. ఎన్ని జన్మల పుణ్యఫలమొ నా భాగ్యము ఏమని పొగడుకొందును। సద్గురుదేవులు తల్లి ఉత్తరాంబ తండ్రి నిర్మలానంద భీమయార్యుల....... తలుచుచు సద్గురు దేవయంటడయ్యా భవసాగరంబును। దాటితి తనువిక చాలునంటడయ్యా తన కండ్లు మూయుచు ॥ఊ॥

3. గురుదేవంటు ప్రాణమొదలె గురుపుత్రుడు మిత్రుని కన్నులజూచి। కంటినీరు తన కడుపు కద్దుకొని ఫోను లేపినాడు దయానందుడు........ ఫోను తీగల శబ్దం మ్రొగిందా మన పల్లే పల్లెలకు। ఆ సద్గురు దేవుని వార్త అందినాదా మన గ్రామ గ్రామముకు ॥ఊ॥

4. ఉదయము నిద్దుర మేల్కొని భక్తులు ఫోనులో వచ్చిన వార్త తెలియగ। నిట్టనిలువున కుప్పకూలినరు నోటిమాట మరి ఆడను లేదు........దడదడ మంటు దప్పుగొట్టినట్టు గురుభక్తులందరికి। గుండె ఆగిమరి గుబులు పుట్టినది గురుపుత్రులందరికి ॥ఊ॥

6. బస్సుల బయలు దేరిరి కొందరు జీబులందు మరి కొందరు వచ్చిరి। అర్జంట్ అని మరి ఆటోలు ఎక్కిరి కాలినడకతో కదిలిరి భక్తులు....... సైకిల్ మోటర్ సందడెక్కువయ్యే పద్మాక్షికాలనిలో। రాకపోకలేమో నిలిచిపోయినాయి పద్మాక్షి కాలనీలో ॥ఊ॥

8. అన్నమనకు మరి దూరమయ్యే అనురాగము ఐక్యత దొరుక బోదు అని। ఒకరిమీద పడి మరి ఇంకొకరు బోరుబోరుమని ఏడ్చుచు భక్తుల........కంటినీరు మరియు కాలువలయ్యిందా గురుభక్తులందరికి। సొమ్మసిల్లి మరి తేరుకుంటరయ్యా గురుపుత్రులందరు ॥ఊ॥

13. గురుభక్తులు గురుభజనలు జేయగ తాళమేళములు నాధము మ్రోగెను। భరత నాట్యములు బాగుగ జేయగ పూలవర్షములు పుడమిన గురిసెను........ వేలజనంబుల మధ్య నిలిచినాడు మన రాజేంద్రన్న। మరు భూమికి తాను ప్రయాణమయినాడు మన రాజేంద్రన్న ॥ఊ॥

14. యమలోకము ఇది కాదు కాదు మరి వైకుంఠమొ ఇది సత్యలోకమో। శివపార్వతుల కైలాసంభన కన్నులపండుగ స్మశాన భూమిలో........ ఎటుజూసిన మరి పూలతోటలయ్యా మన రాజేంద్రన్న ఆనందన వనములో ప్రయాణమయినాడు మన రాజేంద్రన్న ॥ఊ॥

15. పంచభూతముల భౌతిక దేహము జేజే ధ్వనులచే భజనలు జేయుచు। అంతిమ ప్రయాణం ఆఖరు అనుచు గంధపు చెక్కలు పేర్చియు అందులో........ పూలుజల్లి పవలింపజేసినారు మన రాజేంద్రన్నను నిప్పుపెట్టి కన్నీరూ గార్చినారు గురు భక్తులందరు ॥ఊ॥

16. అన్న నీది మరి ఆఖరు చూపని కంటినీరు మరి కడుపుకద్దుకొని। అగ్నిలోనెయ్యిని ఆహుతి జేయుచు గురుమంత్రంబులు చదువుచు భక్తులు........కడకివె మా జోహారులంటరయ్యా గురుపుత్రులందరు గురువాక్యోపనిషత్ జరుపుతుంటరయ్యా గురుభక్తులందరు ॥ఊ॥

స్మృత్యంజలి

-బూమానంద బూర్గుల బాపురావు

1. ఇంద్రుడు నీవే రాజేంద్రుడ నీవే - అందరి హృదయాలలో నిలిచిన ఆర్యులు మీరే

2. కాకతీయులు ఏలిన గడ్డ వరంగల్లు జిల్లాలో - వెతలు లేని గ్రామమందు వెంకటాపురమందు
రాజయ్య సమ్మక్క గర్భమందు పుట్టితివి - పుడమి కంత తనివి దీరపులకరింప చేస్తివీ

3. తమ్ముళ్ళు అక్కయ్యలు తలల నాలుకైతివీ - యిరుగు పొరుగు వారికేమో ప్రేమ దైవమైతివీ
సాదు సజ్జనులకు మీరు సారమై యుంటిరి - భజన సంఘములనుపెట్టి బ్రతుకునంత మారిస్తివి

4. అలుపిల్లలన్న దమ్ముల మేలుకోరి యుంటివీ - అనసూయ దేవికేమో ఆది దైవమైతివీ
పత్తిపాక భక్తులకేమో పరమ దైవమైతివీ - అచల గురుడు భీమయార్యు చేతికర్రవైతివీ

5. పూవుపుట్టగానే వాసన పంచి యిచ్చినట్టుగా - తత్వబోధనంత మీరు తరచి తరచి చూస్తిరి
పల్లెపల్లె తిరిగి మీరు బోధలెన్నో చేస్తిరి - గల్లిగల్లి గురునీ మాటకు తల్లియై యుంటివీ

6. గురుని ధర్మమేనాకు గొప్ప భాగ్యమంటిరీ - గాజు కడియమీ దేహం చావుతప్పదంటిరి
ఆది లేదు తుదిని లేదు ఆగిచూడు మంటిరీ - పాదులేని దాన్ని తెలిసే పరమపదము చూస్తివి

7. గురుని సేవ భక్తి నిష్ఠ చాలకోరుకుంటివీ - సాంఖ్య తారకమనస్కముల మరుగు తెలిసియుంటివీ
చతురువేద వాక్యములను చేతికంద చేస్తివీ - మతములోని మాటలన్నీ మనస్సు నిలుపవంటిరీ

8. శివరామ సిద్ధాంత ధీక్ష బూను మంటిరీ - తిరిగిరాని పద్ధతుందీ పరుగు తీయుమంటిరీ
మరిచిపోయి ఎవ్వరున్నా మరువనివ్వనంటిరీ - బాధలున్నవి అన్నయ్య అంటే భయము చెందకంటివి

9. చక్రవర్తికైన యిలలో తిప్పలున్నవంటిరీ - నేను నీవు లెక్కా బొక్కా లేచి నడువు మంటిరీ
జన్మ రహిత బోధ విన్నా బాధ లేదనంటిరి - ఆ సారమంత తెలిపి నన్ను సున్నాగాను చేస్తిరీ

11. సహజమైన బోధచెప్పి వెతలు తీసివేస్తిరి - కథలు పాటలల్లీ మీరు మనసుకతుక చేస్తిరీ
బ్రతకు బాటనంతా నీవు పూలబాట చేస్తివీ - నీ బ్రతుకునంత నైవేద్యముగా మాకు దారపోస్తివీ
బాబన్న ఏమన్న ఋణము తీరదంటిరి

సీ॥ ఆకాశమె వంగి రాజేంద్రుడేదని - అరుణోదయమునన్నడగు చుండె
భూదేవి ఉప్పొంగి కన్నీటితో క్రుంగి - నా సుతుడు యేదని అడుగు చుండె
సాగరంబులు నదులు సవ్వడంతయు మాని - రాజేంద్రు రాకకై ఎదురు చూచె
పూల మొక్కలు లేత పూతీగలును లేచి - నిర్గుణానందుడై నిలిచి చూచె

గీ॥ తల్లి ఆలును పిల్లలు తల్లడిల్లి - సొమ్ముసిల్లిరి యిల మీద మీరు లేకా
రాజులకు రాజువయ్య రాజేద్రదేవా - నిన్ను నేనెట్లు మరతునా హృదయమందు

సీ॥ ఆంధ్రదేశము నందు అవతరించిన బిడ్డ -అవనిలో మీసరి ఎవరు బిడ్డా
కాకతీయుల యొక్క కళలకే కలబిడ్డ -భీమయార్యుల కంటి జ్ఞానబిడ్డ
సృష్టి రహస్యమునంత శృతిమీటే నిబిడ్డ - పత్తిపాక వారికి పసిడి బిడ్డ
అచల గురు భక్తుల ఆదరించిన బిడ్డ - శివరామ దీక్షులా చిన్న బిడ్డ

గీ॥ తంగెళ్ళ వంశానికే మంచి వెలుగు బిడ్డ - వేదసారంబు తరిచిన తెలుగుబిడ్డా
బ్రాంతి రహితంబు చేసే తెలంగాణ బిడ్డ- నిన్ను నే మరువలేకుండ కూలబిడ్డా

ఓం

శ్రీ గురుభ్యోనమః

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య

నిత్యము పఠించదగిన అనుష్ఠానము అందరికి ఒకే విధముగా ఉండవలెనని రాజేంద్రగారి కోరికమేరకు శ్రీ సుబ్బారాయస్వాములవారు, వాడపల్లి ఆనందంగారి, దయానంద వెంకటేశంగారి, భూమానంద దామోదర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో ఈ క్రింది అనుష్ఠాన క్రమాన్ని తీర్మానం చేసినారు. ఇది సమాఖ్య మినిట్ బుక్కులో రాజేందర్ గారి వ్రాసిన చివరి తీర్మానం.

శ్రీ మదశరీర పరంపర శ్లోకాలు వారి వారి శాఖలవి చదువు కొనవలయును.

అనుష్ఠాన క్రమము

శ్లో॥ గురుర్బ్రహ్మః । గురుర్విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మం । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ మన్నాథా శ్రీ జగన్నాథా । మద్గురు శ్రీ జగద్గురు ।
మమాత్మ సర్వభూతాత్మా । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ అఖండమండలాకారం । వ్యాప్తం యేన చరాచరం ।
తత్పదం దర్శితం యేన । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ స్థావరం జంగమం వ్యాప్తం । యత్కించిత్ సచరాచరం
త్వంపదం దర్శిత యేన । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ చిన్మయం వ్యాపితం సర్వం । త్రైలోక్యం సచరాచరం
అసిత్వం దర్శితం యేన । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ చైతన్యం శాశ్వితం శాంతం । వ్యోమాతీతం నిరంజనం
నాదబిందు కళాతీతం । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ గుకారంచ, గుణాతీతో । రూపాతీత రుకారకః
గుణరూప విహీనత్వం । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ అజ్ఞాన తిమిరాంధస్య । జ్ఞానాంజన శలాకయ
చక్షురున్మిలీతం యేన । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ త్వం, పితా త్వంచ మే మాతా త్వం బందు త్వం చ దేవత
సంసార ప్రీతి భంగాయ । తస్మై శ్రీగురవేనమః ॥

శ్లో॥ ధ్యాన మూలం గురోర్మూర్తి । పూజా మూలం గురోర్పదం
మంత్రమూలం గురోర్వాక్యం । ముక్తిమూలం గురు కృపః

శ్లో॥ గురుణాం అర్చయేనిత్యం । గురుపాదాభి వందితం ॥
గురుణాం అగ్రజం శ్రేష్టం । తస్మై శ్రీగురవేనమః ॥

శ్రీమదశరీర నిజగురు పరంపరా ధ్యానం

శ్లో॥ ఓం నమో బ్రహ్మదిభ్యో । బ్రహ్మ విద్య సాంప్రదాయ కర్తృభ్యో ।
వంశ ఋషిభ్యో । మహద్భ్యో । నమో గురుభ్యః ॥

శ్లో॥ సర్వోపప్లవరహిత । ప్రజ్ఞాన ఘన ప్రత్యగర్థో
బ్రహ్మైవాహ మస్మి । అహం పదార్థరహితః

శ్లో॥ శ్రీ బ్రహ్మ విద్యా గురు విష్ణు సూర్యం
శ్రీ యజ్ఞవల్క్యం జనకం శుకంచ
సాందీప మీశం కృష్ణంచ అర్జునం
వందే గురున్నే గురు పాదుకాంతం

శ్లో॥ అంబికాశివయోగీంద్రం । అచలబోధ ప్రవర్తనం
సాదుమార్గ వేమనార్యం । సద్గురుభ్యోనమో నమః ॥

శ్లో॥ శ్రీధరస్వామియోగీంద్రం । శ్రీ శివరామాఖ్యదీక్షితం
కంబాలూరి అప్పబ్రహ్మం । సద్గురుభ్యోనమో నమః ॥

శ్లో॥ పరుశురామసీతారామ । భాగవతకృష్ణయోగీనః
ఫీలుఖాన లక్ష్మణార్య । సద్గురుభ్యోనమో నమః ॥

శ్లో॥ బృహద్వాశిష్ఠ సిద్ధాంత । పూర్ణబోధోపదేశికం
వెంకటేశ్వర యోగీంద్ర । సద్గురుభ్యోనమో నమః॥

శ్లో॥ బ్రహ్మవిద్య సిద్ధాంత । నిర్మలానందదీక్షితం
శ్రీమత్ నేతి వెంకటేశ్వర । సద్గురుభ్యోనమో నమః॥

శ్లో॥ వేదవేదాంతసిద్ధాంత పూర్ణబోధోపదేవిక
ఆగయార్య రాజయోగి । సద్గురుభ్యోనమో నమః ॥

శ్లో॥ బ్రహ్మవిద్య సిద్ధాంత । భక్తానంద దీక్షితం
మాతృశ్రీ దేవమాంబ । సద్గురుభ్యోనమో నమః ॥

శ్లో॥ శ్రీమద్గురు భక్తానంద పాద । కమలామృత పానభృంగం
శ్రీ నిర్మలానంద భోధోపదేశికం । భీమయార్య గురుచరణం భజే ॥

శ్లో॥ నిర్మలానంద భీమయార్య ప్రభుపాదామృత సేవితం
నిర్గుణానంద దీక్షితం । రాజేంద్రార్య గురుంభజే ॥

శ్లో॥ తంగళ్ళపల్లి వంశాబుధి । పూర్ణచంద్ర ప్రదీపికం
సద్విచారప్రవర్తంచ । రాజేంద్రార్య గురుంభజే
అస్మద్గురు సమారంభం । కృష్ణసాంధీప మధ్యమాం
ఓంకారపీఠపర్యంతాం । వందేగురు పరంపరమ్ ॥

మహా సంకల్పము

పంచదశీ మహా మంత్రాంతర్గత । జగసృష్టి మధ్యే । అశరీర గురుపద శాంతిస్నాన మహంకరిష్యే । శ్రీ ఖండాఖండ విరహితాయ । మద్గురుపాదసన్నిధౌ । శ్రీ నిజగురు దర్శన స్పర్శన । కరుణా, కటాక్ష, వీక్షణ సిధ్యర్థం । మమ కుటుంబానాం క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం ఇష్టకామ్యాభిసిద్ధ్యర్థం శ్రీ నిజగురు లఘు । పరాపూజా మంత్రానుష్ఠాన । విధానమహంకరిష్యే । అస్మిన్ గురుపదశాంతి స్నాన సమయే మద్బ్రమ సృష్ట్యారభ్యాం । బ్రహ్మానందనామ సంవత్సరె । తూర్యాతీత అవ్యక్తన్నామ ఋతౌ । జ్ఞానాజ్ఞాన నూన్యమాసే । కేవలాత్మపక్షే । జన్మాంతర మర్మ పుణ్యతిథౌ । నిష్కళావాసరే ప్రకృతిద్వయదోష రహిత నక్షత్రే స్వప్నావరణగోత్రస్య । శ్రీ మద్గురు నిర్గునానంద తంగళ్ళపల్లి రాజేంద్రార్య రాజయోగి సద్గురు నామధేయస్య । అవినాశ్ఛందాయ । అభవోదేవాయ । అమృత బీజాయ । భ్రమౌ బ్రహ్మైవాహ మస్మి అహం పదార్ధ రాహిత్య ప్రమేయశక్త్యాయ మమ వ్యవహారిక స్వప్నోత్యోగానాం । బాల్య యవ్వన కౌమార వార్థిక్యకాలే । విద్యావిద్య । కర్మ జన్మవాసన రహితాయాం । నిస్తరంగ నిజగురుపద శాంతి స్థాన సిధ్యర్థ్యం । షోడశోపచార పూజా విధానమహంకరిష్యే ॥

లఘుపూజ

శ్లో॥ బ్రహ్మానంద పరమ సుఖదం కేవలం జ్ఞాన మూర్తిం।
ద్వంద్వాతీతం గగన సదృశం । తత్వమశ్యాది లక్ష్యం
యేకం నిత్యం విమలమచలం । సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణ రహితం । సద్గురుం తన్నమామి

శ్లో॥ ధ్యానమావాహానం సింహా । సనం పాద్యం తద్దైవచ
ఆర్ఘ్యం మాచమ నీయంచ।స్నానంపంచామృతైస్సహః

శ్లో॥ శుద్ధోదకం వస్త్రయుగ్మం । యజ్ఞసూత్రం విభూషణం
విలేపనం చాక్షంతాంచ । పుష్పం స్వర్ణవినిర్మితం

శ్లో॥ దూపం దీపంచ నైవేద్యం । పానీయం ఫలమేవచ ।
తాంబూలం దక్షిణార్థిక్యం।మంత్రపుష్పం ప్రదక్షిణం॥

శ్లో॥ నమస్కారం దేశికేంద్ర । మాయతుభ్యం నివేదయేత్ ।
కృపయా గృహ్యతాంస్వామిన్ ।న్యూనాధిక్యం నచింతయా

శ్లో॥ లఘుపూజా విధిం । భాగవత కృష్ణ ద్విజన్మనా ।
రచితం శ్రోతృ వక్త్రూణాం।మిదం మోక్షకరం పదం।

శ్లో॥ హృత్పుండరీక మదస్యం। సకలామ్నాయ సంస్తుతం।
ద్యాయామ్యహం సదాభక్త్యా। సకలాభీష్ట దాయకం॥

గురుమాలా మంత్రము

శ్లో॥ ఓం అస్య శ్రీగురు గీతా మాలా మంత్ర స్యభగవాన్ సదాశివ ఋషిః । విరాట్ఛన్దః శ్రీ గురుపరమాత్మ దేవతా హం బీజం సః శక్తి సోఽహం కీలకం । శ్రీ గురుకృపా ప్రసాద సిధ్యర్థే జపే వినియోగః ॥

అథఃకరన్యాసః

ఓం, హం, సాం, సూర్యాత్మనే అంగుష్టా భ్యాం నమః
ఓం, హం, సీం, సోమాత్మనే తర్జనీభ్యాం నమః
ఓం, హం, సూం, నిరంజనాత్మనే మధ్యమాభ్యాం నమః
ఓం, హం, సైం, నిరాభాసాత్మనే అనామికాభ్యాం నమః
ఓం, హం, సౌం, అతను సూక్ష్మాత్మనే కనిష్టకాభ్యాం నమః
ఓం, హం, సః అవ్యక్తాత్మనే కరతలకర పృష్టాభ్యాం నమః

అథఃహృదయాదిన్యాసః

ఓం, హం, సాం, సూర్యాత్మనే హృదయాయ నమః
ఓం, హం, సీం, సోమాత్మనే శిరసే స్వాహాః
ఓం, హం, సూం, నిరంజనాత్మనే శిఖాయై వౌషట్
ఓం, హం, సైం, నిరాభాసాత్మనేకవచాయహుం
ఓం, హం, సౌం, అతను సూక్ష్మాత్మనే నేత్రత్రయాయవౌషట్
ఓం, హం, సః, అవ్యక్తాత్మనే హాస్త్రాయపట్

ధ్యానము

శ్లో॥ హంక్షాభ్యాం పరివృత్త పత్ర కమలైర్దివ్యై ర్జగత్కారణం
విశ్వోత్కీర్ణ మనేక దేహ నిలయం । స్వచ్ఛంద మానందకం
అద్యంతైక మఖండ చిద్ఘన రసం।పూర్ణంహ్యనంతం శుభం
ప్రత్యాక్షాక్షర విగ్రహం। గురుపదం ధ్యాయే ద్విభుం శ్వాశ్వతం।

శ్లో॥ ఉర్ధ్వామ్నాయ గురోః పదం । త్రిభువనోంకారాఖ్య సింహాసనం
సిద్ధాచార సమస్త వేద పఠితం। షట్చక్ర సంచారిణం।

అద్వైత స్ఫురదగ్ని మేకమమలం। పూర్ణ ప్రభాశోభితం
శాంతం శ్రీగురు పంకజం। భజమనశ్శైతన్య చంద్రోదయం

పంచపూజలు

శ్లో॥ లం పృథివాత్మనే గంధతన్మాత్ర । ప్రకృత్యానందాత్మనే
శ్రీ గురుదేవాయ నమః । పృధివ్యాత్మకం గంధం సమర్పయామి

శ్లో॥ హం ఆకాశాత్మనే శబ్దతన్మాత్ర । పకృత్యానందాత్మనే ।
శ్రీగురుదేవాయ నమః। ఆకాశాత్మకం పుష్పం సమర్పయామి

శ్లో॥ యం వాయూత్మనే స్పర్శతన్మాత్ర। ప్రకృత్యానందాత్మనే।
శ్రీ గురుదేవాయ నమః। వాయువాత్మకం ధూపం సమర్పయామి

శ్లో॥ రంతే జాత్మనే రూపతన్మాత్ర । ప్రకృత్యానందాత్మనే ।
శ్రీ గురుదేవాయ నమః । తేజాత్మకం దీపం సమర్పయామి

శ్లో॥ వం అంబాత్మనే రసతన్మాత్ర । ప్రకృత్యానందాత్మనే ।
శ్రీ గురుదేవాయ నమః। అంబాత్మకం అమృత నైవేద్యం సమర్పయామి

శ్లో॥ సం సర్వాత్మనే సర్వతన్మాత్ర । ప్రకృత్యానందాత్మనే ।
శ్రీ గురుదేవాయ నమః। సర్వాత్మకాన్ సర్వోపచారాన్ సమర్పయామి

అథః శ్రీ గురుమాలా మంత్రః

ఓం నమః శ్రీగురుదేవాయ, పరమ పురుషాయ,
సర్వదేవతా వశీకరాయ సర్వారిష్ట వినాశనాయా,
సర్వ మంత్రచ్ఛేదనాయ త్రైలోక్యం వశమానాయ స్వాహా

పరాపూజ

శ్లో॥ పూర్ణస్యా వాహనం కుత్ర । సర్వాధారస్య చాసనం
స్వచ్ఛస్యపాద్య మర్ఘ్యంచ । శుద్ధాస్యాచమనం కుతః

శ్లో॥ నిర్మలస్య కుతోః స్నానం । వస్త్రం విశ్వోదరస్యచ ।
నిర్లేపస్య కుతో గంధః । పుష్పం నిర్వాసనస్యచ ॥

శ్లో॥ నిర్గంధస్య కుతో దూప । స్వప్రకాశాస్య దీపకం ।
నిత్యతృప్తస్య నైవేద్యం । నిష్కామస్య ఫలం కుతః

శ్లో॥ తాంబూలంచ విభోకుత్ర । నిత్యానందస్య దక్షణాం
స్వయం ప్రకాశమానస్య । కుతో నిరాజనాధికం ॥

శ్లో॥ ప్రదక్షణ మనంతస్య । అద్వితీయస్యకాస్థుతిః ।
అంతర్బహిశ్చ పూర్ణస్య । కథ ముద్వాసనం భవేత్

శ్లో॥ ఇయమేవ పరాపూజా । సర్వావస్థాసు సర్వదా ।
ప్రేమ బుధ్యాతు సర్వేశో । మనోదేవో నివేశయేత్ ॥

శ్లో॥ ఏషామజ్ఞాన జీవానాం । సమస్తారిష్ట శాంతయే ।
యస్య బోధవ్య మఖిలం । తత్ భక్త్యా బ్రవీమ్యహం ॥

పరిపూర్ణ అచల ధ్యానమ్

శ్లో॥ పూర్వమేవ నిరాలంబం । అగ్నేయే నిర్గుణం తథా ।
దక్షణే నిత్య శుద్ధంచ । నైరుత్యే నిరుపద్రవం ॥
పశ్చిమే నిష్కళంచైవ । వాయువ్యేచ నిరంజనం ।
ఉత్తరేచ నిరాకాశో । మీశాన్యే నిర్మలో భవేత్ ॥
ఉర్ధ్వమేవ నిరాకారః । అధశ్చ నిర్వికారకః ।
అంతర్బహిశ్చ సర్వత్ర । అచలోయం సనాతనః ॥

ద్వాదశాక్షరి మహామంత్రం

శ్లో॥ బిందుమద్యే గురోర్శిష్యం। దృష్ట ద్రాష్టాంత బోధకం।
ద్వాదశి శోదశీ మంత్రం । జపతే జన్మరహితం ॥

శ్లో॥ అస్యశ్రీ ద్వాదశాక్షరి మహామంత్రస్య । అచల ఋషిః
అవినాశశ్ఛందః । అభవో దేవతా । అమృత బీజం
అప్రమేయ శక్తిః । అయమాత్మ తత్వమశ్యాది ।
జ్ఞాన రహిత కీలకం। అఖిల కాలేషు పరిపూర్ణమస్తి।
మాయాసహిత మే తత్త్వ। పంచాదికం నాస్తీతినిశ్చయ
సిద్యర్థం ద్వాదశాక్షరి । మహామంత్రజపం కరిష్యే ॥

అథఃకరన్యాసః

యేతన్మిధ్యా । అంగుష్టాభ్యాం నమః
శుద్ధవియత్ । తర్జనీభ్యాం నమః
కించిన్నాస్తి । మద్యామాభ్యాం నమః
యేతన్మిధ్యా । అనామికాభ్యాం నమః
శుద్ధవియత్ । కనిష్టకాభ్యాం నమః
కించిన్నాస్తి । కరతలకర పృష్టాభ్యాం నమః

అథఃహృదయాదిన్యాసః

యేతన్మిధ్యా । హృదయాయానమః
శుద్ధ వియత్ । శిరసే స్వాహః
కించిన్నాస్తి । శిఖాయ వౌషట్
యేతన్మిద్యా । కవచాయ హూం
శుద్ధవియత్ । నేత్రత్రయాయ వౌషట్
కించిన్నాస్తి । హస్త్రాయ పట్
ద్రష్ట దర్శన దృశ్యాది సహిత అహం పదార్థ రహితః
భూర్భువస్సువరో మితి దిగ్బంధః

అథః ధ్యానము

అచల మఖిలం చాద్యం । సర్వలోకేశు పూర్ణం ।
సర్వాతీతం । స్వాను భూతావ గమ్యం ।
సర్వాబాద్యం । సర్వ కర్తృత్వ శూన్యం ।
సర్వావేద్యం । సర్వరహితం నమామి ॥

శ్లో॥ అవాచ్యం – హ్యా, ఖండం – హ్యా, లక్ష్యం
హ్యా బాద్యం–హ్యా వేద్యం – హ్యా సంగం – హ్యా చింతం
హ్యారూపం–హసాద్యం–హ్యానాద్యం హ్యాతీతం–హ్యానంతం
హ్యా శుద్ధం – హ్యా బుద్ధం – హ్యానామం–నమామి

శ్లో॥ మృత్యుజన్మ భయదుఃఖ వర్జితం ।
సర్వ దృశ్య దృగ్ ద్రష్ట నాశనం ।
అప్రతర్క్య మమలం– నిరామయం ।
అనుపమానమచలం – నమామ్యహం ॥

శ్లో॥ నిత్యపూర్ణాయ సత్యాయ । నిశ్చలాయా నిరీహ్యాతే
నిర్మలాత్మ స్వరూపాయా । నిర్గుణాయ నమోనమః

శ్లో॥ యేతన్మిద్యా శుద్ధ వియత్ కించిన్నాస్తీ ।
తితేమయా కృపయా । పరమం ప్రోక్తం భజాగ్రే ద్వాదశాక్షరం

1. ఆయం వృర్థ బాహ్య కోపీనభవతి
2. ఏతన్మిద్యా శుద్ధ వియత్కించిన్నాస్తి
3. ఈ ఉత్త బట్ట బయలు యేమి లేదు.

షోడశాక్షరి మహా మంత్రము

అస్యశ్రీ షోడశాక్షరి మహామంత్రస్య । నిరంజన ఋషిః । నిరంహంకారశ్చందః । నిరామయ నిరాకాశో దేవతా నిరావరణ బీజం । నిస్త్రైగుణ్య శక్తిః నిర్గుణ ప్రజ్ఞాన రహిత కీలకం నిఖిల కాలేషు మాయాసహిత షడ్బూతరహిత దశేంద్రియ పంచప్రాణ మనోబుద్ది సహిత । మహకారణ శరీరరహిత సిద్యర్థం । షోడశాక్షరి మహామంత్ర జపంకరిష్యే ॥

అథః కరన్యాసః

నిర్మూలం – అంగుష్టాభ్యాం నమః
ఏతత్ – తర్జనీభ్యాం నమః
జ్ఞాన శరీరం – మద్యమాభ్యాం నమః
నాస్తి – అనామికాభ్యాం నమః
కేవలం – కనిష్టకాభ్యాం నమః
నిర్మూలమేతత్ జ్ఞానాశ్శరీరం నాస్తికేవలం
కరతలకర పృష్టాభ్యాం నమః

అథః హృదయయాదిన్యాసః

నిర్మూలం – హృదయాయనమః
ఏతత్ – శిరసేస్వాహాః
జ్ఞాన శరీరం – శిఖాయవౌషట్
నాస్తి – కవచాయా హూం
కేవలం – నేత్రత్రయాయ వౌషట్
నిర్మూలమే తత్‌జ్ఞాన శరీరమ్ నాస్తికేవలం–హస్త్రాయ పట్
సమస్త నిర్మోహ త్రైకాలేషు మద్రహిత నిశ్చయం
భూర్భువస్సువరో మితిదశ దిగ్బంధః

అథః ధ్యానము

శ్లో॥ సర్వనిగమ గుహ్యం । శాశ్వితం సర్వకాలం ।
సకల దివిజ వంద్యం । సర్వదిక్పూర్ణ మచలం ।
సకల భయ నివారం । సర్వలోకాంతరస్థితం ।
సకలముని హృదిస్థం । సర్వదేశ ప్రశస్థం ।

శ్లో॥ నజ్ఞాతం పరవస్తు రూపరహితం । నిస్తేజమమృతం సదా
నిశ్శబ్దం నిరుపాసనం నిరుపమం। నిర్దేశ పూర్ణస్థితం।
నిత్యాభ్యాస వివర్జితం। విహిత సద్వ్యాపార శూన్యం సదా
నిస్సంగం నిరుపాధికం నిరవయం। నిత్యం హృదాంభావయేత్

శ్లో॥ ఆనందరహితోస్మి నిత్యమచలం। నిర్ఘాత నిర్ఘోత నిరింద్రి యత్వం
నిర్మోహ నిర్ద్వంద్వ నిరూపసత్వం। మహద్గురుం నిత్యమహం నమామి

శ్లో॥ నిరాలంబాయ నిత్యాయ నిర్మలాయ నిరంజన ।
నిత్య శుద్దాయ బుద్దాయ వస్తు మద్రహితం నమః ॥

శ్లో॥ నిర్మూలమే తథాజ్ఞానశ్శరీరం నాస్తి కేవలమ్ ।
షోడశాక్షరి తత్ సిద్ధ మిదవప్యనిశం భజే ॥

అథః మను :

నిర్మూలమే తథా జ్ఞాన శ్శరీరం నాస్తి కేవలం ।
మూలం లేని యీ గుర్తెరిగె శరీరం యేమి లేదు ।

దృష్ట ద్రాష్టాంతం

శ్లో॥ స్వప్నే ప్రతీయమానాని । రూపాణిచ యదాతదా ।
కర్పూర దీపసంయోగం। జ్యోతిరూపం యథాతథా।
కలలోదోచిన శరీరాలేలాగో అలాగే ।
కర్పూరం కళిక కూడితే యేలాగో అలాగే ।

శ్లో॥ ఇతి మంత్ర సమానైవ సాందీప గుర్వగ్రణి ।
కృష్ణస్యమస్త కేనస్య । హస్తం తూష్టిబంభూవహ ।

పరిపూర్ణ స్తోత్రం

యస్యంతర్నాది మధ్యే । నహి కరచరణం ।
ననామ గోత్రం । న నూత్రం । నో జాతిర్నైవ వర్ణా
నభవతి పురుషో । నానపుంసో । నచస్త్రీ నాకారం ।
నైవికారం । నహి జనన మరణం ।
నాస్తిపుణ్యం న పాపం । నోతత్వం తత్వమేకం ।
సహజ సమరసం । సద్గురుం తం నమామి ।

శ్లో॥ ఆత్మానాత్మ వినాశహేతు మనిశం। సర్వాతిరిక్తం శుభం।
పూర్ణత్పూర్ణ మనామయం । సుఖతరం సర్వాపద ధ్వంసకం
సర్వజ్ఞాన వినాశకం గురుపదం । సర్వాత్మకం నిర్మలం
సర్వభ్రాంతి వివర్జితం గుణహరం । సంపూర్ణబోధం నమః

శ్లో॥ నజ్ఞాతం పరవస్తు నిత్యమచలం । సత్యం స్థితం శాశ్వితం
నిత్యానిత్యా వివేక బేధరహితం । నిర్నామ నిర్లేపకం
సర్వప్రత్యయ హీనకంచ సతతం । సర్వత్ర సంస్థం పరం
వందేహం పరిపూర్ణబోధ మనిశం । సందేహనాశం ప్రభు

శ్లో॥ నాహం మనుష్యో నచదేవ యక్షౌ ।
న బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర ।
నబ్రహ్మచారీ నగృహీవనస్థో ।
భిక్షర్నచాహం నిజబోధరూపం ॥

గురు వాక్యోపనిషత్తు

శ్లో॥ ఖం వాయుర్జోతి రాపః । పృధివీ విశ్వస్యధారణీ ।
యత్పరం బ్రహ్మ సర్వత్ర । విశ్వస్యాయతనం మహత్

శ్లో॥ సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం । తత్వమేవత్వమేవతత్
జాగ్రత్స్వప్న సుషుప్త్యాది । ప్రపంచం యత్ప్రకాశతే
తద్బ్రహ్మమితిజ్ఞత్వా । సర్వబంధైః ప్రముచ్యతే ।

శ్లో॥ యోవేదాదౌః స్వరః ప్రోక్తో । వేదాంతేచ ప్రతిష్టతః
తస్య ప్రకృతి లీనస్య । యః పరస్సమహేశ్వరః ॥

శ్లో॥ ద్రష్ట దర్శన దృశ్యానాం । విరామోయత్ర వాలభేత్ ।
దృష్టి స్తత్రైవ కర్తవ్యా । ననాసాగ్రావలోకనే ॥

శ్లో॥ అంతః పూర్ణం బహిపూర్ణం । పూర్ణ కుంభ మివాంబసే
అంతః శూన్యం బహిశూన్యం । శూన్య కుంభ ఇవాంబరే

శ్లో॥ ఈశాన సర్వవిద్యానా । మీశ్వరస్సర్వ భూతానాం
బ్రహ్మాధిపతి ర్బ్రహ్మణోధిపతి । ర్బ్రహ్మాశివోమే అస్తు సదాశివం

శ్లో॥ వాక్పూర్వ సహనావ్యాయం । భద్రం కర్ణేభిరేవచ ।
పంచశాంతిః పఠేధ్యాదౌ । పఠేద్వాక్యాననంతరం
ఓం శాంతిః శాంతిః శాంతిః

మంగళహారతి

నిర్వికారాయ సకల నిత్యముక్తి దాయకాయ ।
నిర్గుణాయ నిర్మలాయ నిత్య మంగళం। ॥నిర్వికా॥

సగుణ నిర్గుణ । రహితాయ । సంకల్ప వర్జితాయ ।
సర్వసాక్ష్యాతీతునకు । సత్యమంగళం ॥నిర్వికా॥

సత్తుచిత్తు సమసిపాయ। శతృసంహారణాయ।
వత్తిలేని దీపము నీకిత్తు మంగళం । ॥నిర్వికా॥

చేష్టలన్ని ఉడిగిపాయ చేసేదేమి లేకపాయ ।
శేషమ్మ మనసు మీలో చేరె మంగళం । ॥నిర్వికా॥

పరిపూర్ణాయ సకల భవ్యదివ్య రూపాయ ।
పరశురామాయ సీతారామ మంగళం॥

నిర్వికారాయ సకల నిత్యముక్తి దాయకాయ ।
నిర్గుణాయ నిర్మలాయ నిత్య మంగళం। ॥నిర్వికా॥

శ్లో॥ మంగళం శ్రీ గురుదేవాయ ।
మహనీయ గుణాత్మనే ।
సర్వలోక శరణ్యాయ ।
సాదు రూపాయ మంగళమ్. ॥



సంతాప సందేశము

శ్రీ తంగెళ్ళపల్లి రాజేందర్ గారి మరణ వార్తవిని చాల బాధపడినాను ! ఇప్పటికి 15 సం॥లు నుండి వారికీ నాకు ఆత్మేయ సంబంధం ఉన్నది ! అతనిలోని ఆత్మీయత, అనురాగము, ప్రేమ పెద్దలయడ వినయ విధేయతలు వర్ణనాతీతం మంచి గాయకుడు, అందరికి గానసుధను అందించి యావన్మందిని భక్తిపారవస్యుల చేసేవాడు. గురుధీక్ష తత్పరుడు, సిద్ధాంతోపన్యాసకుడు అంతటి మంచి వ్యక్తిని కోల్పోవుట వలన మన సిద్ధాంతమునకే తీరని లోటు అని భావించుచున్నాను. వారి కుటంబ సభ్యుల అందరికి నా ప్రగాఢ సంతాపమును తెలియజేయుచున్నాను.

-నిర్మలానంద నూకల అప్పారెడ్డి గారు
గ్రా॥ పొట్లపహాడ్, మం॥ పెనుపహాడ్, జి॥ నల్లగొండ.



నా జీవితంలో ఆలాంటి వ్యక్తిని చూడటం మొదటిసారి సద్గుణ హృదయం అప్యాయత అనురాగము స్నేహ భావం ఎన్నెన్నో గుణాలతో పొందపర్చబడినటువంటి వ్యక్తి శ్రీ రాజేందర్ గారు. అలాంటి వ్యక్తి నూటికి ఒకరు కూడా వుంటారో వుండరో.

-మంద సంజీవ ఆర్.యం.పి.
శాయంపేట.

శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేందర్‌గారు మన కుటుంబలో ఒక దివ్యజ్యోతి రాజేందర్, ఓర్పు ఆ కార్యదీక్షిత, ఎంతమందిలో వున్నా, ప్రతివ్యక్తిని గమనించి ఆహ్వానించగల జ్ఞాపకశక్తి ఇంకెవ్వరిలోను చూడలేము.

-నిర్భయానంద సత్యదాస్
బట్లపాలిక తూ.గో.

తుర్కలషాపురంలో పూజకు వచ్చి పరిపూర్ణ పరిపూర్ణ బోధ బుర్రకథ చెప్పి మా హృదయాలలో నిలిచిపోయినాడు. వారు చేసిన సేవలు మరపురానివి. వారు సమాఖ్యకు మణిపూస వంటివారు. వారు లేని లోటు తీర్చలేనిది.

-సదానంద జిల్లా సత్తయ్య
తుర్కలషాపురం.

ఆత్మీయత, ప్రేమ, అనురాగములకు మారుపేరు రాజేందర్‌గారు. ఆహ్వానించినపుడల్లా గురువుగారితో వచ్చి పాటలు పాడుచూ అచలపరిపూర్ణ నిర్ణయములోనే మాట్లాడేవారు. వారి వాక్యములు పాటలతీరు మరపురావు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.


-సదానంద జిల్లా సత్తయ్య
తుర్కలషాపురం.

శ్రీ నిర్గుణానంద తంగెళ్ళపల్లి రాజేంద్రార్యుల జ్ఞాపిక

-శ్రీ వేదాంతాతీత వెలిగేటి నారాయణ గారు
ప్రజ్ఞాపురం

1. యేమని పొగడుదూ । రాజేంద్ర నిన్ను - యెంతయని కొనియాడుదూ । స్వామియౌ శ్రీ భీమ
యార్యుసేవజేసి శరణుబొంది । భూమయనెడి బట్టబయలు భావమెరిగిన నెర్పుశాలివి ॥యేమని॥
2. కూన దయానందునీ । శ్రీ బండి చక్రపాణి గురుమండలినీ
గూడియు యానందముగ । గుమిగూడియు గురుపుత్రు
లందున । వేణునాధము గాణములచె -బాడినట్టి భాగ్యశాలివి యెమనీ ॥యేమని॥
3. మోదమున గురుపూజలున్ । జరిపేటి పెద్దలజేరియు
మోదంబుగన్ । చూడ శృంగారంబునొదవగ । జేవితివి
బహుశ్రమలబడియు । లేదు యింతటి నేర్పుగలిగినవాడు ఈ సమాఖ్యలోన ॥యేమని॥
4. నాలుగు సాధనలనూ । జేసియు నిజగురు - కీలుదెలసీ
బాగుగున్ - మేలుగా గురుమాతను బహు । మోదమొందగ
గొలచినట్టి । వాడు ఉత్తమ ధర్మజ్ఞానము వాడు శభాష్ యనగ నొప్పిన ॥యేమని॥
5. బాగుగా దీవెనలనూ । నార్యులచె బొందిన । భాగ్యశీలివి
వెగనూ । రాగద్వేషంబులులేని । రాజయోగివి నిన్ను
సుజనులు । వేగమె కొనియాడినట్టి । ఉత్తఉత్తమ శాలి రత్నము ॥యేమని॥
6. ధరణిలో వరంగల్లునా । నివసించినట్టి స్థిరపరుడవు - బహుగుణా । పరగభీమయార్య సద్గురు
కరుణ వడసిన పరమపావని । స్థిరపరుడు తంగెళ్ళపల్లి సుగుణుడౌ రాజేంద్ర నిన్ను ॥యేమని॥

1. కం॥ శ్రీ కరముగ చిర్వుల । భీకరుడౌ భీమయార్యు । బుధునిచె బోదన్
సాకల్యంబుచె బొందిన । ప్రాకటముగ నెర్పుశాలి । భక్తి రాజేంద్రా
2. ఉ॥ యెంతటి పుణ్యమోగురుచె । యింగిత జ్ఞానము బొందినట్టి
దీమంతుడు పూర్ణ విద్యలనూ । దిట్టరియయ్యు వమునను భవంబునూ
సంతసమొప్పుగావడ సి। సజ్జన దీవెనలొందినిల్చినా॥
నెంత ననివెడ భక్తునిటు । నెడొనరించెద శాంతి దీవెనల్ ।
శ్రీ నిర్గునానంద తంగెళ్ళపల్లి రాజేందర్ గారి జీవితచరిత్ర
సీ॥ పూర్వఫలంబుణ పూజ్యురాలైనట్టి । సమ్మక్క గర్భ సంజనిత శాలి ।
పూతప్రాయములోనె పూజ్యుల సేవించి । దీవెనలొందినా దీవిశాలి ।
నటు పైన ననసూయ నర్ధాంగితో గూడి । గురుభోద వడసిన గొప్పశాలి ।
కుమారులు, కూమార్తెలు కోడలు, చెల్లెండ్లు । భావలు తమ్ముళ్ళు భాగ్యశాలి ॥
తేగీ॥ నిట్టి పరిపూర్ణ భక్తున్ని ఇంత వరకు । చూడగా లేదు చిరునవ్వు చూపువాడు ।
హైక్యమయ్యియు భక్తుల యంతరమునా । భాదగలిగించె రాజేంద్ర భక్త వరుడు ॥



The spiritual and divinely loving memory
Nirgunananda Sri Thangallapalli Rajendra Swamy

Beloved Disciple of Nirmalananda Sri. Pillalamarri Bhimayaryulu

On the occassion of **MANDALA AARADHANA**,
with Dwadasa Vandanas and bouguet of Spritual Prayer to
SADGURU NIRGUNANANDA SRI RAJENDRA SWAMY.

Let our mind, the glorious study of sunshine of ***"ACHALA SIDHANTA"***
to Nirgunannda Sri Rajendra Swamy is effortless of transquility,
Let our soul, the spontaneous effort made to spread the Sidhanta
though his knowledge is doubtless of morality,
Let our selves, the luminous thoughts of his divine expressions
On ***"ACHALA SIDHANTA"*** *is measureless of spirituality.*

Let our mind maintained with glorious thoughts to him,
Let our soul controlled with conscious to him,
Let our selves be perfect with sensous to him.

With his calm and peaceful approach to all maintained with
good relationship,
With his style of speak on ***"ACHALA SIDHANTA"***
easily make friednship.

With his deeds and service to ***sidhanta*** *with unity to lead to*
keep leadership.
With his own way of preachings to all spiritually
worship.

Let all our thoughts be peaceful
Let all our words be blissful,
Let all our deeds be fruitful,
Let all our prayers be respectful.

With Sarvam Sadguru Charna Vidarpamastu.

Prajanana Vilakshana **B.GOPAL BABU**
Retd. Rly. Engineer & Officer, SE Rly.
President
Achala Bodha Carya Sree Bheempalli Gaddeyarya Kendra Bhakta Samajam
VISAKHAPATNAM.



సంస్మరణ గీతం

-ప్రేమానంద బొప్పరాములు గారు


గ్రా॥ పెద్దలింగాపురం, మం॥ ఇల్లంతకుంట, జి॥ కరీంనగర్.

1. వినరయ్యా వివరించెదను । మన సోదర రాజేంద్రుని చరితం
పూర్ణమచెంద్రునివలె వెలుగొంచు । ఎన్నో పనులను జేసినాడు
తన సతి సుతతమ్ములందరిని । వియముగా ప్రేమించాడు
తన తల్లిదండ్రి సమ్మక్క రాజయ్య దైవముగను । గొనియాడినాడు ॥ ॥వి॥

2. పట్టుబట్టి ఉద్యోగ పట్టుపరిశ్రమ । గట్టిగ పనిచేయించినాడు
మెట్ట భూమిరైతున్నలందరిని । పట్టుదలచే పని నేర్పినాడు
బాట మీకు ఇది భాదలు లేవని । సాటు వలను తాదెలిపినపుడు
యెట్టివాడు మనపాలిటి దైవము । పాటు బడి పని చేసినాడు ॥వి॥

3. బవసాగరము బందము ఇదియని । వివరములను బోదించినాడు
వివరముగా దెలిపే గురువులజేరి । సేవలు జేయుచున్నాడు
దేవుడు వేరే రూపంలో కనపడడని । దైవమునీవని చెప్పాడు ॥వి॥

4. దయాస్వరూపుడు గురుడే ఒకరని । మాయ ఎరుకని తెలిపాడు
బయమును బాపెట భీమయార్యుల । ప్రయాణమై తలవంచాడు
దయచేయుడి మరు జన్మరాదని । ద్వయ మంత్రం తానెరిగినపుడు
పయనము సాగెను బట్ట బయలున । రయిత మాయేరాజేంద్రుడును ॥వి॥



"అన్నయ్యతో నేను"

-తంగళ్ళపల్లి రామస్వామి, వెంకటాపురం.

శ్రీమదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య ఏర్పడిన తరువాత అచలబోధను ప్రజానీకంలో ప్రచారంచేయాలని ఉద్దేశంచేత మా అన్నయ్య గారైన శ్రీ నిర్గుణానంద తంగళ్ళపల్లి రాజేందర్ గారు సాంస్కృతిక కార్యక్రమములను నిర్వహించేవారు. నాటకాలు, కథల పట్ల అప్పట్లో చాలా క్రేజ్ ఉండేది. అన్నయ్య నాకు మరియు మలహార్‌రావు నాకు బుర్రకథ నేర్పినారు. అప్పుడు నావయస్సు 15 సం.లు అంతకు ముందే మేము అన్నయ్యతో దయన్నతో కలిసి భజనకు పోయే వారము, నేను డోలక్ కొట్టేవాడిని.

ఆధ్యాత్మిక ప్రచారం చెయ్యటానికి బ్రహ్మంగారి కథను చెప్పేవారము. చెప్పేది బ్రహ్మంగారి కథ కాబట్టి భక్తిజ్ఞాన వైరాగ్య విషయంతో కూడిన తత్వాలను, అర్థాలను చెప్పుతూ అచలబోధ గురించి, అచలబోధ ప్రచారం గురించి చెప్పేవారము. బ్రహ్మం గారి బుర్ర కథల మూలంగానే పందికుంట, పెద్దాపురం, చౌళ్ళపల్లి మొదలగు గ్రామాలలో అచలబోదన ప్రచారం చేయడం జరిగింది. బుర్రకథల మూలంగానే వరంగల్ భజనలకు ఎంతో పేరువచ్చింది. అచలానంద లక్ష్మణార్యులు, భీమయార్యులు, అన్నయ్య ముగ్గురు కలిసి నగర సంకీర్తన చేశారంటె ఊరు ఊరంతా విరగబడి చూచేవారు. అంతమందిలో డోలకు మెడకు వేసుకొని కొడుతుంటే అన్నయ్యపాట, అయ్యగార్ల ఆట, చూచే ప్రజలను చూచి మైమరచిపోయే వాడను.



సాంప్రదాయకులు శ్రీ సజ్జారామమూర్తిగారు రచించిన "బ్రహ్మండ ప్రవృత్తి-నివృత్తి", శ్రీ పోతోజు వీరయ్యాచారిగారి "పపరిపూర్ణ బోధ" అనుబుర్రకథలను అనేక అనుబంధపీఠాలో తిరిగి కథలు చెప్పుతూ ప్రచారం చేసినాము. గంగరాజు తాతగారి బొడ్డుచిన వెంకటాయపాలెం లోను నిజమాబాద్ మహాసభల సందర్భంగాను, ముషిరాబాద్, గుండాచంద్రయ్య గారి పూజలోను, శ్రీ శివరామదీక్షిత ఆశ్రమము గున్నెపెల్లిలో రెండుసార్లు , భక్తానందాశ్రమం, శివనగర్‌లో రెండుసార్లు, పాలంపేట, నర్సాపురం తుర్కలషాపురం మొదలగు అనేక అనుబంధ పీఠములలో అన్నయ్యతో పాటు నేను తిరిగేవాన్ని అచలబోధను సామాన్యప్రజలకు అందించుటకు బుర్రకథ సరియైన మాధ్యమమని, జానపద బాణీలలో తత్వములను పాడేవారము. ఈ రోజు వరకు కూడా "నగర సంకీర్తన" అంటె వరంగల్ బృందం వారిదే అనే అభిప్రాయం వుందంటే దానికి కారణం అన్నయ్య మరియు లచ్చయ్య గారు, భీమయ్య గారు, వీరికి తోడుగా తరువాత కాలంలో బండి చక్రపాణిగారు తోడైనారు.

సెరికల్చర్‌లో ఉద్యోగం రాగానే అన్నయ్య పందికుంటలో ఉండేవారు. నేను అటుకులమిల్లు చూసుకుంటూనే అన్నయ్య దగ్గరకు వెళ్ళి, ఎక్కువ సమయం అక్కడనే గడిపేవాడను. వెల్దండి వేణుగోపాల్, నేను, వజీర్ మలహార్‌రావు ముగ్గురం అన్నయ్యతో పాటు భజనకు, బుర్రకథకు పోయేవారము. తెల్లవారగానే మళ్ళి తిరిగివచ్చి నేను కాలేజికి అన్నయ్య, మలహార్‌రావు ఆఫీసుకు వెళ్ళేవారు.

వారికి నేను తమ్ముడిగా జన్మించడం నా పూర్వజన్మ సకృతంగా భావిస్తున్నాను. వారి వద్ద ధర్మం తెలుసుకోవాలనే నాకోరిక నెరవేరలేదు. వారు నడిచిన మార్గంలో నడిచి, సాంప్రదాయంలో వారి ఆశయము నెరవేర్చుటయే అన్నయ్యకు నేను ఇచ్చే నిజమైన నివాళులు.

శ్రీ నిర్గుణానంద తంగళ్ళపెల్లి రాజేంద్రార్యులవారి సంక్షిప్త చరిత్ర

ఆద్యాత్మిక సంపదలకు, పుణ్యక్షేత్రాలకు, మరియు సరస్సుల జిల్లాగా పేరెన్నికగన్న ఓరుగల్లు జిల్లాలో చారిత్రాత్మక రామప్ప సరస్సు మరియు అద్భుత శిలాసంపదకు నిలయమైన శ్రీ రామలింగేశ్వర రామప్పదేవాలయము గల వెంకటాపురంలో శ్రీ తంగళ్ళపెల్లి రాజయ్య - సమ్మక్క దంపతులకు వారి పూర్వజన్మ సకృతముచేత ప్రథమ సంతానముగా రాజేందర్‌గారు 1955లో జన్మించారు. వీరి తరువాత బాలరాజు, రామస్వామి, చంటమ్మ, రాధ ఐదుగురు సంతానం. సుగుణసంపన్నుడైన యువ్వనునకు అందాలరాని అనసూయతో వివాహము జరిగినది. వీరికి జ్ఞానేందర్, పూర్ణేనందర్ అనే ఇద్దరు కుమారులు, కుమార్తె అచల అను ముగ్గురు సంతానమును కలిగి యుండిరి. పెద్దకుమారుడు జ్ఞానేందర్ వివాహమును శైలజతో ఫిబ్రవరి 10, 2000 న జరిపించినారు. వారికి రాహిత్య, వినుర్మక్త అను ఇద్దరు కూతుర్లు కలిగినారు. పట్టు పరిశ్రమ శాఖలో ఉద్యోగముచేస్తూ గత సంవత్సరము పంచాయితీరాజ్ శాఖకు మారి పత్తిపాక గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ 13-9-2003 శనివారం ఉదయం 3-45 ని.లకు తుదిశ్వాస విడిచినారు.



తంగళ్లపల్లి రాజయ్య-సమ్మక్క

గురుదర్శనం :

పువ్వుపుట్టగానే పరిమళించునట్లు చిరుప్రాయంలోనే తండ్రికి తల్లికి చేదోడువాదోడుగా యుండేవారు. రాజేందర్‌గారిలోని భక్తి ప్రపత్తులకు, వినయవిధేతలకు ముగ్ధులైన కనుకయ్య సార్ వీరికి విద్యాభ్యాసము చేసినారు. తల్లిదండ్రులతోపాటు తను పనిచేస్తూ, స్కూల్లో అందరికన్నమిన్నగా చదువుకొంటూ, ఉపాధ్యాయుల, సహవిద్యార్థుల మన్ననలను పొందినారు.

ప్రతి సంవత్సరము శివరాత్రి రోజు జరిగే జాగారణలు, అగ్నిగుండములకు వెళ్ళేవారు. ఓ సంవత్సరము శ్రీ భక్తానంద తూడి దేవమాంబ గారి ప్రియశిష్యులు శ్రీ నిర్మలానంద పిల్లలమర్రి భీమయార్యులవారు శివరాత్రి సందర్భముగా జరిగిన భజన పాటలు తనలోనున్న భక్తి బీజాలను అంకురింప జేసినాయి. భీమయార్యులవారు నర్సాపురం సోదరబృందం వారితో కలిసి కత్తిపట్టి ఖడ్గాలు వేస్తూ శరభ, శరభ అనుకుంటూ అగ్నిగుండాలు దాటడం ఆ పసిహృదయంలో చెరగని ముద్రవేసినది. తొమ్మిది సంవత్సరముల వయస్సునుండే పెద్దలను దర్శించుకోవటం వలన, వారి కరుణా కటాక్షం వలన విద్యలోను వినయంలో ప్రథముడై నిలిచాడు. అనతి కాలములోనే గురుకటాక్షము పొంది, 1973వ సంవత్సరములో ఉపదేశము పొందినాడు.

గురుభక్తి :

శ్రీ నిర్గుణానంద తంగళ్ళపెల్లి రాజేంద్రార్యుల వారి అచంచల గురుభక్తి అందరికి ఆదర్శనీయము.

ప్రతినిత్యం ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో చదువుకుంటూ, ఇంటిపనులలో సహకారముచేయుచు తన గురుదేవులైన భీమయార్యుల వారి దర్శనముకునకు ప్రతిదినము 5 మైళ్ళ దూరంలోని పాలంపేటకు వెళ్ళేవారు. వారు బోధలో ప్రవేశించినది మొదలు చనిపోయే వరకు కూడా గురుభక్తిని సడలనీయలేదు.

1975లో సికింద్రాబాద్‌లో జరిగిన క్రిష్ణప్రభు శతజయంతి ఉత్సవములకు హాజరై అనేక మంది పెద్దల దర్శనభాగ్యం చేసుకున్నారు. 1977వ సంవత్సరము డిసెంబర్‌లో తాడేపల్లి గూడెం ఆశ్రమమునకు గురువుతోపాటు పూజకు వెళ్లినారు. అచట మహానుభావులు శ్రీ సజ్జ రాంమూర్తి గారిని, నేమాని వెంకటరామంగారిని కలుసుకున్నారు.

గురువులైన తన సోదరులతో ఎంతో మర్యాదపూర్వకముగా పలకరించేవారు. సభలో కనబడగానే ప్రతిఒక్కరిని పేరుపేరున పిలిచి మర్యాద చేసేవారు. ఎంతో ఆప్యాయంగా పలుకరించేవారు. పూజా కార్యక్రమాలు తెలియజేస్తూ సామాన్యులైన గురుభక్తులకు కూడా ఉత్తరాలు వ్రాసేవారు. ఉత్తరం అంటే మామూలు ఉత్తరం కాదు. అది ఉత్తేజం ఆ ఉత్తరం చదవగానే ఎంతో ఆనందం కలిగేది. ఆ ఉత్తరాలను బద్రపరచుకొని మళ్ళీమళ్ళీ చదువుకొనేవారు. సాంప్రదాయంలోని వారిని, ఏ గ్రామాల్లో ఉన్నవారైనా ఎవరి శిష్యులైనా అందరిపేర్లు, వారి కుటుంబ సభ్యులను కూడా గుర్తుంచుకొని పిలువగలిగే జ్ఞాపకశక్తి వారిది.

గురుభక్త బృందం వద్ద ఎన్నడూ తనయొక్క వ్యక్తిగత కుటుంబ కష్టాలు చెప్పేవారు కాదు. పారమార్థిక విషయాలు చేర్చించేటప్పుడు కుటుంబం సమస్య మాట్లాడకూడదని కూడా చెప్పేవారు. ఉద్యోగ ధర్మంగా, కుటుంబపరంగా ఎన్ని ఇబ్బందులున్నా పూజలకు హాజరైయేవారు. శుభకార్యమైనా, అశుభకార్యమైన ఒకే విధంగా ఉండేవారు.

1992లో వారి తండ్రిగారు మరణించినపుడు అనేక మంది పెద్దలు కూడా వచ్చినారు. అంతటి దుఃఖ సమయంలోను పెద్దలకు ఎదురుగా వెళ్ళి, నమస్కారం చేసుకొని, కుర్చీ వేసి కూర్చుండ బెట్టినారు. వారి ప్రథమ పుత్రుడు జ్ఞానేందర్ వివాహ సమయంలో జరిగిన పూజాకార్యక్రమములోను పెద్దలను ఆహ్వానించి వారందరికి మర్యాదలు జరిపినారు.

గురువుగారు శ్రీ రాజేందర్ గారిని 'రాజు' అని పిలిచేవారు. నిజముగా విచారిస్తే వారు 'రారాజు'.

కీర్తనలు పాడె దాసొంటి 'త్యాగరాజు'। పొత్తములు వ్రాసే బమ్మెర 'పోతరాజు'।

గుడులు కట్టించె కంచెర్ల 'గోపరాజు'। రాజులు ముప్వురు మోక్ష సామ్రాజ్యమునకు

తంజావూరు రాజు గారు పిలిచి తన గురించి పాడమని త్యాగరాజును కోరగా త్యాగరాజు గారు "నిధి సుఖమా రాముని సన్నిధి సుఖమా" అని పాడి రాజు కోర్కెను మన్నించినారు. బమ్మెర పోతనామాత్యులు భాగవతాన్ని అనువదిస్తూ "కలడు కలడనువాడు కలడోలేడో" అను సంశయాన్ని వెలిబుచ్చినారు. భద్రాచల రాముని గుడిని కట్టించి రామదాసు దెబ్బల కోర్వక "ఎవడబ్బ సొమ్మని కులుకుతున్నావా" అని తిట్టినారు. పరిస్థితుల ప్రభావం చేత వారు కొంచమైన చలించినారు. కాని మన రాజేంద్రుడు ఏనాడు గురునింద చేయలేదు. వినలేదు. అనేక మార్లు గురువు తనను సంశయించినా, ఆగ్రహించినా, నా గడపతొక్కద్దని ఆజ్ఞాపించినా అయ్యో నాపై గురుకరుణ ఎట్లా కలుగుతుంది అనివాపోయినారు. 'కొట్టితి, తిట్టితి, శ్రమలను బెట్టితి'అనే రీతిగా గురువుగారు నాకు పరీక్ష పెట్టినారు అనుకొనేవారు.

గురువుగారి సోదరులకు గురుత్వం లేకున్నా వారందరిని తన గురుసమానులుగా చూచేవారు. శ్రీ పిల్లలమర్రి మొగిలయ్య, ఆకులమల్లయ్య, పట్టం లింగమ్మ, పాత లక్ష్మమ్మ, సుశీలమ్మ, గంగిశెట్టి సమ్మక్క మొదలగు వారినందరిని

గురువుగానే గౌరవించేవారు. ఇక బోదానంద గూడూరు చెన్నస్వామి, మరియు అచలానంద కూన లచ్చన్న గారలను స్వగురువు భీమయార్యులను ఈ ముగ్గురినుద్దేశించి 'నేను మీ ముగ్గురి ముద్దులబిడ్డ'నని మురిసిపోయేవారు.

బోధకు సంబంధించిన ఉత్తరాలు, ఆహ్వానపత్రికలు, ఏవైనా వస్తే వాటిని గురుప్రసాదంగా భావించి బద్రపరిచేవారు. ఏ చిన్న పేపరుకూడా పోనిచ్చేవారు కాదు. ఎంతోమంది గురువుల ఫోటోలు సంగ్రహించి భద్రపరిచేవారు. వీరంతా మహాత్ములని చెప్పేవారు.

చూడటానికి చాలా సున్నిత స్వభావం కలవారిగా కనబడినా, సిద్ధాంతమునకు ఎవరైనా హాని తలపెట్టినట్లయితే సహించేవారు కాదు. తన గురువుకన్నా ఎక్కువగా భావించిన శ్రీ నేమాని వెంకటరామంగారు ద్వైతం, అచలం ఒక్కటేనన్నందుకు వారి భావాన్ని వ్యతిరేకించి దూరమైనారు. తన గురువును దూషించినందుకు మల్లంపల్లి ఏకాంబరంను మందలించడం మొదలగు విషయాలను బట్టి బోధ మీద వారికి గల ప్రేమ, ధృడత్వం, గురుభక్తిని అర్థం చేసుకోవచ్చును. పెద్దాపురం సదన్న తండ్రి అంత్యక్రియలకు హాజరై గురువుగారితో నా ఆరోగ్యం క్షీణిస్తున్నది నేను ఏమైతానో నావల్ల ఏదైన పొరపాటు జరిగితే ఈ దాసుని కరుణించి క్షమించండి. అని వేడుకున్నారు.

ఉద్యోగంలో:

సెరికల్చర్ మరియు టసర్ ప్రాజెక్ట్, జాకారం (పందికుంట)లో 1982లో ఉద్యోగం చేరినారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తునే ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేవారు. వారికున్న ఆద్యాత్మికుల పరిచయంతో రైతులను ప్రోత్సహించి మల్బరి తోటలు పెట్టించేవారు. పట్టు పరిశ్రమశాఖాభివృద్ధికై పాటలు వ్రాసి బుర్రకథలు చెప్పి అధికారులతో మన్ననలు పొందారు. గత సంవత్సరము పంచాయితీరాజ్ శాఖకు మారి పత్తిపాక గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ సర్పంచ్ శ్రీ సతీష్‌గౌడ్ గారితోను గ్రామప్రజలతోనూ అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. శిష్యులు మరియు గ్రామప్రజల సహకారంతో భజనపోటీలను బ్రహ్మాండంగా నిర్వహించినారు. వారి సహనం కార్యదక్షతతో గ్రామప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

సమాఖ్య అభివృద్ధిలో రాజేందర్ గారిపాత్ర:

శ్రీ నిత్యానంద వాడపల్లి ఆనందంగారు, గూడూరు చెన్నస్వామిగారు మరియు హైదరాబాద్ వారు అందరూ కలిసి సమాఖ్యగా ఏర్పరచినారు. వరంగల్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి ఆనందం గారు, చెన్నస్వామిగారు విశేషమైన ప్రచారం చేసినారు. వారితోపాటు రాజేందర్‌గారు కూడా ఆయా గ్రామాలలలో జరిగే భజనలకు హాజరై తన మాధుర్యమైన కంఠంతో మనస్సునుర్రూతలూగించే సినిమాదరువు పాటలతో పాట, చక్కని తత్వాలు పాడుతుంటే వినేవారందరూ మంత్ర ముగ్దులయ్యేవారు ఇంద్రజాలికుని పలుకు లాగా వారు ఏవరితో మాట్లాడినా వారు తనవశం కావలసిందే. భజనలు ఊరేగింపులేకాక పెద్దలను గౌరవించేతీరు, వారిపట్ల ఎట్లామసలుకోవాలో వారిని చూచే ఇతరులు నేర్చుకున్నారంటే అతిశయోక్తికాదు.


రాజేందర్‌గారి కంటేముందు అనగా 1972 వరకు ఉన్న భీమయార్యుల శిష్యులలో నేడు ఒక నిరసనానంద మేటి బుచ్చివీరయ్యగారు ఒక్కరే అధికారపురుషులు మిగతా వారంత రాజేందర్‌గారి సమక్షంలోనే ఉపదేశం పొందిన వారు. సదానంద కూన సోమయ్య, కిష్టోజు సదానందచారి, నిశ్చలానంద గీదా మోహన్‌రెడ్డి , నిష్కలానంద బండి చక్రపాణి, భూమానంద భూర్గుల బాబురావు సదానందచారి, పోరెడ్డి రమణారెడ్డి మొదలైన సోదరులకు అధికారం ఇచ్చేవరకు, వారే ఆదర్శంగా ఉండి తీర్చిదిద్దినారు.

శుశ్రూష లేద సేవాధర్మం తోనే ఈ బోధ అలవడుతుందని గ్రహించి సేవా సమాఖ్య కార్యక్రమాలని మొదలు పెట్టినాడు. సేవ అంటే గురువుల, గురుభక్తి బృందముల మరియు అచల బోధసిద్ధాంతానికి సేవ గా గుర్తించినారు. సిద్ధాంతమునకు సేవచేయగల వ్యక్తులందరు మొదట సమాజసేవ, గురుసేవ చేయాలని వారాంతమందు వచ్చి సిద్ధాంతాన్ని ప్రచారం చేయాలని ఆనందం మహరాజు పిలుపు మేరకు మొట్టమొదటిసారి సమాఖ్య పేరుతో ఆహ్వాన పత్రికలు ప్రింటుచేయించి శ్రీ కృష్ణ వయోజన విద్యాకేంద్రమును అప్పటి గ్రామ సర్పంచ్ నరెడ్ల సాంబయ్యగారిచే 18-5-1981 రోజున ప్రారంభించినారు. ఈ కార్యక్రమమునకు నిత్యానంద వాడపల్లి ఆనందం గారు, గూడూరు చెన్నస్వామి గారు, నేమాని వెంకటరామంగారు, తూ॥గో॥ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు బోదానంద బొద్దుల కృష్ణగారు, బింగి రాజయ్యగారు, అచలానంద కూన లచ్చన్నగారు, దయానంద గోనె రాజయ్యగారు మొదలగు పెద్దలు హాజరైనారు. అదిమొదలు ఇక సమాఖ్య కార్యక్రమములకు తిరుగులేదు. ఆదే సంవత్సరము నర్సాపురంలో ఒక పాఠశాలను, నిజామాబాద్‌లో ఆనాదాశ్రమము మొదలగునవి ప్రారంబించినారు. భీమయార్యులవారి శిష్యుల వద్దకు వెళ్ళి ఆయాగ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించేవారు.

నిర్మలానంద ఆశ్రమ నిర్మాణము భక్తానంద ఆశ్రమము అభివృద్ధికై విశేష కృషి చేసినారు. పూజా పత్రికలు అచ్చువేయించి పంపడం ఎంతో శ్రమకోర్చి చేసేవారు. గురుకార్యక్రమాలకు లౌకిక జనులు జాతరకు వెళ్ళినట్లు వెళ్ళాలని చెప్పేవారు. గొల్లగూడెం ఆశ్రమానికి వెళ్ళినప్పటి బస్సుయాత్ర తీర్థయాత్రను తలపింపచేసినది. నిజామాబాద్ జిల్లా పొల్కంపేట నుండి శ్రీకాకులం జిల్లా బుడగొట్లపాలెం వరకు అనంతపురం జిల్లా హిందూపురం నుండి, గుజరాత్‌లోని సూరత్ వరకు గల అన్ని అనుబంధ పీఠాల పూజా కార్యక్రమాలకు హాజరైన ఏకైక వ్యక్తి.

1984 సంవత్సరము సమాఖ్య అధ్యక్షులు బొద్దుల కృష్ణగారు చనిపోయినారు. సమాఖ్య భారమంతా నిత్యానంద వాడపల్లి ఆనందం గారి మీద చెన్నస్వామి గారిపై పడినది. ఎందుకోగాని రాజేందర్ గురువుగారైన భీమయార్యుల వారికి, నిత్యానంద వాడపల్లి అనందంగారికి మనస్పర్థలు ఏర్పడినవి. చిలికి చిలికి గాలివానైనట్లు చివరకు భీమయార్యులు సమాఖ్య బ్యానరు తొలగించి అసమ్మతి వర్గీయుల ద్వారా కార్యక్రమములు జరిపించేవారు. రాజేందర్‌గారు తన స్వగురువైన భీమయార్యులకు గాని, గురుసమానులైన ఆనందంగారిని కాని ఏమి అనలేక కుమిలిపోయినారు. చివరకు 1987 జనవరిలో వారిద్దరికి ప్రేమనగర్‌లో సమావేశము ఏర్పాటు చేసి సఖ్యత చేసినారు. అప్పటి నుండి సమాఖ్య కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహించారు. 1988లో నేమాని వెంకట్రామంగారు సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నిక కావడానికి పరోక్షంగా రాజేందర్ గారే కారణం. 1993లో అధ్యక్షుల రాజీనామా మరియు ఇతర కారణములచేత విసుగు చెందిన వాడపల్లి ఆనందంగారు సమాఖ్య బ్యానరును మార్చివేసి పూజలు జరిపించినారు. రాజేందర్‌గారి అలుపెరుగని ప్రయత్నం వలన 1997లో మళ్లీ అందరు సమైఖ్య భావంతో నడవడం ప్రారంభించినారు. దయానంద నాగుల వెంకటేశం, నిర్భయానంద సత్యదాస్, భూమానంద దామోదర్‌రెడ్డి, నిర్మలానంద నిల్లా కృష్ణమూర్తి, వివేకనంద సుబ్బారాయలు మొదలగు వారందరితో సమాఖ్య అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.

నిరంతరము బోధయందు మనస్సుంచి బోధపరులను తన కుటుంబముగా ఎంచి అనుబంధ పీఠములవారిని ప్రోత్సహిస్తూ అచలప్రబోధ వ్యాప్తికి ఎనలేని కృషిచేసి అందరికి అదర్శప్రాయుడిగా నిలిచిన రాజేంద్రస్వాములు భౌతికంగా మన మధ్యలేకున్న వారి సేవలు, మన మనోఫలకపై ప్రతిబింబిస్తూనే ఉంటాయి.





శ్రీ నిర్మలానంద భీమయోర్యలు వారి ప్రియశిష్యులు
కక్కెర్ల చంద్రమౌళి - బతుకమ్మ దంపతులు



కార్యాచరణ బృందము

శ్రీ నిత్యానంద సత్సంగ బృందము,
జులైవాడ, హన్మకొండ

ప్రొ : బాల్నాకు పరమేశ్వర్

ఫోన్ : 24619988
24619015





లక్ష్మి తిరుమల ఎలక్ట్రికల్స్

ఇంటి నెం. 15-3-550, గౌలిగూడ చమన్, హైద్రాబాద్

Dealers in Anchor electrical Accessories, P.V.C. Wires, Appliances, Fans, Roma Modular Switches, Lamps & Tubes & P.V.C. Adhesive Taps





ROMA PLATES
TRESA & VICTORIAN



Sri Raghavendra Offset Printers, Girmanipet, Warangal. Ph : 5591150